ఈనాడు
కామారెడ్డి
ఆదివారం 7 జనవరి 2018 | 16 పేజీలు



చిరునామా చిక్కులకు తెర
వివరాలు.. 3లో...

పల్లె వృత్తికి జీవం!
వివరాలు.. 11లో...





బాబోయ్... బాంబ్ సైక్లోన్!
వివరాలు.. 14లో...

కాంగ్రెస్ వస్తే కర్షక నిధి



మరిన్ని వివరాలు..16లో

న్యూస్‌టుడే ఆర్మూర్

అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో రూ. రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తాం.. పంటల బీమా పథకం ప్రీమియం చెల్లింపు బాధ్యత ప్రభుత్వమే తీసుకుంటుంది.. పసుపు, ఎర్రజొన్నతో సహా అన్ని పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది.. రూ. 5వేల కోట్లతో మార్కెట్ ఇంటర్వెన్షన్ నిధిని ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆర్మూర్‌లో ఏర్పాటు చేసిన రైతు సదస్సులో 'ఆర్మూర్ వ్యవసాయ డిక్లరేషన్' పేరుతో కాంగ్రెస్ వ్యవసాయ విధానాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్, జగిత్యాల, నిర్మల్ జిల్లాల పరిధిలోని ఏడు నియోజకవర్గాలనుంచి రైతులు హాజరయ్యారు. పలువురు రైతులతో మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితిని తెలుసుకొన్నారు.



మహిళా రైతులతో మాట్లాడుతున్న టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ స్పీకర్ కె.ఆర్.సురేష్‌రెడ్డి, ఎమ్మెల్సీలు షబ్బీర్ అలీ, లలిత, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, కోదండరెడ్డి, అరికెల నర్సారెడ్డి తదితరులు

సారు.. గింత జెల్ది పోతే ఎట్లా

నీవు పెద్ద సారువు..నీవు వస్తున్నవని తెలిసి .. సమస్య చెప్పుకోవడానికి ఊరి నుంచి ఆదరాబాదరగా వస్తిని.. జర ఆలస్యమైందంటూ ఓ వృద్ధురాలు జిల్లా పాలనాధికారి వాహనాన్ని ఆపి వేడుకొంది. బిచ్కుందలో శనివారం నిర్వహించిన ప్రజావాణికి కలెక్టర్ సత్యనారాయణ హాజరయ్యారు. సమాచారం తెలుసుకొన్న హస్గుల్‌కు చెందిన రామవ్వ అక్కడికి వచ్చారు. అప్పటికే కార్యక్రమం పూర్తికావడంతో కలెక్టర్ తిరిగి పయనమవుతున్నారు. పరుగున వచ్చి..వాహనానికి అడ్డంగా నిలబడి సమస్య చెప్పుకొంది. వృద్ధురాలి సమస్యను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ తహసీల్దార్‌కు ఆదేశాలు జారీ చేశారు.

– న్యూస్‌టుడే, బిచ్కుంద



స్వచ్ఛ వీక్షణం

ప్రారంభమైన స్వచ్ఛసర్వేక్షణ్ బృందాల పర్యటన



న్యూస్‌టుడే, నిజామాబాద్ కార్పొరేషన్

సంపూర్ణ పరిశుభ్రత సాధించిన పట్టణాలు.. నగరాలకు స్వచ్ఛ సర్వేక్షణ్ పేరుతో కేంద్ర ప్రభుత్వం పురస్కారాలు ప్రకటిస్తోంది. పథకం లబ్ధికి నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పట్టణాలు లేదా నగరాలను తీర్చిదిద్దితే మంచి ర్యాంకులు సొంతమవుతాయి. ర్యాంకుల ప్రకారం నిధులు కేటాయిస్తారు. గతేడాది నిజామాబాద్ నగరానికి రాష్ట్రస్థాయిలో ఐదో స్థానం లభించింది. ఈసారి రాష్ట్రంలోనే ప్రథమస్థానంలో నిలబెట్టేందుకు నగరపాలక సంస్థ యంత్రాంగం కృషి చేస్తోంది. ఈ (మిగతా 2లో)

ఈ ఏడాది పోటీపడుతున్న పురపాలక సంఘాలు
- నిజామాబాద్
- బోధన్
- ఆర్మూరు
- కామారెడ్డి

మార్కుల కేటాయింపు

మొత్తం మార్కులు	4000
నగరపాలక/పురపాలక డాక్యుమెంటేషన్	1400
బృందం పరిశీలనకు	1200
ప్రజాభిప్రాయ సేకరణకు	1400

స్వచ్ఛ సర్వేక్షణ్లో గతేడాది (2017)

దేశవ్యాప్తంగా పోటీపడిన నగరాలు	ఉమ్మడి జిల్లాలో పోటి పడిన నగరం	రాష్ట్రస్థాయి ర్యాంకు	జాతీయస్థాయి
434	నిజామాబాద్	5	178

సకల నేరస్థుల సమగ్ర సర్వే

- ✔ పోలీసు శాఖ శ్రీకారం
- ✔ 18న పూర్తి వివరాల సేకరణ
- ✔ ఆ తర్వాత నిరంతర నిఘా



న్యూస్‌టుడే – ఇందూరు సిటీ

నేరాలు, దొంగతనాలు తగ్గుముఖం పట్టించే దిశగా రాష్ట్ర పోలీసు శాఖ చర్యలు చేపడుతోంది. ఇప్పటికే టీఎస్ కాప్ విధానాన్ని ప్రయోగాత్మకంగా హైదరాబాద్‌లో ప్రారంభించారు. అతి త్వరలోనే రాష్ట్రమంతటా అమల్లోకి రానుంది. తాజాగా నేరస్థులను జల్లెడ పట్టేందుకు వీలుగా 'సకల నేరస్థుల సమగ్ర సర్వే'కు శ్రీకారం చుట్టింది. ఈ సర్వేకు సంబంధించి ఉమ్మడి జిల్లాల పోలీసు అధికారులకు ఇప్పటికే అధికారిక ఉత్తర్వులు అందాయి. ఈ నెల 18న దీనికి శ్రీకారం చుట్టనున్నారు. మొత్తం 21 అంశాలకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు.

● ఏదైనా నేరం చేయటం, దొంగతనానికి పాల్పడటం ఆ తర్వాత పోలీసులకు దొరక్కుండా తిరగడం సహజమైపోయింది. చాలా వరకు కేసుల్లో నేరస్తుల తప్పుడు వివరాలతో కేసులు ముందుకు (మిగతా 2లో)



కందికి మద్దతు

- ☛ క్వింటాలుకు రూ. 5,450
- ☛ ఉమ్మడి జిల్లాలో 16 కేంద్రాలు
- ☛ రేపటి నుంచి కొనుగోలు

న్యూస్‌టుడే, బాన్సువాడ పట్టణం

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కందుల కొనుగోలుకు అధికారులు సన్నద్ధమయ్యారు. సోమవారం నుంచి కేంద్రాలను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కామారెడ్డి జిల్లాలో తొమ్మిది, నిజామాబాద్ జిల్లాలో ఏడు కేంద్రాలు అందుబాటులో ఉండనున్నాయి. ప్రభుత్వం ఒక క్వింటాలు కందులకు రూ. 5450 మద్దతు ధర ప్రకటించింది. ఉమ్మడి జిల్లాలో రైతులు ఈ ఏడాది రబీ సీజన్‌లో 10,400 ఎకరాల్లో కందిని సాగు చేశారు. పంట ఇప్పటికే చేతికొచ్చింది. గత ఏడాది కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా ప్రారంభించడం వల్ల రైతులు తీవ్రంగా (మిగతా 2లో)

- ◆ కనుమరుగవుతున్న కాకివాగు
- ◆ జలప్రవాహం లేక ఒట్టిపోయింది
- ◆ ఉన్న ఇసుకను ఎప్పుడో ఊడ్చేశారు

రాళ్లు మిగిలాయి

ఒకప్పుడు...
సాగుకు జీవనాధారం..
రైతుల కల్పతరువు...
జలంతో ఉప్పొంగింది..

ప్రస్తుతం..
ఒట్టిపోయింది..
ఎడారిలా మారింది..
రాళ్లూరప్పలతో నిండిపోయింది..

ఇదీ కాకివాగు కథ.

●● ఒకప్పుడు 'జల'కళకళలాడుతుండే ఈ వాగు క్రమంగా కనుమరుగు అవుతోంది. ఎగువ నుంచి జలప్రవాహం రాకపోవడం.. వాగులో ఇసుక మేటలు తరలిపోవడం వల్ల 'నీటి'తడులు ఆవిరయ్యాయి. వాగు చుట్టు పక్కల పచ్చని పంటలు గగనమయ్యాయి.

●● మూడు రోజుల కిందట కారేగాం శివారులోని కాకివాగు వద్ద ట్రాక్టర్ ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో 'ఈనాడు-ఈటీవీ'బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించగా వాగు ప్రస్తుత పరిస్థితిపై మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చాయి.



ప్రస్తుతం వాగు దుస్థితి

ఈనాడు డిజిటల్, కామారెడ్డి, న్యూస్‌టుడే, నిజాంసాగర్

కాకివాగు సంగారెడ్డి జిల్లాలోని నాగర్‌బీ ప్రాంతం నుంచి ప్రారంభమవుతుంది. దామరగిద్ద మీదుగా రాసోల్, డొంగ బాన్సువాడ, జంగిబీ, కంగ్టి, వేంపల్లి గ్రామాల మీదుగా కామారెడ్డి జిల్లాలో ప్రవేశిస్తుంది.

● కామారెడ్డి జిల్లాలో గోద్మేగాం నుంచి కారేగాం, హస్నాపూర్, పిట్లం, కల్హేర్, మంగ్లూర్, నర్సింగరావుపల్లి, వెల్గనూరు గ్రామాల మీదుగా వెళ్తూ మంజీరలో కలుస్తోంది.

అప్పట్లో ఆరునెలల పాటు జలకళ : కాకివాగు కామారెడ్డి జిల్లాలో 16 కి.మీ విస్తరించింది. ఐదు గ్రామాల శివారుల మీదుగా వెళుతోంది. ఒకప్పుడు జులై నుంచి జనవరి వరకు వాగులో జలధారాలు (మిగతా 2లో)



ప్రస్తుతం వాగులో అందుబాటులో ఉన్న ఇసుక ఇదే

రాళ్లు మిగిలాయి

(మొదటిపేజీ తరువాయి) ఉండేవి. వాగులో ఆరునెలల పాటు జలప్రవాహం ఉండటం వల్ల చుట్టు పక్కల బోరుబావుల్లో సమృద్ధిగా నీరుఉండేది. క్రమంగా జలప్రవాహం తగ్గిపోయింది. సమీప గ్రామాల్లో జలమట్టం అడుగంటి పోవడం వల్ల సాగుపై ప్రభావం చూపింది. అయితే చాలా కాలం తర్వాత రెండేళ్ల కిందట వాగు పొంగిపొర్లింది.

రాళ్లతో నిండిపోయింది: జలప్రవాహం ఉన్నప్పుడు ఎగువ భాగం నుంచి వాగుల్లోకి ఇసుక తరలొస్తుంది. కాకివాగులోకి జలప్రవాహం లేకపోవడం వల్ల ఇసుక రావడం లేదు. ఉన్న ఇసుక ఉడ్చేశారు. ప్రస్తుతం వాగులో రాళ్లతో కూడిన దొడ్డు ఇసుక మాత్రమే ఉంది. సమీప గ్రామస్థులు దీనిని తీసుకెళ్తున్నారు. ఈ ఇసుకను ఇంటి పునాదుల్లో నింపడానికి, మరుగుదొడ్ల నిర్మాణానికి వినియోగిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

రెండేళ్లుగా నీటి జాడలు లేవు: మహిపాల్‌రెడ్డి, కారేగాం

రెండేళ్లుగా వర్షాలు అంతంతమాత్రంగానే కురుస్తుండడతో నీటి జాడలు కాన రావడం లేదు. వాగు ఎగువభాగంలో ఉన్న చెరువులు, కుంటలు నిండితేనే వాగులో నీటి ప్రవాహం పెరుగుతుంది. కాకివాగులో జల కళ ఉంటే ఇక్కడి రైతుల ఇంట సిరులు పండినట్టే.

ఇసుక లభ్యత అంతంత మాత్రమే: కోదండరామిరెడ్డి, తహసీల్దార్

కాకివాగులో ఇసుక లభ్యత నామమాత్రమే. ఇక్కడ లభించే ఇసుక కేవలం ఇంటి పునాదుల్లో నింపడానికి వినియోగిస్తున్నారు. చుట్టు పక్కల గ్రామస్థులు మాత్రమే తీసుకెళ్తారు. కాకివాగులో దొడ్డు ఇసుక మాత్రమే లభిస్తుంది. దీనిని సైతం తరలించేందుకు అనుమతులు ఇవ్వడం లేదు. పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేశారు.

స్వచ్ఛ వీక్షణం

(మొదటిపేజీ తరువాయి) ఏడాది నిజామాబాద్‌తోపాటు ఆర్మూర్, కామారెడ్డి, బోధన్ పోటీ పడుతున్నాయి. స్వచ్ఛ పరిశీలనకు బృందాలు పర్యటించే తేదీలు ఖరారు అయ్యాయి.

పరిశీలించే అంశాలు ఇవే

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా దిల్లీ నుంచి ప్రత్యేక బృందం నగరం, పట్టణాలను సందర్శించనుంది. మురికివాడలు, కాలనీలు, ప్రణాళికా బద్ధంగా నిర్మించిన ప్రాంతాలు, ప్రణాళికేతర నిర్మాణాలు, గృహ సముదాయాలు, ప్రధాన రహదారులు, మార్కెట్లు, వాణిజ్య ప్రాంతాలు, చర్చిలు, దేవాలయాలు, మసీదులు, రద్దీ ప్రాంతాలు, చెరువులు, కుంటలు, నగర పాలక సంస్థ హోటళ్ల వద్ద చేపట్టిన పారిశుద్ధ్య చర్యలు, వ్యక్తిగత ప్రజాభిప్రాయ సేకరణ వంటి అంశాలపై వారు పరిశీలిస్తారు.

ఎక్కడ ఎప్పుడు

స్వచ్ఛ సర్వేక్షణ్ లక్ష్యాలను ఏమేరకు అందుకున్నారు అనే అంశంపై పరిశీలించడానికి ఉమ్మడి జిల్లాలో ఆయా పురపాలిక సంఘాల్లో బృందాలు పర్యటించే తేదీలు ఖరారు అయ్యాయి.

- ☛ బోధన్ 8
- ☛ కామారెడ్డి 6
- ☛ ఆర్మూర్ పరిశీలన కొనసాగుతోంది
- ☛ నిజామాబాద్ మరో వారంలో ప్రారంభం కానుంది.

నగరానికి వచ్చిన ఓడీఎఫ్ బృందం

స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం కంటే ముందు నిజామాబాద్ నగరానికి ఈ నెల 6న ఓడీఎఫ్ బృందం రానుంది. నగరంలో 17 పబ్లిక్ మూత్రశాలలు, 2,500 వ్యక్తిగత మరుగుదొడ్లు ఉన్నాయి. బృందం సభ్యులు వాటిని పరిశీలిస్తారు. వీటికి గాను 110 మార్కులు ఉంటాయి. ఇవి స్వచ్ఛ సర్వేక్షణ్‌కు దోహదపడనున్నాయి.

ఏర్పాట్లు ముమ్మరం

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నగరం, పట్టణాలకు మెరుగైన ర్యాంక్ వచ్చేందుకు మున్సిపల్ అధికార యంత్రాగం తీవ్రంగా కృషి చేస్తోంది. ఇంటింటికి చెత్త సేకరణ, తడి, పోడి చెత్త వేరు చేయడం, వర్మీ కంపోస్టు తయారీ, పబ్లిక్ మూత్రశాలలు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం వంటివి పూర్తి చేశారు. ప్రజల్లో అవగాహన కోసం ఫ్లెక్సీల ద్వారా ప్రచారం కల్పిస్తున్నారు. రోడ్లపై ఉన్న చెత్త పాయింట్ల(కుండీలు)ను తొలగించి ఆ ప్రాంతంలో ముగ్గులు వేస్తూ పరిశుభ్రంగా తయారు చేస్తున్నారు. ఇప్పటికే నగర పాలక సంస్థ నుంచి డాక్యుమెంటేషన్ పంపించారు.

ఇలా చేస్తేనే సాధ్యం

మన ప్రాంతం సంపూర్ణత సాధించాలంటే ముఖ్యంగా ప్రజల్లో మార్పు రావల్సి ఉందని అధికారులు అంటున్నారు.

- ☛ చాలా ప్రాంతాల్లోని ప్రజలు ఇళ్లల్లోని చెత్తను వారి వద్దే ఉంచుకుంటున్నట్లు అధికారుల దృష్టికి వచ్చింది.
- ☛ అ విషయంలో ప్రజల తీరును మార్చుకోవాల్సి ఉంది. రోడ్డుపై చెత్త వేయకుండా ఇంటింటికి వచ్చే మున్సిపల్ వాహనాంలో మాత్రమే వేయాలి.
- ☛ ఇళ్ల ముందు నీరు నిల్వ లేకుండా చూసుకొని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి.
- ☛ ప్రధాన ప్రాంతాలు, బస్టాండు, ఆసుపత్రుల వంటి ప్రాంతాలకు వెళ్లినపుడు చెత్తను ఎక్కడపడితే అక్కడ
- ☛ వేయకుండా వాటికి కేటాయించిన కుండీలో(డస్ట్‌బిన్)లో వేయాలి.
- ☛ సామాజిక మరుగుదొడ్లను(పబ్లిక్ టాయిలెట్లు) బాధ్యతాయుతంగా వాడాలి.
- ☛ వ్యక్తిగత శుభ్రత పాటించాలి.

కార్పొరేషన్/ పురపాలిక	జనాభా	డివిజన్లు/ వార్డు	పారిశుద్ధ్య సిబ్బంది	చెత్త సేకరించే వాహనాలు	రోజుకు చెత్త ఉత్పత్తి (మెట్రిక్ టన్నులు)
నిజామాబాద్	3.11లక్షలు	50	580	74	210
బోధన్	77,639	35	166	20	40
ఆర్మూర్	48,000	23	128	14	12
కామారెడ్డి	80,337	33	185	16	40

ప్రజల్లో మార్పు రావాలి

- బాలముని, ఎస్ఈ, నగర పాలక సంస్థ

తాము ఎన్ని చర్యలు తీసుకున్నా ప్రజల్లో మార్పు రాకపోతే లక్ష్యాన్ని చేరుకోలేం. నగరం పరిశుభ్రంగా ఉండటానికి ప్రజలు వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలి. చెత్తను బయట పారవేయకుండా పారిశుద్ధ్య సిబ్బంది వచ్చినప్పుడు వారికి ఇవ్వాలి. అలా చేయకపోతే భారీగా అపరాధ రుసుము విధిస్తాం. గతంలో కూడా ఇలా జరిగింది. స్వచ్ఛతా యాప్‌ను, వెబ్‌సైట్‌ను, 1969 టోల్‌ఫ్రీ నంబరును ప్రతి ఒక్కరూ ఉపయోగించి స్పందన తెలియజేయాలి.

సకల నేరస్థుల సమగ్ర సర్వే

(మొదటిపేజీ తరువాయి) సాగట్లేదు. ఎన్‌బీడబ్ల్యు వారెంట్లు సైతం పెండింగ్‌లో ఉంటున్నారు. కొందరు కావాలనే తప్పుడు సమాచారం ఇవ్వటంతో పాటు ధ్రువపత్రాలు సైతం నకిలీవి ఇస్తున్నారు. ఇది ఒక్క పోలీసు శాఖకే కాదు న్యాయస్థానాలకు సైతం తలనొప్పిగా మారింది. దీంతో నేరస్థులకు సైతం పక్కాగా గుర్తించేలా రాష్ట్ర పోలీసు శాఖ చర్యలు తీసుకోబోతుంది.

ఏమిటీ సర్వే.?

ఠాణాల వారీగా వారి పరిధిలో ఉండే నేరస్తులు, దొంగతనాల వారి వివరాలు సేకరిస్తారు. తమ ఠాణా పరిధిలో కేసులు ఉండి ఇతర ఠాణాల్లో నివాసం ఉంటే అక్కడి అధికారులకు సమాచారం ఇస్తారు. ఇలా ఒకరికొకరు పరస్పర సహకారం చేసుకొని నేరస్థులందరి చిట్టా తయారు చేస్తారు. ప్రధానంగా నేరస్థుడి వ్యక్తిగత వివరాలు, వివాహం జరిగే భార్యా, పిల్లల వివరాలు.. వివాహం కానిపక్షంలో తల్లిదండ్రులు, సోదరుల వివరాలు తీసుకుంటారు. ప్రస్తుతం ఉంటున్న చిరునామా, శాశ్వత చిరునామా వంటికి పక్కా ఆధారాలతో సహా సేకరించనున్నారు.

★ సర్వే తేదీ: జనవరి 18న
★ అంశాలు: 21
★ నేరాల రకాలు: 56

పదేళ్ల వివరాలన్నీ

సర్వేకు వెళ్లే సమయంలో స్థానిక సర్కిల్ అధికారి పర్యవేక్షణ ఉంటుంది. 2008 నుంచి పదేళ్ల కేసుల్లో ప్రమేయం ఉన్న నేరస్థులందరికి వద్దకు పోలీసులు వెళ్తారు. నేరస్థులు అందుబాటులోని సమయంలో నేరస్థుడి భార్యతో గాని లేక తల్లిదండ్రులతో గాని వివరాలు సేకరిస్తారు. ఠాణాలో సదరు నేరస్థుడిపై ఉన్న అన్ని కేసుల దస్త్రాలు తమతో పాటు తీసుకెళ్లి అక్కడే నేరస్థుడి వ్యక్తిగత ప్రొఫార్మా సిద్ధం చేస్తారు.

ప్రత్యేక శిక్షణ


సర్వేకు సంబంధించి అవసరమైన సిబ్బందిని ఇప్పటికే ఎంపిక చేసే పనిలో ఉభయ జిల్లాల ఉన్నతాధికారులు నిమగ్నమయ్యారు. ఠాణాల వారీగా ఎంపిక చేసిన సిబ్బంది 18న తమ ఠాణాల పరిధిలో నివాసం ఉండే నేరస్థుల వద్దకు వెళ్లాల్సి ఉంటుంది. ఆ సమయంలో అన్ని వివరాలు సేకరించి ప్రొఫార్మా పూర్తి చేయాల్సి ఉంది. ఇందుకోసం సిబ్బందికి అవసరమైన ప్రత్యేక శిక్షణను ఇవ్వనున్నారు.

ఇవీ కీలకం

★ తాజా ఫొటోగ్రాఫ్స్ తీసుకోవటం తప్పనిసరి. వీటిని సర్వేకు వెళ్లే అధికారులే స్వయంగా తీసుకోవాలి. వేలిముద్రలు సైతం తీసుకోవటం తప్పనిసరి.
★ నేరస్థులు ఏ చిరునామాలో ఉంటున్నారో పక్కాగా ఆధారాలతో సహా సేకరించాలి.
★ నేరస్థుడు ఉన్న సమాచారం తప్పుగా ఉండి అక్కడ నివాసం లేనిపక్షంతో రాతపూర్వకంగా ఠాణా ఎస్‌హెచ్‌వోకు తెలపాలి.
★ పాత చిరుమానా నుంచి కొత్త చిరునామాకు మారినట్లు తెలిస్తే ఆ ఠాణా అధికారికి సమాచారం చేరవేయాలి.
★ ఒకవేళ నేరస్థులు విదేశాల్లో ఉంటే వారి పాస్‌పోర్ట్, వీసా వివరాలు సేకరించాలి.
★ నేరస్థులు బెయిల్‌పై విడుదలైన సమయంలో షూరిటీలు ఇచ్చే వారి వివరాలను సైతం పక్కాగా సేకరించాలి.
★ ప్రస్తుతం జైలులో ఉన్న వారు, జైలు బయట ఉన్నవారి వ్యక్తిగత, కుటుంబ వివరాలను విడిగా తీసుకోవాలి.
★ ఒకవేళ నేరస్థులు మరణించి ఉంటే ఆ వివరాలు సైతం పక్కాగా తీసుకొని ఠాణా అధికారికి సమాచారం ఇవ్వాలి.

సర్వే తర్వాత

★ సర్వే ప్రకారం నేరస్థులపై పెండింగ్ షీట్లు ఉంటే వెంటనే తెరవాలి. పక్క జిల్లా వారై ఉంటే వారికి సమాచారం అందించాలి.
★ నేరస్థులపై నిఘా ఉండేలా జియో ట్యాగింగ్ ఏర్పాటు చేయాలి.
★ నేరస్థుల కుటుంబీకులు, బంధవులు, సన్నిహితుల ఫోన్ నంబర్లు, వివరాలు ఎల్లప్పుడు అందుబాటులో ఉంచుకొని వారితో అందుబాటులో ఉండాలి.
★ ఠాణా ఎస్‌హెచ్‌వోలు, పెట్రోలింగ్, బ్లూకోట్ సిబ్బంది నిరంతరం నేరస్థులు వాడే ఫోన్లపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలి. ఒకవేళ కొత్త నంబర్లు మార్చితే వాటిపై డీసీఆర్‌బీకి సమాచారం ఇవ్వాలి.
★ నేరస్థులు ఇళ్లు మార్చితే ఇంటి యజమానులు తక్షణమే స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చేలా కౌన్సెలింగ్ ఇవ్వాలి.



ANNEXURE - II

SAKALA NERASTHULA SAMAGRA SURVEY - TELANGANA STATE POLICE

Check report in respect of	ACCUSED PHOTO
Names of verification officer :	
Date and time of Verification :	

Name of the offender	
Aliases	
Date of birth and age	
Mobile numbers	
Email Ids	
Social media Accounts FaceBook,Twitter etc.If any	
Documents to be checked/collected	
Adhar card	
Ration card	
Voter ID card	
Passport if any	
PAN card	
Electricity connection	
Telephone connection	
Gas connection	
Driving licence	
Any other ID proof	
Details of the vehicle if any used by the offender	
Current activity pursued by the offender	
Address as per PS record with GEO Tagging i.e. Longititude & Latatitude	
Present address with GEO Tagging i.e. Longititude & Latatitude	
Permanent address	

నేరస్తుల వ్యక్తిగత, కుటుంబ వివరాలు సేకరించే ప్రొఫార్మా ఇది

నిజామాబాద్

★ నిజామాబాద్ కమిషనరేట్‌లో ఠాణాలు: 35
★ ఏటా నేరాల సంఖ్య: 6వేలు
★ నేరస్థుల సంఖ్య: 4వేల పైమాటే..
★ కొత్తగా నేరాలు చేస్తున్నవారు: 2వేలు

కామారెడ్డి

★ కామారెడ్డిలోని పోలీసు ఠాణాలు: 23
★ ఏటా నేరాల సంఖ్య: 4వేలు
★ నేరస్థుల సంఖ్య: 3వేల పైమాటే..
★ కొత్తగా నేరాలు చేస్తున్నవారు: 1,400

కందికి మద్దతు

(మొదటిపేజీ తరువాయి) నష్టపోయారు.

ఎక్కడెక్కడ ఏర్పాటు చేస్తున్నారంటే

- **కామారెడ్డి జిల్లాలో:** కామారెడ్డి, గాంధారి, సదాశివనగర్ మండలం ఎర్రపహాడ్, బాన్సువాడ మండలం హన్మాజీపేట్, పిట్లం, మద్నూర్, బిచ్కుంద, బిచ్కుంద మండలం పుల్కల్ , జుక్కల్.
- **నిజామాబాద్ జిల్లాలో:** నిజామాబాద్ మార్కెట్ కమిటీ, ఆర్మూర్, బోధన్ మండలంలో బోధన్, సాలూర, కల్దుర్కి, ఆర్మూర్ మండలం ఆర్గుల్, డొంకేశ్వర్.

ఎంత కొనుగోలు చేస్తారంటే

- నిజామాబాద్‌లో 20వేల క్వింటాళ్లు, కామారెడ్డి జిల్లాలో 80వేల క్వింటాళ్ల కందుల కొనుగోలు చేయాలని అధికారులు లక్ష్యంగా నిర్దేశించుకొన్నారు.
- కామారెడ్డి జిల్లాలో ఈ ఏడాది 8,600 ఎకరాలు, నిజామాబాద్ జిల్లాలో 1800 ఎకరాల్లో కందిపంట సాగైందని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.
- ఒక ఎకరాకు నాలుగు క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉంది. ఈ లెక్కన ఉమ్మడి జిల్లాలో దాదాపు 50 వేల క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉంది.
- గత రబీలో మార్క్‌ఫెడ్ అధికారులు 1.50 లక్షల క్వింటాళ్లు కొనుగోలు చేశారు.

రెండు రోజుల్లో ప్రారంభిస్తాం

చంద్రశేఖర్, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో మొత్తం 16 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తాం. రైతులు తక్కువ ధరకు ప్రైవేటు వ్యాపారులకు విక్రయించి మోసపోవద్దు. ఎక్కడ అత్యవసరమో అక్కడ వెంటనే ఏర్పాటు చేస్తాం.

హోరాహోరీగా అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీలు

ఆదిలాబాద్ గ్రామీణం, న్యూస్‌టుడే: సిరి స్పోర్ట్స్ కన్వెన్షన్(గోపి), తెలంగాణ క్రికెట్ సంఘం(టీసీఏ) సంయుక్త ఆధ్వర్యంలో గత పక్షం రోజులుగా కొనసాగుతున్న అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. శనివారం సెమీస్‌లో అఫ్తాబ్ ఆదిలాబాద్, నిజామాబాద్ ఎలెవన్ జట్లు గెలిచి తుదిపోరుకు సిద్ధమయ్యాయి. ఉదయం జరిగిన మొదటి సెమీస్‌లో అఫ్తాబ్ ఆదిలాబాద్, నాందేడ్ జింఖాన జట్లు తలపడ్డాయి. ఇందులో మొదటగా బ్యాటింగ్ చేసిన అఫ్తాబ్ ఆదిలాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 148 పరుగులు చేసింది. జట్టుకు చెందిన మసూద్ 65 పరుగులు చేసి రాణించారు. లక్ష్యఛేదనకు దిగిన నాందేడ్ జింఖాన 128 పరుగులకు ఆలౌట్ అయింది. రెండో సెమీస్‌లో ఆదిలాబాద్ జాహ్నవి, నిజామాబాద్ ఎలెవన్ జట్ల మధ్య పోరు జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన నిజామాబాద్ ఎలెవన్ జట్టు 127 పరుగులు చేసింది. లక్ష్యఛేదనకు దిగిన జాహ్నవి జట్టు 104 పరుగులకు కుప్పకూలింది. జట్టు క్రీడాకారులు నిర్లక్ష్యంగా బ్యాటింగ్, సమన్వయ లోపంతో రనౌట్లు అయ్యారు. ఆదివారం ఉదయం 11 గంటలకు నిజామాబాద్ ఎలెవన్, ఆదిలాబాద్ అఫ్తాబ్ జట్ల మధ్య తుదిపోరు జరగనుంది.

చిరునామా చిక్కులకు తెర

- ఇక డిజిటల్ ఇంటి నంబర్లు
- పూర్తిస్థాయిలో అమలుకు కసరత్తు
- ఉభయ జిల్లాల్లో అమలైతే ప్రయోజనం

– న్యూస్‌టుడే, కామారెడ్డి పట్టణం

సాంకేతిక పరిజ్ఞానంతో డిజిటల్ ఇంటి నంబర్ల విధానాన్ని అమలు చేసేందుకు పురపాలక శాఖ రంగం సిద్ధం చేస్తోంది. ఒకే పలకతో బహు ప్రయోజనాలు అందేలా చర్యలు చేపట్టనుంది. తొలి విడతలో సూర్యపేటలో అమలైన ఈ ప్రక్రియను రాష్ట్ర వ్యాప్తంగా నగర, పురపాలికల్లో విజయవంతం చేసేందుకు దృష్టి సారించింది. ఉభయ జిల్లాలో నూతన విధానాన్ని అమలు చేస్తే చిరునామా చిక్కులను అధిగమించొచ్చని యంత్రాంగం భావిస్తోంది.





జిల్లాకేంద్ర ముఖచిత్రం

ఉభయ జిల్లాల్లో 1 నగర, 3 పురపాలక సంస్థలున్నాయి. 5.2 లక్షల జనాభా నివసిస్తోంది. మొత్తం 58,256 నివాసాలున్నట్లు సంబంధిత శాఖ వద్ద నమోదైంది. ప్రస్తుతం ఒక ఇంటి పక్కన మరో నంబరు ఉండటంతో తికమక అవుతోంది. తద్వారా అత్యవసర సమయాల్లో ఇంటిని గుర్తించడం కష్టతరమవుతోంది. ఇరుకు రోడ్లు.. నిర్మాణాలు సక్రమంగా చేపట్టకపోవడం.. ఇళ్ల క్రమసంఖ్యలను అందుబాటులో ఉంచకపోవడంతో సమస్య ఎదురవుతోంది. ఈ సమస్యను అధిగమించేందుకుడిజిటల్ ఇంటి నంబర్ల ఏర్పాటుకు సమాయత్తమవుతోంది.

2011 జనాభా లెక్కల ప్రకారం గృహాలు

నిజామాబాద్	కామారెడ్డి	బోధన్	ఆర్మూర్
66670	15250	16425	15079

ప్రస్తుత చర్యలిలా..!

➡ పాత ఇంటి నంబర్ల స్థానంలో డిజిటల్ నంబర్లను కేటాయిస్తారు.

➡ కొత్త విధానం ద్వారా ప్రాంతం పేరు, కాలనీ, రోడ్డు నంబరు, అంతస్తు వివరాలను పక్కాగా నమోదు చేయనున్నారు.

➡ ప్రతి ఇంటి నంబరు గుర్తించుకునేందుకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను ఇస్తారు.

డిజిటల్ నంబర్లతో మేలు

➡ చిరునామా తికమకకు తెరపడనుంది.

➡ గూగుల్ పటానికి అనుసంధానిస్తారు. తద్వారా అగ్నిమాపక, పోలీసు సేవలను తక్షణం అందించేలా చర్యలు చేపట్టనున్నారు.

➡ మౌలిక వసతుల కల్పన సులువవుతోంది.

➡ డిజిటల్ ఇంటి నంబరును భువన్‌లో నమోదు చేయడం ద్వారా సమగ్ర వివరాలను అనుసంధానం చేయనున్నారు.

తికమకకు తెరపడినట్లే

- రామాంజనేయరెడ్డి, కమిషనర్, కామారెడ్డి

డిజిటల్ ఇంటి నంబర్ల ద్వారా తికమకకు తెరపడినట్లే. క్షేత్రస్థాయిలో చిరునామాను సులభంగా గుర్తించేలా వీలు కలగనుంది. నూతన విధానం అమలైతే ప్రజలకు సౌలభ్యంగా ఉంటుంది. ప్రస్తుతం భువన్ ఆధారంగా డిజిటల్ ఇంటినంబర్లు కేటాయించే విషయమై పురపాలక శాఖ కసరత్తు చేస్తోంది.

త్రీ ఆర్స్ అమలుపై పర్యవేక్షణ

కంఠేశ్వర్, న్యూస్‌టుడే: జిల్లాలోని పాఠశాలల్లో త్రీ ఆర్స్ అమలుపై రాష్ట్ర పరిశీలకుడు అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో పర్యవేక్షణ బృందాలు పర్యటించాయి. పాఠశాల విద్యాశాఖ సంచాలకుల ఆదేశాల మేరకు జిల్లాలోని 27 మండలాల్లో 7 బృందాలుగా తనిఖీలను నిర్వహించారు. చదవటం, రాయడం, వినడంపై శుక్రవారం, శనివారాల్లో 14 మండలాల్లో ఎంపిక చేసిన ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమిక ఉన్నత పాఠశాలలు, కేజీబీవీల్లో తనిఖీలు నిర్వహించారు. తనిఖీల అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో జిల్లా విద్యాశాఖాధికారితో సమావేశం నిర్వహించి, జిల్లాలోని మాక్లూర్ మండలంలోని చిన్నాపూర్ ప్రాథమిక పాఠశాల, వేల్పూర్ మండలంలోని పడ్కల్ ప్రాథమిక పాఠశాల, రెంజల్ మండలం ఎన్‌హెచ్‌ఎస్ పాఠశాలల్లో అమలు తీరు బాగుందని, బడి బ్యాగుల బరువు తగ్గించడంలో ప్రభుత్వ పాఠశాలల తీరు పర్వాలేదని తెలిపారు. ఇదే మాదిరిగా పనితీరు మెరుగుపర్చుకుంటే వందశాతం ఫలితాలు వస్తాయని చెప్పారు. పర్యవేక్షణ నివేదికను పాఠశాల విద్యాశాఖ సంచాలకులకు అందించనున్నారు.

ఆన్‌లైన్ ఓటర్ల జాబితా తయారీపై అవగాహన

కామారెడ్డి కలెక్టరేట్, న్యూస్‌టుడే: రానున్న పంచాయతీ ఎన్నికల కోసం ఆన్‌లైన్ ఓటర్ల జాబితా తయారీపై జిల్లా పంచాయతీ కార్యాలయంలో అవగాహన కల్పించారు. ప్రస్తుతం ఉన్న శాసన సభ ఎన్నికల జాబితా ఆధారంగా పంచాయతీ ఎన్నికల కోసం గ్రామం, వార్డుల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేయాల్సి ఉంది. ఆన్‌లైన్ జాబితా ఆయా గ్రామాల వారీగా రూపొందించాలి. ఇటీవల రాజధానిలో ఆయా జిల్లాల అధికారులకు అవగాహన కల్పించారు. వీరు జిల్లా కేంద్రంలో ఆయా మండలాల ఎంపీడీవోలు, ఈవోపీఆర్డీలు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఇతర సిబ్బందికి అవగాహన కల్పించారు. జిల్లా పంచాయతీ అధికారి రాములు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలో అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు



హైకోర్టు న్యాయమూర్తికి పుష్పగుచ్ఛం అందిస్తున్న రాజేశ్వర్‌రెడ్డి

నిజామాబాద్ న్యాయవిభాగం న్యూస్‌టుడే: హైకోర్టు న్యాయమూర్తి, జిల్లాఫోర్టు పోలియో జడ్జి ఉమాదేవిని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో న్యాయవాదులు శనివారం రెవెన్యూ విశ్రాంత భవనంలో కలసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. హైకోర్టు న్యాయమూర్తిని జిల్లాజడ్జి కె.సుజన న్యాయవాదులకు పరిచయం చేశారు. జిల్లాకు మొదటిసారి వచ్చిన జిల్లా పోర్టు పోలియో జడ్జి జిల్లా కోర్టులో జ్యుడీషియల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఒక రోజు కార్యశాలలో ఫ్రేమింగ్ ఆఫ్ ఛార్జిలపై అవగాహన కల్పించారు. న్యాయమూర్తిని బార్ అసోసియేషన్ ప్రతినిధులు వెంకటేశ్, ఆర్‌ఎస్ఎల్‌గౌడ్, విఘ్నేశ్, అంకిత, ప్రేమ్‌శాంతికుమార్ తదితరులు కలిశారు.

ఈనాడు - ఈటీవీ తెలంగాణ నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీ

జనవరి 5, 2018 విజేతలు

1. ఈ. స్రవంతి, మంచిర్యాల; 2. కల్పన. భూపాలపల్లి; 3. జి. రుచిత, కోతిరాంపూర్, కరీంనగర్; 4. ప్రియాంక, తలమడుగు, ఆదిలాబాద్; 5. టి. అశ్విని, ఛత్రినాక, హైదరాబాద్; 6. పి. సబిత, రామాంతపూర్, హైదరాబాద్, 7. ఎం. భువనేశ్వరి, అంబర్‌పేట్, హైదరాబాద్, 8. జె. దుర్గాభవాని, గోదావరిఖని; 9. టి. వనజాత, నకిరేకల్, నల్గొండ; 10. శారదారాణి, ఖమ్మం.

విజేతల వివరాలు, ఫొటోలు ఈనాడు డాట్‌నెట్‌లో చూడవచ్చు.



కాలమానిని ఆవిష్కరిస్తున్న జిల్లా పాలనాధికారి సత్యనారాయణ

తెలంగాణ తహసీల్దార్ల సంఘం కాలమానిని ఆవిష్కరణ

కామారెడ్డి గ్రామీణం, న్యూస్‌టుడే: తెలంగాణ తహసీల్దార్ల సంఘం కాలమానిని శనివారం జిల్లా పాలనాధికారి సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ... రెవెన్యూ దస్త్రాల శుద్ధీకరణలో తహసీల్దార్ల కృషి ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు అమిన్‌సింగ్, కార్యదర్శి గోపీ, కోశాధికారి రవీందర్, ఆయా మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

స్వల్పంగా తగ్గిన శ్రీరాంసాగర్ నీటిమట్టం

పోచంపాడ్, (మెండోరా), న్యూస్‌టుడే: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీటి మట్టం స్వల్పంగా తగ్గినట్లు ప్రాజెక్టు ఈఈ రామారావు తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు కాగా ప్రస్తుతం 1075.90 అడుగులు ఉందన్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ 90 టీఎంసీలు కాగా ప్రస్తుతం 41.952 టీఎంసీలు నిల్వ ఉంది. లక్ష్మీ కాలువకు 250 , అలీసాగర్ గుత్ప ఎత్తిపోతలకు 405 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. గతేడాది ఇదేరోజు ప్రాజెక్టులో 1086.70 అడుగులు (72.269 టీఎంసీలు) ఉంది.

సాయిలుది ఇసుక మాఫియా హత్యే

వీఆర్‌ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాలనర్సయ్య

నిజాంసాగర్, న్యూస్‌టుడే: పిట్లం మండలంలోని కారేగాం గ్రామానికి చెందిన వీఆర్‌ఏను ఇసుక మాఫియా హత్య చేసిందని వీఆర్‌ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాలనర్సయ్య అన్నారు. శనివారం కారేగాం గ్రామంలో సాయిలు కుటుంబసభ్యులను పరామర్శించిన అనంతరం మాట్లాడారు. సాయిలు జూన్ నెల నుంచే వీఆర్‌ఏగా విధులు నిర్వహిస్తున్నాడని విధుల్లో భాగంగానే అతను ఇంటి నుంచి బయటకు వెళ్లాడని తెలిపారు. ఇంతలో ఇసుక మాఫీయా సాయిలును ఇసుక ట్రాక్టర్‌తో ఢీకొట్టి చంపివేసిందని ఆరోపించారు. పోలీసులు, అధికారులు ఈ కేసును తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఇందులో వీఆర్‌ఏల సంఘం రాష్ట్ర కార్యదర్శిరాములు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రవీందర్ తదితరులు ఉన్నారు.



సాయిలు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న వీఆర్‌ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాలనర్సయ్య తదితరులు

కామారెడ్డి

'పోరుగర్జన' విజయవంతం చేయాలి

కామారెడ్డి సాంస్కృతికం, న్యూస్‌టుడే: హైదరాబాద్ సరూర్‌నగర్‌లో ఆదివారం జరగనున్న రజక పోరుగర్జన యాత్రను విజయవంతం చేయాలని జిల్లా రజక సంఘం ప్రధాన కార్యదర్శి చాకలి సంగయ్య ఒక ప్రకటనలో కోరారు. జిల్లా రజకులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలన్నారు.

సీసీ కెమెరాలకు మరమ్మతు

దోమకొండ, దోమకొండలో ప్రధాన రోడ్డు, గాంధీ చౌరస్తాలో ఉన్న సీసీ కెమెరాలను ఎస్సై నరేందర్ ఆధ్వర్యంలో బాగు చేయించారు. పంచాయతీ కార్యాలయంలోని సీసీ కెమెరాల చిత్రాలను పూర్తి స్థాయిలో బాగు చేశారు. చోరీల నివారణ, ఇతర విషయాలకు ఇవి చక్కగా తోడ్పడుతాయని ఎస్సై చెప్పారు. ఇందుకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

నీ 'వేదన'



మూత్రశాలల వెనకాల దుస్థితి



మరుగుదొడ్ల పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం

అపారిశుద్ధ్యం .. ఇదేమి చోద్యం

భిక్కనూరు గురుకుల పాఠశాలలో అపారిశుద్ధ్యం తాండవిస్తోంది. ముఖ్యంగా వసతిగృహం పరిసరాల్లో మరుగుదొడ్లు, మూత్రశాలలు శుభ్రం చేయకపోవడంతో దుర్గంధం వెలువడుతోంది. నీటి ట్యాంకు, కుళాయిలన్ని పాకురు పట్టాయి. విద్యార్థులందరూ భోజనశాల పరిసరాల్లోనే ఆరుబయట మరుగుదొడ్డికి వెళ్లడం, మూత్రం పోయడంతో ఈగలు వ్యాప్తి చెందుతున్నాయి. ఇవి పక్కనే ఉన్న భోజనశాల లోపలికి ప్రవేశిస్తున్నాయి. ఇక్కడ తక్షణం పారిశుద్ధ్య చర్యలు చేపట్టాల్సి ఉంది. **- న్యూస్‌టుడే, భిక్కనూరు**



పాకురు పట్టిన నీటి ట్యాంకు



మాందాపూర్ బీసీ కాలనీలో నిలిచిన మురుగు



నామఫలకం లేని మాందాపూర్ సచివాలయం

అభివృద్ధి పనులపై నిర్లక్ష్యమేలా?

బీబీపేట మండలం మాందాపూర్‌లో అభివృద్ధి పనులపై నిర్లక్ష్యం నెలకొందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. శివారు కాలనీలను పట్టించుకోవడం లేదని వారు పేర్కొంటున్నారు. 11, 12వ వార్డుల్లో సీసీ రోడ్లు లేవన్నారు. తాగు నీటి సమస్య నెలకొందని, విద్యుత్తు దీపాలు బిగించడం లేదని పేర్కొంటున్నారు. గ్రామ సచివాలయానికి నామ ఫలకమే లేదని తెలిపారు. కొన్ని వార్డుల్లో తాగునీటి పైపులు పగలడంతో నీరు వృథాగా పోతోంది. అధికారులు పరిసరాల పరిశుభ్రతపై కనీస అవగాహన కల్పించ లేదు. అభివృద్ధి పనులను పంచాయతీ సభ్యులే గుత్తేదారులుగా మారడంతో అభివృద్ధి పనుల్లో జాప్యం జరుగుతోందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. కనీస మౌలిక వసతుల కల్పన పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. **- న్యూస్‌టుడే, బీబీపేట**



భూమిలో పైపులు పగలడంతో వృథాగా తాగునీరు



వార్డులో పర్యటిస్తున్న కమిషనర్ రామాంజనేయరెడ్డి

పారిశుద్ధ్యం విస్మరిస్తే చర్యలు

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాకేంద్రంలో పారిశుద్ధ్యాన్ని విస్మరిస్తే చర్యలు తప్పవని కమిషనర్ రామాంజనేయరెడ్డి హెచ్చరించారు. శనివారం జిల్లాకేంద్రంలో ఆయా వార్డుల్లో తెల్లవారుజామునే పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణపై ఆరా తీశారు. ప్రధాన కూడళ్లలో పరిశుభ్రత పాటించాలన్నారు. మురుగు కాల్వల పూడికలు సకాలంలో తొలగాలన్నారు. త్వరలో స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం కామారెడ్డికి రానున్న నేపథ్యంలో చెత్త రహిత జిల్లాకేంద్రంగా మార్చేందుకు కృషి చేయాలన్నారు. వెంట పారిశుద్ధ్య పర్యవేక్షకుడు పర్వేజ్, జవాన్లు, సిబ్బంది తదితరులున్నారు.



వినతిపత్రం అందజేస్తున్న వీఆర్ఏలు

దోషులను కఠినంగా శిక్షించాలి

మాచారెడ్డి, న్యూస్‌టుడే: కారేగాం ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలంటూ.. మాచారెడ్డి మండల వీఆర్ఏల సంఘం ఆధ్వర్యంలో తహసీల్దారు కార్యాలయ బాధ్యులకు శనివారం వినతిపత్రం అందజేశారు. పిట్లం మండలం కారేగాంలో వంతుల వారి పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న వీఆర్ఏ సాయిలు మృతిచెందడంపై తహసీల్దారు కార్యాలయంలో మౌనం పాటించారు. కార్యక్రమంలో సాడెం కుమార్, స్వామి, ఆశంఅలీ, సతీష్, రవళి, రమ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు మహాప్రభో!

మాచారెడ్డిలో పింఛన్ల కోసం మూడు నెలలుగా లబ్ధిదారులు నిత్యం తపాలా కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. గ్రామంలో మొత్తం 919 మంది లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉండగా.. ఇప్పటి వరకు 300 మందికి పంపిణీ జరగలేదు. రోజూ పోస్టాఫీసుకు రావడం డబ్బులు ఇవ్వకపోవడంతో ఉత్తి చేతులతో తిరిగి వెళ్లాల్సి వస్తోందని వారు ఆవేదన చెందుతున్నారు. ఈ నెలలో పింఛన్ డబ్బులు ఇవ్వకుంటే ఒక్కో నెల డబ్బులు కోల్పోవాల్సి వస్తోందని వారు విచారం వ్యక్తం చేస్తున్నారు. పింఛన్ డబ్బుల కోసం తపాలా కార్యాలయం ఎదుట బారులు తీరడం.. తీరా డబ్బులు లేవంటూ బీపీఎంలు చెప్పడంతోనే ఉసూరుమని వెనుదిరగడం పరిపాటిగా మారింది.

- న్యూస్‌టుడే, మాచారెడ్డి



కాచాపూర్‌లో సావిత్రిబాయి జయంత్యోత్సవం

కాచాపూర్(భిక్కనూరు), న్యూస్‌టుడే: కాచాపూర్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంత్యోత్సవాల్లో భాగంగా మహిళ ఉపాధ్యాయులను అంబేడ్కర్ విద్యార్థి సంఘం ప్రతినిధులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సుదర్శన్ మాట్లాడుతూ.. సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచి సుల్తానా, మాజీ సర్పంచి భూపతి, అంబేడ్కర్ సంఘం ప్రతినిధులు స్వామి, రాజబాబు, రాములు, శ్రావణ్, రమేశ్, అనంత్, ఉపాధ్యాయులు శ్రీనివాసాచారి, కృష్ణమూర్తి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ప్రతినిధులు

ఓడీఎఫ్‌పై అవగాహన

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో శనివారం ఓడీఎఫ్‌పై ఆయా వార్డుల్లో పురపాలక ప్రజాప్రతినిధులు, సిబ్బంది అవగాహన కల్పించారు. ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి తప్పనిసరి అని అన్నారు. సెప్టిక్ ట్యాంకు లేని ఇళ్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. స్వచ్ఛ కామారెడ్డి దిశగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కుంబాల రవి, ప్రతినిధులు లక్ష్మణ్, నర్సింగ్‌రావు, వార్డు వాసులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న పురపాలక అధికారులు

చెరువుల మరమ్మతులకు నిధులు

కామారెడ్డి, న్యూస్‌టుడే: మిషన్‌కాకతీయ నాలుగో విడతలో భాగంగా నియోజకవర్గంలోని 49 చెరువుల మరమ్మతులకు రూ. 10.59 కోట్ల నిధులు మంజూరైనట్లు ప్రభుత్వవిప్ గంప గోవర్ధన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీబీపేట మండలంలో పది చెరువులకు రూ. 1.66 కోట్లు, రామారెడ్డి మండలంలో నాలుగింటికి రూ. 1.06 కోట్లు, భిక్కనూరులో తొమ్మిదింటికి గాను రూ. 1.20 కోట్లు, మాచారెడ్డిలో 14కు రూ. 5.10 కోట్లు, దోమకొండలో ఐదు చెరువులకు రూ. 87.95 లక్షలు, కామారెడ్డిలో ఎడింటికి రూ. 67.51 లక్షల నిధులు మంజూరైనట్లు ఆయన తెలిపారు.



డీటీఏను సన్మానిస్తున్న విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు

డీటీఏకు సన్మానం

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాకేంద్రంలో శనివారం విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో డీటీఏ రాంచంద్రమూర్తిని ప్రతినిధులు సన్మానించారు. ఈ సందర్భంగా డీటీఏ మాట్లాడుతూ.. పింఛనుదారులు గుర్తింపు కార్డులను సంబంధిత కోశాగారం ద్వారా ఆన్‌లైన్ డిజిటల్ సంతకంతో పొందాలన్నారు. జీవన ధ్రువీకరణ పత్రాలు మీసేవలో పొందొచ్చని సూచించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు భద్రయ్య, ప్రతాప్‌రెడ్డి, వెంకటి, సాయాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కొత్త దుప్పట్లతో విద్యార్థులు

వసతిగృహంలో దుప్పట్ల వితరణ

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాకేంద్రంలో శనివారం ఎస్సీ బాలుర వసతిగృహంలో ఆర్యమిత్ర మహిళా ప్రతినిధులు విద్యార్థుల సౌకర్యార్థం ఉన్ని దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రతినిధులు జైమిని, శ్రీదేవి, విజయలక్ష్మి, లత, జయప్రద, ప్రణీత, స్వరూప, స్వప్న, సుబ్బలక్ష్మి, మమత, రాగమతి పాల్గొన్నారు.

గాలికుంటు టీకా శిబిరం

జనగామ (బీబీపేట), న్యూస్‌టుడే: జనగామలో శనివారం ఉచిత గాలికుంటు టీకా శిబిరం ఏర్పాటు చేసినట్లు మండల పశువైద్యురాలు హేమశ్రీ తెలిపారు. జనగామలో 502 పశువులకు టీకా ఇచ్చినట్లు వైద్యురాలు తెలిపారు. కార్యక్రమంలో గోపాల మిత్ర రాము పాల్గొన్నారు.

కామారెడ్డి

ఘనంగా సిందూర పూజలు


కామారెడ్డిలో అన్నదానం చేస్తున్న ప్రతినిధులు

కామారెడ్డి సాంస్కృతికం, న్యూస్‌టుడే: కామారెడ్డి పంచముఖి హనుమాన్ ఆలయంలో శనివారం సిందూర పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గబ్బుల బాలయ్య గుప్తా బియ్యం వితరణ చేశారు. ఆలయకమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షుడు గైని శ్రీనివాస్‌గౌడ్, పాలకవర్గం సభ్యులు వేదశ్రీ, తృప్తి అనిల్, రాజేశ్, బల్‌రాం, శ్రీనివాస్ శర్మ, కార్యనిర్వాహణాధికారి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు నేత్రవైద్య శిబిరం

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాకేంద్రంలో ఆదివారం వీటీ ఠాకూర్ ట్రస్టు, బాంబే క్లాత్ హౌజ్ ఆధ్వర్యంలో నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రతినిధులు తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు శిబిరం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బ్యాంకు రుణాల పంపిణీ


బ్యాంకు రుణాలను అందజేస్తున్న మేనేజర్ రాజారత్నం

బీబీపేట, న్యూస్‌టుడే: బీబీపేట మండల కేంద్రంలో ఆంధ్రా బ్యాంకు మేనేజర్ రూ. 54 లక్షల రుణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ రాజారత్నం మాట్లాడుతూ.. ఆంధ్రాబ్యాంకు పరిధిలోని 13 మహిళా సంఘాలకు రూ. 49లక్షలు, ఆరుగురికి ప్రధాన మంత్రి ముద్రయోజన కింద రూ. 5 లక్షలు అందజేశామన్నారు. అటల్ బీమా యోజన కింద 18-40 ఏళ్ల మధ్య గల వ్యక్తులు నెలవారి స్కీం ద్వారా 60 ఏళ్ల తర్వాత అద్భుతమైన పింఛన్ అందుకోవచ్చన్నారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

కామారెడ్డి కాలనీ కబుర్లు

అశోక్‌నగర్, వాసవీనగర్, ఇందిరాచౌక్(కామారెడ్డి పట్టణం): వాసవీనగర్‌లో గీతాతత్వార్థ జ్ఞాన సత్సంగం ఆధ్వర్యంలో శ్రీకృష్ణగీతాభవన్‌లో శనివారం ఆధ్యాత్మిక ప్రవచనలహరి నిర్వహించారు. సాధూపరిషత్ ప్రతినిధి కృష్ణానందస్వామి ప్రవచనాలు బోధించారు.

మున్సిపాలిటీ (కామారెడ్డి పట్టణం), న్యూస్‌టుడే: జిల్లాకేంద్రంలో వ్యాపార ధ్రువీకరణ పత్రాలు పొందే యజమానులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పురపాలక అధికారులు పేర్కొన్నారు.

వివేకానందకాలనీ, కోర్టురోడ్డు, రైల్వేకమాన్, పెద్దబజార్(కామారెడ్డి పట్టణం): స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా శనివారం పురపాలక సిబ్బంది ఆయా వార్డుల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. 29, 12, 33వ వార్డుల్లో పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం తొలగించారు.

ఆర్యనగర్, హౌసింగ్‌బోర్డుకాలనీ(కామారెడ్డి పట్టణం): అక్రమ కుళాయి కనెక్షన్లపై చర్యలు తప్పవని పురపాలక శాఖ అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టి అక్రమాలను గుర్తిస్తామన్నారు.

ఇసుక తరలింపుపై కాంగ్రెస్, తెరాస వాగ్వాదం

దోమకొండ మండల సభ

దోమకొండ, న్యూస్‌టుడే: తుజాల్‌పూర్ కూడవెల్లి వాగు నుంచి ఇసుక తరలింపు విషయంలో కాంగ్రెస్ సభ్యులు లేవనెత్తిన సమస్యపై కాంగ్రెస్, తెరాస సభ్యులు వాగ్వాదం చేసుకున్నారు. శనివారం ఎంపీపీ బాల్‌రాజవ్వ అధ్యక్షతన దోమకొండ మండల సభ నిర్వహించారు. ఈ సమావేశానికి జడ్పీటీసీ సభ్యుడు మధుసూదన్‌రావు హాజరయ్యారు. రెండు పడక గదుల పేరిట వెళ్తున్న ఇసుకను అక్రమంగా ఇతర పట్టణాలకు తరలిస్తూ వ్యాపారం చేస్తున్నారని బీబీపేట ఎంపీటీసీ సభ్యుడు భూమాగౌడ్ పేర్కొన్నారు. అడ్డుకోవడంలో రెవెన్యూ అధికారులు చొరవ చూపటం లేదని, సామాన్యులకు ఇసుక ఇవ్వకుండా గుత్తేదారులకు, వ్యాపారులకు కొమ్ము కాస్తున్నారన్నారు. గతంలో తాము కాంట్రాక్టు పనులకు ఇసుకను నిల్వ ఉంచితే అధికారులు కేసులు పెట్టారని, సదరు శాఖకు ఎటువంటి ఆదాయం లేకుండా ఇష్టానుసారంగా కూడవెళ్లి వాగు నుంచి ఇసుక తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవటం లేదన్నారు. ఏఎంసీ వైస్ ఛైర్మన్ కుంచాల శేఖర్, సర్పంచి శంకర్‌గౌడ్, విండో అధ్యక్షుడు నర్సారెడ్డి కల్పించుకొని వాగ్వాదం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వాగు నుంచి ఇసుక తరలింపు కాలేదా అని ప్రశ్నించారు. వాగు నుంచి ఇసుక తరలింపు ఎన్ని రోజులు, ఎంత పరిమాణం అనుమతిచ్చారని అధికారులను ప్రశ్నించారు. సరైన రికార్డులు లేకపోగా, అధికారులు సమాధానం చెప్పలేదు. దీంతో కాంగ్రెస్ సభ్యులు భూమాగౌడ్, జనార్దన్‌రెడ్డి తెరాస సభ్యులు కుంచాల శేఖర్, నర్సారెడ్డి, శంకర్‌గౌడ్ వాగ్వాదం చేసుకున్నారు. ఎంపీపీ బాల్‌రాజవ్వ, జడ్పీటీసీ సభ్యుడు మధుసూదన్‌రావు కల్పించుకొని ఇరువురిని సముదాయించారు. తర్వాత ఉపాధి హామీ, ఐహెచ్‌ఎల్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు కోరారు. ఐహెచ్‌ఎల్ నిర్మాణం కోసం వసూలు చేసిన లబ్ధిదారుని వాట రూ 900 తిరిగి ఇచ్చేయాలని కోరారు. బీసీ కార్పొరేషన్ రుణాల మంజూరు విషయం సభ్యులకు తెలపడం లేదని సర్పంచి కుంట గంగవ్వ పేర్కొన్నారు. దోమకొండ ఆర్టీసీ బస్టాండులో మరుగుదొడ్లు బాగు చేయాలని సర్పంచి దీకొండ శారద కోరారు. ఉపాధి హామీ కింద సీసీ రోడ్లు నిర్మించినా బిల్లులు రాలేవని సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకం పనులు పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్, తహసీల్దార్లు సాయిభుజంగ్‌రావు, బాబా షర్ఫొద్దీన్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


మండల సభలో ఎంపీపీ గంగు బాల్‌రాజవ్వ, జడ్పీటీసీ సభ్యుడు మధుసూదన్‌రావు, అధికారులు

రైతుల క్షేత్రపర్యటన


క్యాబేజీ సాగును పరిశీలిస్తున్న లక్ష్మీదేవునిపల్లి రైతులు

భిక్కనూరు, న్యూస్‌టుడే: భిక్కనూరు మండలం లక్ష్మీదేవునిపల్లిలో పరం పరాగత్ కృషి వికాస యోజన పథకం కింద సేంద్రియ విధానాలు అవలంభిస్తున్న రైతులు శుక్రవారం క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి శశిధర్‌రెడ్డి నేతృత్వంలో 50 మంది రైతులు మెదక్‌జిల్లా కోనాపూర్, చల్మెడ గ్రామాల్లో సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతుల పొలాలను సందర్శించారు. అక్కడి రైతుల సాగు విధానాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఈవోలు అఖిలేశ్, రజిత, రైతులు పాల్గొన్నారు.

సమాజ సేవకు ఎనలేని కృషి


మాట్లాడుతున్న రోటరీక్లబ్ అధ్యక్షుడు బాలకిషన్

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: సమాజ సేవకు రోటరీక్లబ్ ఎనలేని కృషి చేస్తోందని అధ్యక్షుడు అయిత బాలకిషన్ అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలో అంబేడ్కర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో బల్లల వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు సేవా భావం అలవర్చుకోవాలని సూచించారు. డబ్బులు శాశ్వతం కాదని సేవే శాశ్వతమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జైపాల్‌రెడ్డి, ప్రతినిధులు కాశీనాథం, రాఘవరెడ్డి, దత్తాత్రి, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

నిర్వహణా తీరు ఇలాగేనా?


ఆగ్రహం వ్యక్తం చేస్తున్న జడ్పీటీసీ సభ్యుడు నంద రమేశ్

భిక్కనూరు, న్యూస్‌టుడే: భిక్కనూరు గురుకుల పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ తీరు ఇలాగే ఉంటుందా అని జడ్పీటీసీ సభ్యుడు నంద రమేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతిగృహం దుర్గంధం వెదజల్లడం, మరగుదొడ్లు, మూత్రశాలలు సక్రమంగా నిర్వహించకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. గ్రామాల్లో వందశాతం మరుగుదొడ్లను నిర్మిస్తున్నా వాటిని సద్వినియోగం చేసుకోవడం లేదన్నారు. విద్యార్థులు ఆరుబయటే మలవిసర్జనకు వెళ్తున్నారన్నారు. జిల్లా పాలనాధికారికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. వెంట ఏఎంసీ ఛైర్మన్ బాణాల అమృతారెడ్డి, సర్పంచి నర్సింహారెడ్డి, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ప్రభాకర్ ఉన్నారు.

అధికారుల గైర్హాజరిపై అసంతృప్తి

టేక్రియాల్, ఉగ్రవాయి, ఇస్రోజివాడి(కామారెడ్డి గ్రామీణం),న్యూస్‌టుడే: గ్రామసభలకు అధికారుల గైర్హాజరుపై పాలకవర్గ సభ్యులు, గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం కామారెడ్డి మండలం ఇస్రోజివాడి, టేక్రియాల్, ఉగ్రవాయి గ్రామాల్లో సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. గ్రామసభలకు అధికారులు హాజరయ్యేలా ఉన్నతధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదని పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాల కోసం తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో సర్పంచులు బాల్‌కిషన్‌గౌడ్, దూలం నారాయణ, భాగ్యవతి, ఉపసర్పంచులు మోహన్‌రావు, కార్యదర్శులు నవనీత, రవీందర్‌రావు, రామకృష్ణ, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

ఇసన్నపల్లి(భిక్కనూరు): మండలంలోని ఇసన్నపల్లి గ్రామసభలో పలు అభివృద్ధి పనులకు శుక్రవారం తీర్మానాలు చేశారు. సర్పంచి లక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సీసీ రోడ్లు, మురుగుకాల్వల నిర్మాణాల కోసం ఏకగ్రీవంగా తీర్మానాలు ఆమోదించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నిధులను అభివృద్ధి పనులకే కేటాయించాలని పాలకవర్గం సభ్యులు సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచి శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి గంగమల్లయ్య, పంచాయతీ పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.


ఉగ్రవాయిలో మాట్లాడుతున్న సర్పంచి బాల్‌కిషన్‌గౌడ్

ధర్మదీక్షను విజయవంతం చేయాలి

రాజంపేట(భిక్కనూరు), న్యూస్‌టుడే: సీపీఎస్ రద్దుకోసం అయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలని సంఘం మండలాధ్యక్షుడు పటేల్ అనిల్ కోరారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో నిర్వహించిన సీపీఎస్ ఉద్యోగుల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. అనాలోచితంగా తీసుకొచ్చిన సీపీఎస్ విధానం 1.20లక్షల మంది ఉద్యోగులకు శాపంగా మారిందన్నారు. ఈ నెల 8న గజ్వేల్‌లో తలపెట్టిన ధర్మదీక్షల్లో ప్రతీ సీపీఎస్ ఉద్యోగి పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో విజయవర్ధన్, గిరి, కమలాకర్, ఎల్లయ్య, కిరణ్, స్వామి, శ్యాం, శ్రీను, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

మాచారెడ్డి: పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని గజ్వేల్‌లో ఈ నెల 7న నిర్వహించ తలపెట్టిన అయుత ధర్మ దీక్షను విజయవంతం చేయాలని టీఎస్ సీపీఎస్‌ఈసీయూ మాచారెడ్డి మండల అధ్యక్షుడు ప్రశాంత్ పిలుపునిచ్చారు. మాచారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దీక్ష గోప్రతులను శనివారం విడుదల చేసి మాట్లాడారు. సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగుల జీవితాలకు భద్రత లేకుండా పోతోందని ఆవేదన చెందారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మోహన్, ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


రాజంపేటలో మాట్లాడుతున్న సీపీఎస్ మండలాధ్యక్షుడు అనిల్

EENADU CLASSIFIEDS

AUTOMOTIVE

ఖమ్మం, సత్యం ఇంజనీరింగ్ కంపెనీ నందు ఫ్లైయాష్ బ్రిక్స్ కొరకు పాన్ మిక్సర్, హైడ్రాలిక్ మిషన్స్ మరియు ఇటుకలు కొరకు సంప్ర॥ 9000064433, 9000074433.

VEHICLES FOR SALE

TATA MARCOPOLO 42 Seaters School Buses 2010- 6,25,000/-. 2012- 8,75,000/-. 2013- 9,75,000/-. 2014- 11,00,000/-, 2015- Eicher Skyline 12,50,000/-. 75% Finance. ✆ 95333 31111.

1) Tata Indica CR4eV2 Good Condition, 2014 Model, White Colour, 2) Eicher Jumbo 20.16, Good & Excellent Condition are for Sale. Interest Person Can Send their Offer to prabirbanik@sugunafoods.co.in Ph: 7680901127, 040-30923000

VEHICLES WANTED

లాంగ్ చాచిస్ (32 అడుగుల బాడీ) గల 10 టైర్లు లారీలు కావలెను. ✆ 99669 37369, 93921 21613.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

Distributors Wanted for Patanjali Products. Respond with Valid Drug License to chak.gadde@otify.in ✆ 040-33462433/ 9294005679.

Wanted Distributors: ప్రముఖ కూల్‌డ్రింక్స్ పంపిణీ చేయుటకు పట్టణముల వారీగా/ ఏరియాల వారీగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను.✆ 81257 87353/ 9849777717.

BUSINESS OFFER

Lotusfast Pvt. Ltd. is recruiting Dist. Franchisees to deliver online E-Commerce Products. Interested candidate can contact us. www.lotusfast.store (or) 90300 03900 & Hyd. Region Z.M. Rajesh. 75695 89469.

Free Distribution & Dealership Opportunity to Setup Showroom for High Speed Electric 2 & 3Wheeler Vehicles with Caiman Auto Ltd. Avail. 50% Credit on Stock Limited Offer, ✆ 7799992221, 9515171816

రిసార్ట్స్, రియల్ ఎస్టేట్ & టూరిజం ద్వారా (M/F) ఎవరైన విద్యా వయస్సుతో నిమిత్తం లేకుండా స్వల్ప పెట్టుబడితో రోజువారి ఆదాయం. సం॥ 9676848489/ 9603255581.

సోయా మిల్క్, పన్నీర్ తయారీ ట్రైనింగ్ ఇవ్వబడును మరియు మిషనరీస్ సప్లై చేయబడును. సంప్ర: 73968 71871, 93947 71871. Web: www.hindustansoya.org.

హైదరాబాద్‌లో తక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్ మౌల్డింగ్ & హైడ్రాలిక్ మిషన్లు కలవు. ముడిసరుకు మేమే ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. ✆ 94914 57236, 94918 55236.

STAR HEALTH 1NS, ఒకే ప్రీమియంతో కుటుంబం మొత్తానికి ఆరోగ్యభీమా Cashless Treatment (Agency కొరకు సంప్ర॥) MUTUAL FUNDS కై సంప్ర॥ పురుషోత్తం ✆: 9440090523.

ఆర్మూర్‌లో GST సెంటర్ కొరకు సంప్రదించండి. శేఖర్ ✆: 8801430877, సాయి, ✆: 6281546052.

COMPUTER

Roys Computer & Service for sale, Internet cafe, Subash Nagar, Near SFS High School. ✆: 9550046600.

COMPUTER EDUCATION

ఉచిత కంప్యూటర్ శిక్షణ ఆఫర్ DCA, PGDCA, DTP, DCH, DEO, ట్యాలీ, ఆటోక్యాడ్ SP ఇంగ్లీష్, ఎలక్ట్రీషియన్‌లో శిక్షణ సంప్రదించండి సెల్: 9951405981.

Tally ERP9 లో GST Accounting పై శిక్షణ ఇవ్వబడును. ✆: 8328054140 & 9573452370.

EDUCATION

RMP Doctors Training+ Certificate (Para Medical Course, Delhi) Qul: 10th Pass, Age: 18 to 55Years. ✆ 9603878980/ 8639475709.

అందరికి ఉచితముగా బైబిలు ట్రైనింగ్ ఇవ్వబడును. స్త్రీలకు, పురుషులకు, దంపతులకు. ఉచితముగా సంప్రదించండి. ✆ 98481 20346.

B.P.Ed, B.P.Ed, B.P.Ed, B.P.Ed, B.P.Ed (Direct Exams March 2018) L.B.nagar Hyd/ M.nagar Geetha Acadamy Cell: 8106712628, 9441016103, 9701420421

HOME TUTIONS

Home Tutions for all Classes, Spl. Classes for X Class also Tutions at ST Hostel, Namdevwada, NZB. ✆: 7981211743.

DISTANCE EDUCATION

Exams in March 10th, 10th, ఇంటర్, డిగ్రీ, పీజీ, డిప్లొమా, B.Tech(All), M.Tech, MBA, M.Phill, Ph.d పూర్తి, for details. Cont:- 9959068816, 9494622053, WGL.

FINANCIAL SERVICES

FINANCIAL PLANNER

CIBIL Issue Clearance Is Possible Contact: FCS, 8977800014, 040-40020011. www.fortunecreditservices.com

HOME NEEDS

WATER PURIFIER

R U Drinking Safe Water? Convertur Bore Water & Tap Water into Pure Drinking Water M.R. Aqua. ✆: 7396178836, 9393044663.

INDUSTRY

MACHINERY FOR SALE

BEML-D-355 Dozer Fitter with Automatic Ripper Excellent Condition for Lease/ Sale Contact: 9908691735/ 8309724104.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

శ్రీ గాయత్రిదేవి జ్యోతిష్యాలయం మీరు ఏ పని చేసినా కలిసి రావడం లేదా? నిత్యం సమస్యలతో బాధపడుతున్నారా? ఒక్కసారి సంప్రదించండి. మీ పుట్టిన తేది, హస్త సాముద్రికము, ముఖ లక్షణము చూసి సంపూర్ణ జ్యోతిష్యం తెలుపబడును. స్త్రీ పురుషులు ఎటువంటి గుప్త సమస్యలు ఉన్న వెంటనే పరిష్కరించబడును. NZB. సం॥ ✆ 9652040220.

సాయిదుర్గ జ్యోతిష్యాలయం. ఉచితంగా జ్యోతిష్యం చెప్పబడును. ఒక్క ఫోన్ కాల్ ద్వారా పరిష్కారం చూపబడును. Cont: 8073032626.

REAL ESTATE

FLAT FOR SALE

NZB కొత్తగా కట్టబోయే కలెక్టరేట్ ఆఫీసు దగ్గర D.T.C.P. లే అవుట్ ప్లాట్స్ అమ్మబడును. ఆల్ డెవలప్‌మెంట్స్. తారకరామనగర్. ✆: 9700045965, 9550905509.

రూ.50 వేలకే నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15లక్షలు 18 లక్షలకే మీ సొంతం చేసుకోండి. ✆ 79979 93837, 97005 86161.

NZB **కంఠేశ్వర్‌లో** సుందరం అపార్ట్‌మెంట్స్‌లో 505 ప్లాటు తూర్పు ఫేస్ 865 Sq fts గల ప్లాటు అమ్మకానికి కలదు. లోన్ సౌకర్యం కలదు. ✆: 9440603118.

రూ.15 లక్షలకే 1BHK, 18 లక్షలకే 2BHK ఫ్లాట్స్ రాజధాని అమరావతిలో 50 వేలు చెల్లించి ఫ్లాట్ బుక్ చేసుకోండి. ఈ ఆఫర్ జనవరి 15 వరకే. ✆ 89787 77223, 89788 80223.

HOUSE FOR SALE

Vinayak Nagar G+1 House 144 Sq.Yd Two-Side-Road, Near Vaagdevi Super Market, Hyd Road, Call: 7097965644.

నిజామాబాద్ వీక్లి మార్కెట్‌లోగల 70 గజాల సౌత్‌ఫేజ్ ఇల్లు అమ్మబడును. సంప్రదించండి. Ph: 9440574435, 8096616313.

నిజామాబాద్ జిల్లాలో సీతారాంనగర్ లొకాల్టీలో 100 గజాలలో నిర్మించబడిన G+1 బిల్డింగ్ అమ్మబడును. సంప్ర॥ Cell: 98492 10517.

శామీర్‌పేట దగ్గర HMDA గేటెడ్ కమ్యునిటీలో 2 BHK ఇండిపెండెంట్ ఇండ్ల ధరలు 24 లక్షలు & 30 లక్షలు & ఓపెన్ ప్లాట్లు 80% బ్యాంక్ లోన్‌తో సేల్‌కు కలవు. PMAY, స్కైవే, జీనోమ్ వ్యాలీ, Hyd అశోక్ ✆ 95159 79010.

NZB **ఆర్యనగర్** టెలికం కాలనీలోని గేటెడ్ కమ్యూనిటీ నందు డూప్లెక్స్ ఇల్లు D.No. 8-212 అమ్మబడును. ఆసక్తి గలవారు సంప్రదించగలరు. సంప్ర: 98487 39211, 92931 78120.

NZB కంఠేశ్వర్‌లో ఈస్ట్ ఫేసింగ్ ఇల్లు అమ్మబడును. బోర్ సౌకర్యం కలదు. కేవలం 9,50,000 ✆: 9490680097.

ఆర్మూర్ టీచర్స్ కాలోని, సరస్వతి శిశుమందిర్ దగ్గర G+2 నార్త్‌ఫేస్ ఇల్లు 355 గ॥ (5000 Sq.ft. స్లాప్ + 2 బోర్లు, పుల్‌వాటర్ సౌకర్యం) అమ్మబడును. ✆: 7389321008, 9849108325.

PLOT FOR SALE

MEDCHAL 444, 267 & 240 Sq.Yds Plots With All Developments For Sale With Bank Loans 9866983900, 8712896467.

హైదరాబాద్ హయత్‌నగర్ (మండలం) పెద్దఅంబర్‌పేట, కోహెడ, పసుమాముల జనచైతన్య, తొర్రూర్, మునగనూరులలో ప్లాట్లు అమ్మాలన్నా/ కొనాలన్నా ✆ 9848775981, 9391775981.

హైదరాబాద్ పెద్దఅంబర్‌పేట్, హయత్‌నగర్, కొహెడ, జనచైతన్య, శ్రీమిత్ర, అ॥మెట్, బాటసింగారం, తుర్కయాంజాల్, శంషాబాద్‌లో ప్లాట్లు కొనబడును. ★ రవి 9347454990/ 9849454990.

సుచిత్ర సర్కిల్ దగ్గర GHMC అప్రూవల్ లేఅవుట్ కార్నర్ ప్లాట్స్ కలవు. బ్యాంక్‌లోన్ కలదు. RTO ఆఫీస్ & దండమూడి ఎన్‌క్లేవ్ దగ్గర్లో ✆ 9030491361.

తూప్రాన్ దగ్గర 1000 గజాల ఫాం ప్లాట్లు అమ్మబడును. (ప్లాట్లు అమ్మటానికి బ్రోకర్లు మరియు ఏజెంట్లు కావలెను) Ph: 9542345847.

COMMERCIAL SPACE FOR SALE

శ్రద్ధానందగంజ్ నిజామాబాద్‌లో 400 Sq.Yds (4736 Sq.Ft) కమర్షియల్ బిల్డింగ్ అద్దెకు/ అమ్మబడును. 100% వాస్తు. 60 లక్షలు ఫిక్స్‌డ్. 040 - 65553399/ 64503399.

LEASE / RENT

Commercial Space for Lease/ Rent at Nr. Siddarth School, Puranipet Jagityal 2600 Sft (Cellar), G+3 2850 Sft Each Newly Constructed Buldg ✆ 9440069668/ 9849619623

NZB **వినాయక్** నగర్‌లోని 100 ఫీట్ల రోడ్ అనుకొని IPS స్కూల్ దగ్గర, తుల్జాభవాని రోడ్‌లో 3 మడిగెలు మరియు 1500 Sft. గల ఏరియా, ఆఫీసులకు, గోడౌన్స్, హాస్టల్‌లకు బిల్డింగ్ అద్దె/లీజుకు ఇవ్వబడును. ✆: 8247047188, 9705761705.

TOLET

COMMERCIAL

Rent NZB Rly Stn, Subashnagar Commarcial Space Available for rent Suitable for Hostels/ Banks/ Offices/ Schools. ✆: 8106593439, 9848384605.

APARTMENTS

NZB Duplex House II & III Floor 3BHK in Khaleelwadi Available. No car Parking, Fully Furnished ✆: 8464862345.

JOBS

Looking for Manager Cum Store Incharge for a Company. Contact: 9492749122.

Urgently Req.Highly lExp Trainers & Office lStafffor Satya Technical Institute, Hyderabad 1) Welder 2) Auto CAD 3) Soft Skills 4) Front Office Manager & Tele Callers (F) 5) PR & Business Development Manager. Exp: 5-7 yrs., Salary negotiable. 82477 17684, 91770 95149.

Need M/F with Eng Fluency to Meet Schools to Promote Spoken English Program Salary: 20,000/- PM. ✆ 8919641609.

A Leading MNC (USA ESTD.) is Looking for Marketing Executives (M/F) and Team Leaders (100 Positions) Recruitment All Over AP & Telangana (All Districts) Qly: PG, UG and Sal: 10K - 15K (Fixed Salary + Excellent Incentives) Contact us at: hr@avadoha.com ✆ 9100666352.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం హైదరాబాద్‌లో ముసలివారికి సేవచేయుటకు స్త్రీ/ పు॥ 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం.లు, మంచి జీతం+ భోజనం వసతి ఉచితం. ఏజంట్లు కూడా కావలెను. మంచి కమీషన్ కలదు. ✆ 95151 19570, 98493 26690.

ఆయా, వార్డ్‌బాయ్స్, ANM & GNM లు హైదరాబాద్‌లో గల అభయ ఓల్డేజ్ హోంలో పనిచేయుటకు కావలెను. జీ॥ 8 వేల నుండి. + భోజనం+ వసతి 9391771029/ 9603571029.

ముసలి బామ్మలకు సేవ చేయుటకు ఆయాలు (స్త్రీలు) కావలెను. జీతం: నెలకు 10,000/- + భోజనం+ వసతి. సాయిబాబా వృద్ధాశ్రమం సికింద్రాబాద్- 09. ✆ 9505512220/ 9247593725.

ఇంటి కారు నడుపుటకు అనుభవం కల్గిన డ్రైవర్ కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత వెంటనే సంప్రదించండి. ✆: 9014086764.

షేర్‌ఖాన్ షేర్‌మార్కెట్ బిజినెస్ ప్రమోట్ చేయడానికి P/F Time Executives కావలెను. Salary + Incentives ✆: 7997140057.

కావలెను: శ్రీరామ్ ఫైనాన్స్ నిజామాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ రికవరీ ఎగ్జిక్యూటీవ్స్ కావలెను. వయస్సు:27 సం॥లోపు. అర్హత: ఏదేని డిగ్రీ పాస్. సంప్రదించండి: 8978380027, 9177708321.

NZB **కార్‌డ్రైవర్** కమ్ గుమాస్తా కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. శ్రీ బాలాజీ కార్పొరేషన్. Opp: హనుమాన్ టెంపుల్, గుర్బాబాది రోడ్, దుబ్బ. ✆: 9440690864.

NZB **ప్రముఖ** ఇన్‌స్టిట్యూట్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ విత్ M.S. Office నాలెడ్జ్ & Tally Faculty min 1yr Exp. ✆: 9849074389.

స్కూల్‌లో పనిచేయుటకు ఇద్దరు ఆయాలు & స్కూల్ బస్ నడుపుటకు డ్రైవర్ కావలెను. హాస్టల్ వసతి లేదు. సంప్రదించండి. బ్లూమింగ్‌బడ్స్ హైస్కూల్, నిజామాబాద్ ✆: 08462 - 241265.

నిజామాబాద్ టౌన్ సరస్వతీనగర్‌లో ప్రముఖ హాస్పిటల్‌లో పనిచేయుటకు అనుభవం కల్గిన సిస్టర్స్ కావలెను. సంప్ర: 9849299988, 9849437221.

డ్రైవర్స్, కంప్యూటర్ ఆపరేటర్, M-ఫార్మసి, B-ఫార్మసి, మార్కెటింగ్ పర్సన్స్ కావలెను. వినాయక్‌నగర్, నిజామాబాద్ సం॥: 8686301696.

కనకదుర్గ చిట్స్‌ఫండ్స్ ప్రై॥లి॥ ఆర్మూర్ బ్రాంచ్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ అనుభవం కలిగిన అసిస్టెంట్ బిజినెస్ మేనేజర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం/ కమీషన్స్ ఇవ్వబడును. సంప్ర॥ Cell No: 9100039353.

శ్రీరామ్ చిట్స్ ప్రైలిమిటెడ్ బోధన్ బ్రాంచ్, బోధన్, బాన్సువాడ, బీర్కూర్, పిట్లం, బిచ్కుంద ఏరియాలో పనిచేయుటకు మార్కెటింగ్ & కలెక్షన్ కొరకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర॥ 9849824129.

కాంపౌండర్ కావలెను. ఆర్థోపెడిక్ హాస్పిటల్‌లో పనిచేయుటకు కాంపౌండర్ (నైట్‌డ్యూటీ) కావలెను. సం॥ గురురాఘవేంద్ర ఆర్థో & డెంటల్ కేర్ ప్రగతి హాస్పిటల్ ఎదురుగా, Hyd. Road, NZB, 9441321074.

పనివారు కావలెను. హైదరాబాద్‌లో ఉండి ఇంటి, వంట పని వృద్ధుల సేవ పిల్లల పోషణకు స్త్రీలు కావలెను. ✆ 8019222989/ 040-48555762/ 763.

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడాన్కి, పిల్లలను చూస్కోవడాన్కి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ.✆ 7032025222.

SS గ్రూపులో పనిచేయుటకు హెల్పర్స్, సూపర్‌వైజర్స్, B.Sc కెమిస్ట్రీ & ITI ట్రేడ్స్ కావలెను. జీతం: 13,000 - 17,000 రూం + మీ. సౌకర్యం. ✆ 9553633437/ 9951037941.

కావలెను. NZB కోర్టు దగ్గర ప్రముఖ కంపనీలో మార్కెటింగ్‌లో పనిచేయుటకు Computer అనుభవం ఉన్న Accountant కావలెను. ✆ 9985588811.

సోనా ఐస్‌క్రీమ్ కం॥లో పనిచేయుటకు కామారెడ్డిలో వర్కర్స్ కావలెను. అర్హత 10th - ఇంటర్ (P/F) ఆకర్షణీయమైన వేతనం 23 సం॥ కన్న తక్కువ వాళ్ళు ✆ 9849549415.

కామారెడ్డి Idea షోరూంలో పనిచేయుటకు టెలికాలర్స్ Female & సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ Male లోకల్ వారికి ప్రాధాన్యత కలదు. ✆ 9133666348, 9133666800.

అర్వ గురుకులం బ్రహ్మమట్ విద్యాలయం కామారెడ్డిలో పనిచేయుటకు సంరక్షకుడు కావలెను. ముఖాముఖి 10-01-2018. సం॥ 9618083253.

"Pioneers" **ఫైనాన్షియల్** సర్వీసెస్‌లో పనిచేయుటకు అనుభవం కల్గిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: 10+2. జీ: 8K to 12K ✆ 7095285600 / 9010832600.

కావలెను. నిజామాబాద్ నగరంలోని హోటల్ కపిలలో పనిచేయుటకు కుక్, వెయిటర్స్ మరియు రూమ్ బాయ్స్ కావలెను. అనుభవంగల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తిగలవారు సంప్రదించండి. సెల్ : 9640894590.

న్యూహెల్త్‌కేర్ సంస్థలో పనిచేయుటకు హెల్త్‌కేర్ అసిస్టెంట్స్, నర్సింగ్ పేషంట్‌కేర్ కొరకు (M/F) కావలెను. ఉచిత ట్రైనింగ్ + ఫ్రీ వసతి+ భో+ జీ॥ 8000-16000. 9966310143/ 7799087387

TV2 **తెలంగాణ** ఛానెల్‌లో పనిచేయుటకు తెలంగాణ అన్ని జిల్లాల నుండి రిపోర్టర్స్, జిల్లా ఇంచార్జ్‌లు కావలెను. Ph: 9666167292, 8500591614, 7095009705.

NZB **బస్టాండు** దగ్గర ఆఫీసులో పనిచేయుటకు తెలుగు, హింది తెలిసిన Female Receptionist కావలెను. ✆: 9618616394.

Wanted Sales Executives. Those are having exp in Coconut Oils for Entire District. Ph: 7997083317 jumappansm@gmail.com

Hyd **కోఠిలో** లేడీస్ హాస్టల్‌కై లేడీవార్డెన్, లేడీకుక్, వాచ్‌మెన్ ఫ్యామిలీ కావాలి. ఏజ్: 35 సం॥లోపు, భోజనం+ వసతి సౌకర్యం. ఆసక్తి గలవారు మాత్రమే సంప్రదించండి. ✆ 7702189110.

D **ఫార్మసీ** పూర్తి అయిన అభ్యర్థులు యువతి/యువకులు అనుభవం గలవారు కావలెను. ✆: 8639274452, 7386564500. కామారెడ్డి.

సౌత్‌ఇండియాలో ISI మార్క్ గల NUCON సిమెంట్ ఇటుకలు అమ్మబడును. (మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను) SVS రియల్ ఎస్టేట్స్ ✆: 9441017432.

NZB **మెడికల్** & ల్యాబ్‌లో పనిచేయుటకు M/F కావలెను. Q: DMLT/X, ఆకర్షణీయమైన జీ., ఆసక్తి గలవారు ఈ క్రింది నం॥. డీటేల్స్ వాట్సప్/కాల్స్ చేయగలరు. ✆: 9396469231.

ప్రముఖ MNC కం॥లో పని చేయుటకు NZB జిల్లా మొత్తంలో మార్కెటింగ్ ఎగ్జికూటివ్స్ M/F కావలెను. Q॥ 12+ జీ॥10K. ✆: 9701714219, 9491603741.

కంప్యూటర్ ప్రింటర్, ఇంక్‌జెట్/ లేజర్‌జెట్, క్యాట్రిడ్జ్ & టోనర్స్, రీఫిల్లింగ్ చేయుటకు అనుభవం గల వ్యక్తి పనిచేయుటకు కావలెను. అస్మిత కంప్యూటర్స్, ఖలీల్‌వాడి, నిజామాబాద్. ✆: 9848674600.

Lady Computer Operator with good Communication (English) send resume Email id: makarandenterprises163@gmail.com.

ఖలీల్‌వాడి యందు ప్రముఖ M.D. హాస్పిటల్‌లో పనిచేయుటకు అనుభవం గల సిస్టర్స్, కంపౌండర్స్ & ఆయాలు కావలెను. సంప్రదించండి. ✆: 8686414363.

ఆస్కార్ చిట్స్ ప్రై॥లి॥. ఆర్మూర్ బ్రాంచ్ నందు పనిచేయుటకు అసిస్టెంట్ బిజినెస్ మేనేజర్స్/ఏజెంట్స్/ఆఫీస్‌బాయ్స్ కావలెను. సం॥ 9573832781, 8309606206.

లక్ష్మి నర్సింగ్ హోమ్ నందు పనిచేయుటకు అనుభవము గల లేడి రిసెప్షనిస్టులు సిస్టర్స్ కంపౌండర్స్ కావలెను. సంప్రదించండి. తిరుమల టాకీస్ ప్రక్కన NZB. 9000549084-9640953303.

MARKETING / SALES

Earn Beyond your Imagination by end of this month Marketing skills Required any age Male or Female ✆ 7842409080/ 9581952957/ 9849586500.

సేల్స్ ఏజెంట్స్ కావలెను. ఆధునికంగా మన సంస్కృతిని కాపాడుకుందాం అన్ని శుభకార్యాలకు వేద ఆశీర్వచనాన్ని మీ సందేశంతో పాటు వీడియోద్వారా పంపించండి. FB/ వాట్సాప్‌లో షేర్‌చేసుకోండి. Ph: 9701763388.

FACULTY / TEACHERS

Wanted English Medium Teachers to teach nursery to VIIth class In all subjects English is must. Contact. ✆ 7095646719.

DRIVERS

ఉద్యోగ అవకాశాలు: హైదరాబాద్ నందు ఒక ప్రముఖ Pvt కంపెనీలో పనిచేయుటకు మంచి అనుభవం గల డ్రైవర్స్ & ఆఫీస్‌బాయ్స్ కావలెను. జీతం + ఉచిత భోజన వసతి ఇవ్వబడును. ✆ 9100666350

MEDICAL

Medical Representatives required at Nizambad for Atlanta Biotec 1-2 Years Exp. or Fresh Graduates. Send your Resume to Email: atlantabiotecjobs@gmail.com

TOURS & TRAVELS

శ్రీశారదాంబటూర్స్ అంబర్‌పేట Hyd. 10/2 & 21/3 4 జ్యో॥ +5 ద్యా॥ మ॥ ప్రదేశ గుజ్రాత్, రాజస్థాన్ యాత్ర 5/3 21/3 కాశీ లో (9 ని॥), గయ, అయోధ్య నైమిశరణ్యం అలహాబాద్, భైద్యనాథ్ జ్యో॥, జనకపూర్, నేపాల్, ఖాఠ్మండ్ ముక్తినాథ్ యాత్ర 22/3 & 28/3 పంచారామములు అన్నవరం, భద్రాచలం యాత్ర 10/2 & 22/4 కన్యాకుమారి, రామేశ్వరం యాత్ర 25/4 & 28/4 షిర్డీయాత్ర 5/5 కర్ణాటక 5/5 & 27/5 చార్‌దామ్ యాత్ర. 28/6 అమర్‌నాథ్ యాత్ర రైలు A/C బ+టీ+ టీ+భో+వతో సంప్ర: ఏ. సంతోష్ ✆ 9666388301/ 7981134650.

1/2 & 20/2 గంగా సాగర్ + కామాఖ్యా 6/2 & 6/3 కాశీ 2/3 & 30/3 రామేశ్వరం 19/2 & 10/4 పంచ ద్వారా॥ 20/2 & 6/3 దివ్యదేశ॥ 5/2 & 13/3 కేరళ+శబరి 26/4 & 10/5 చార్‌ధాం. 19/2 రాజస్థాన్. సాయిచరణ్. ✆ 93983 36779.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

To Book your Classified Advertisements Please Call:
9959097634
8008709961



బర్డ్ లైవ్ : రూ.129 కిలో
విత్ స్కిన్: రూ.181
స్కిన్‌లెస్ : రూ.209



ప్రియా ఏషియన్ – ఎంసీఏ
11:10, 2:10, 6:10, 9:10

దర్శన్ – కంట్రీస్
11:10, 2:10, 6:10, 9:10

- న్యూస్‌టుడే, కామారెడ్డి పట్టణం



బంగారం 10 గ్రా (24 క్యారెట్స్)
రూ. 30,250/-
వెండి (కిలో) రూ. 41,000/-

ఎలుగుబంటి దాడిలో ఐదుగురు మహిళలకు గాయాలు

☛ మూడు తండాల్లో బీభత్సం ☛ బాధితుల్లో ఒకరు గర్భిణి

గాంధారి, న్యూస్‌టుడే: మండలంలోని దుర్గం పంచాయతీ పరిధిలోని లొంకతండా, జెమిని తండా, బీర్మల్ తండాల్లో శనివారం ఎలుగుబంటి దాడిలో అయిదుగురు మహిళలు గాయపడ్డారు. బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం... లొంకతండాలోకి వచ్చిన ఎలుగుబంటి ఇంటి వద్ద ఉన్న సంగీతపై దాడి చేసింది. స్థానికులు అప్రమత్తమై తరిమికొట్టడంతో పారిపోయింది. అక్కడి నుంచి జెమిని తండా సమీపంలోని వ్యవసాయ పొలాల్లో పని చేస్తున్న ముగ్గురు మహిళలపై అమాంత మీద పడి గాయపరించింది. ఇందులో జెమిని తండాకు చెందిన శిరీష, సునీత, జ్యోతి(గర్భిణి)లకు కాళ్లు, చేతులకు తీవ్రగాయాలతో రక్తస్రావమైంది. అక్కడి నుంచి పరుగులు పెట్టిన ఎలుగుబంటి బీర్మల్ తండాలో లక్ష్యా అనే మహిళల పై దాడి చేయగా కాలికి గాయమైంది. గాయపడిన వారిని మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గాయాపడిన బాధితులను స్థానిక జడ్పీటీసీ సభ్యుడు తానాజీరావు, కాంగ్రెస్ నాయకుడు తూర్పు రాజు పరామర్శించారు.


చేయి పై గాయమైన శిరీష


తీవ్రంగా గాయపడిన సంగీత


గాయపడిన గర్భిణి జ్యోతి

భయాందోళనల్లో తండా వాసులు

ఎలుగుబంటి వరుసగా తండాల్లో దాడులు చేసి బీభత్సం సృష్టించడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఒకే రోజు మూడుతండాల్లో అయిదుగురు మహిళలపై దాడి చేయడంతో ఆ భయం నుంచి తేరుకోలేకపోతున్నారు. తండాల చుట్టూ అటవీ ప్రాంతం కావడంతో ఏక్షణంలో మళ్లీ దాడి చేస్తుందోనని ప్రజలు వాపోతున్నారు. పంట పొలాల్లో పనిచేసే వారంతా ఎలుగుబంటి దాడి తెలుసుకుని ముందుగానే ఇళ్లలోకి వచ్చేశారు. ప్రస్తుతం అటవీ సిబ్బంది తండా చుట్టూ పరిసరాల్లో ఎలుగుబంటి జాడ కోసం గాలిస్తున్నట్లు ఎఫ్ఆర్‌వో సంజయ్ గౌడ్ తెలిపారు.

ఇద్దరికి తీవ్రగాయాలు

ఎలుబంటిదాడిలో గాయాపడిన మహిళల్లో శిరీష, సునీత, లక్ష్యాలకు ప్రమాదం లేదని వైద్యుడు వీరేందర్ తెలిపారు. మరో ఇద్దరు సంగీత, జ్యోతిలకు తీవ్ర గాయాలయ్యాయి. సంగీతకు పొట్ట భాగంలో తీవ్ర స్థాయిలో గాయం కావడంతో ఎక్స్‌రే తీయించినట్లు పేర్కొన్నారు. జ్యోతి గర్భిణి కావడంతో పాటు, చేతికి తీవ్ర స్థాయిలో గాయమై రక్తస్రావం జరిగింది. ప్రస్తుతం వీరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు.

ఆటో, ట్రాలీ డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

కామారెడ్డి గ్రామీణం,న్యూస్‌టుడే: ఆటో, ట్రాలీ డ్రైవర్స్‌లను ప్రభుత్వం ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సిద్ధిరాములు పేర్కొన్నారు. కేంద్రంలో ధర్నా కార్యక్రమ గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ నెల 8న తలపెట్టిన చలో కామారెడ్డి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆర్డీవో కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ ఉంటుందని, ఆ తర్వాత ధర్నా చేపడతామని పేర్కొన్నారు. రవాణా రంగంలో ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. ఎంఆర్ చట్టం బిల్లును వెనక్కి తీసుకోవాలన్నారు. ప్రమాదంలో మరణించిన ఆటోకార్మికులకు రూ. 10లక్షల పరిహారం చెల్లించాలని కోరారు. ఆటో కార్మికులకు నిరుద్యోగ భృతి రూ.3వేలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నాగులు, ప్రధాన కార్యదర్శి నర్సింలు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


గోడప్రతులను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు, ఆటో, ట్రాలీ డ్రైవర్లు

భవన నిర్మాణరంగ కార్మికుల సమస్యలపై పోరాటం

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: భవన నిర్మాణ రంగ కార్మికుల సమస్యలపై పోరాటం తప్పదని సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుపతి, కార్యదర్శి రాజలింగం పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో జేసీ సత్తయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్మికులకు రెండు పడక గదుల ఇళ్ల పథకంలో సౌకర్యం కల్పించాలన్నారు. కార్మికుల సౌకర్యార్థం రూ. 5 భోజనశాలను ఏర్పాటు చేయాలన్నారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు తనవంతు కృషి చేస్తానని ఎస్పీ పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రతినిధులు రాజు, రమేష్, స్వామి, గణేష్, నారాయణ, మల్లేషం తదితరులు పాల్గొన్నారు.


జేసీ సత్తయ్యకు వినతిపత్రం అందజేస్తున్న ప్రతినిధులు

టీపీటీ ప్రకటన విడుదల చేయాలి

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: టీపీటీ ప్రకటనను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం టీపీటీ కోర్సుపై నిర్లక్ష్యం చేస్తోందన్నారు. కార్యక్రమంలో ప్రతినిధులు నరేష్, సుమన్, సతీష్, గిరి, భాస్కర్, రాకేష్ తదితరులున్నారు.

అంబేడ్కర్ దూరవిద్య ప్రయోగ తరగతుల ప్రారంభం

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: అంబేడ్కర్ దూరవిద్య ప్రయోగ తరగతులు ప్రారంభమయ్యాయని అధ్యయన కేంద్రం సమన్వయకర్త కరుణాకర్‌రావు, కార్యాలయ బాధ్యుడు బాపురావు ఒక ప్రకటనలో తెలిపారు. సైన్సు విద్యార్థులు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ కళాశాలలోని అంబేడ్కర్ దూరవిద్య కేంద్రంలో సంప్రదించాలని కోరారు. తరగతులు అక్కడే జరుగుతాయన్నారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

దోమకొండ, న్యూస్‌టుడే: దోమకొండ పోలీసుస్టేషన్ పరిధిలోని కోనాపూర్‌కు చెందిన చెప్యాల శ్రీనివాస్ (30) అనే యువకుడు విద్యుదాఘాతంతో మృతిచెందాడు. ఎస్సై నరేందర్ కథనం ప్రకారం. .. శంకర్ తన పెద్దనాన్న పాపయ్య వ్యవసాయ పొలంలో విద్యుత్తు సర్వీసు తీగ తెగిపోయింది. ఆ తీగను కలిపే పనిలో ఉండగా విద్యుత్తు సరఫరా జరిగి విద్యుదాఘాతం తగిలింది. చికిత్స నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్సలు పొందుతూ ఆయన మృతిచెందాడు. ఆయనకు భార్య మంజుల, ఇద్దరు కూతుళ్లు నిహారిక(5), వర్షిణి(3), కొడుకు హర్షవర్ధన్ (5నెలలు) ఉన్నారు. భార్య మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.


చెప్యాల శ్రీనివాస్(పాతచిత్రం)

డీటీఎఫ్ కాలమానిని ఆవిష్కరణ

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాకేంద్రంలో శనివారం డీటీఎఫ్ కాలమానిని జేసీ సత్తయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఉత్తమ బోధన చేయాలన్నారు. ప్రణాళికతోనే విజయాలు సాధించవచ్చనే విషయాన్ని విద్యార్థులకు తరచూ గుర్తు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు దేవులా, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, ప్రతినిధులు బాపురావు, సునంద, బాలయ్య, శ్రీవాణి, సాయిలు, నాగరాజు, శ్యాం తదితరులు పాల్గొన్నారు.


జిల్లాకేంద్రంలో డీటీఎఫ్ కాలమానిని విడుదల చేస్తున్న జేసీ సత్తయ్య

సమస్యలు పరిష్కరించాలని వినతి

కామారెడ్డి గ్రామీణం, న్యూస్‌టుడే: సమస్యలు పరిష్కరించాలని డిమాండు చేస్తూ శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం వద్ద తెలంగాణ బీడీ సిగార్ వర్కర్స్ యూనియన్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధిరాములు మాట్లాడుతూ.. బీడీప్యాకర్లు, కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. అర్హులైన బీడీకార్మికులకు రెండు పడక గదుల ఇళ్లు మంజూరు చేయాలన్నారు. ఎలాంటి షరతుల్లేకుండా జీవనభృతి అమలు చేయాలని పేర్కొన్నారు. కనీస వేతం రూ.18 వేలు అందజేయాలన్నారు. కార్మిక చట్టాలను సక్రమంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఆర్డీవో శ్రీను వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ బీడీ సిగార్ వర్కర్స్ యూనియన్ కార్మిక సంఘం ప్రతినిధులు ఎల్లయ్య, శ్రీనివాస్, నాగభూషణం, రాజు, పురుషోత్తం, రమేష్, దుర్గయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


ఆర్డీవో వినతి పత్రం ఇస్తున్న బీడీకార్మిక సంఘం నాయకులు

ఇందూరు నగరేశ్వరాలయం

వందేళ్లు పూర్తి

న్యూస్‌టుడే, నిజామాబాద్ సాంస్కృతికం

శివాలయ గర్భగుడిలో అంతరాలయంగా మరో ఆలయం.. అదే ప్రాంగణంలో వైష్ణవాలయం.. శ్రీకృష్ణ గీతామందిరం.. ఇలాంటి ప్రత్యేక విశేషాలతో కూడిన నగరేశ్వరాలయం.. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో వెలిసి నిరంతరంగా భక్తుల పాలిట కొంగుబంగారంగా..నగరానికే తలమానికంగా నిలుస్తోంది.

ఎక్కడుంది: జిల్లా కేంద్రం బ్రహ్మపురి.. రాణాగల్లీలో

ఎప్పుడు ప్రతిష్ఠాపన: 1915లో నిజామాబాద్ పట్టణంలో ప్రతిష్ఠించారు. ఈ ప్రాంతానికి సమీపంలో పెద్దబజార్ ప్రధాన వ్యాపారకూడలిగా ఉండేది. వివిధ దుకాణాలను ఏర్పాటు చేసుకొని వైశ్యులు ఉండేవారు. వారి ఇంటిదేవునిగా నగరేశ్వరున్ని కొలుస్తారు. 108 గోత్రనామాల వారుంటేనే ఈ ఆలయాన్ని ప్రతిష్ఠించాలని నమ్ముతారు. లేకపోతే సమీప గ్రామం నుంచి అవసరమైన గోత్రనామం ఉన్నవారిని రప్పించి ప్రతిష్ఠించేదాకా ఉంచుతారు.

చరిత్రం

ఆలయంలో అంతరాలయమంటే: మొదట 8 అడుగుల కింద స్వామివారు వెలిసి ఉండడంతో పూజలు చేసేవారు. తర్వాత పట్టణం విస్తరించడం..రోడ్డు పెరగడంతో స్వామివారిని అలాగే ఉంచి పైన మరో శివలింగాన్ని ప్రతిష్ఠించారు. లోపలికి వెళ్లేందుకు మెట్లు ఏర్పాటు చేశారు.

సహకరించినవారు: కొంపల్లి విశ్వనాథ్, గోపాల్ తదితరులు

మరో ప్రత్యేకత: శివాలయంలో శ్రీకృష్ణగీతామందిరం ఉండడం విశేషం. నగరేశ్వరాలయం గోపురం సమీపంలోనే అర్జునునికి భగవద్గీత బోధిస్తున్న శ్రీకృష్ణుని మూర్తి ఉండడం ప్రత్యేకం.

మరి పూజలు: ప్రతి సోమవారం బిల్వపత్రార్చనలు, రుద్రాభిషేకాలు, అన్నపూజలు, మంగళహారతులతో పూజిస్తారు. అలాగే మహాశివరాత్రి, కార్తీక మాసోత్సవాలు, వినాయక ఉత్సవాలను నిర్వహిస్తారు. ప్రతి శనివారం గీతామందిరంలో విష్ణుసహస్రనామ పారాయణాలు చేస్తారు. గీతాజయంతి, కృష్ణాష్టమి వేడుకలను జరుపుతారు.

ఆలయాభివృద్ధిలో: భక్తుల సహకారంతో పాటు ఆలయ సమితి ప్రతినిధులు ముందుకొచ్చి ఆలయంలో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. స్వామివారికి వెండి తొడుగులు, గోడలపై శివతత్వం చిత్రాలతో పాటు ఆలయప్రాంగణంలో గ్రానైట్ ఫ్లోరింగ్ చేయించారు.




నగరేశ్వరాలయం



అంతరాలయంలో నగరేశ్వరుడు



నగరేశ్వరాలయంలో గీతామందిరం

కృతి.. కవితా రచనలో మేటి

రాష్ట్రస్థాయి పోటీల్లో బహుమతులు





తెలుగు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఎస్వీ సత్యనారాయణ చేతులమీదుగా రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి అందుకుంటున్న కాసర్ల కృతి

న్యూస్‌టుడే, సుభాష్‌నగర్

ఇటీవలే జరిగిన ప్రపంచ మహాసభలను పురస్కరించుకొని రాష్ట్రస్థాయి కవితల పోటీల్లో 'తెలంగాణ కోటలు' అనే అంశంపై కాసర్ల కృతి అప్పటికప్పుడే అనుకొని రాసిన కవితాపంక్తులు ఇవి... 50 మందికి పైగా పోటీపడ్డ ఈ పోటీల్లో ఉత్తమంగా నిలిచింది. ప్రథమ బహుమతిని సొంతం చేసుకోవడం విశేషం.. కవిత్వరచనతో పాటు సృజనాత్మక కథారచన, ఉపన్యాస, వ్యాసరచన, వ్యాఖ్యాతగా, క్విజ్, సంగీతం వంటి విభిన్నరంగాల్లో సత్తాచాటుతూ తన ప్రత్యేకతను చాటుకుంది.. ఈ నేపథ్యంలో కృతి కళాప్రతిభపై కథనం..

సీతారాంనగర్‌కాలనీ నుంచి..

ఎక్కడుంటారు: జిల్లా కేంద్రంలోని సీతారాంనగర్ కాలనీకి చెందిన ప్రముఖ కవి, ప్రభుత్వ ఉపాధ్యాయులు డాక్టర్ కాసర్ల నరేశ్‌రావు, రాధాదేవి సంతానం కాసర్ల కృతి. పాఠశాల స్థాయి నుంచే సాహితీకళారంగంలో రాణిస్తోంది.

చదువు: ప్రస్తుతం నగరంలో ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది.

ఎప్పటినుంచి కవితారచన: చిన్నప్పటి నుంచే కవితలు రాసేది. తండ్రి నరేశ్‌తో పాటు కవిసమ్మేళనాలకు, పుస్తకావిష్కరణలకు హాజరుకావడం, ప్రముఖ కవులతో మాట్లాడే అవకాశం లభించింది. దీంతో మొదట్లో చిన్నచిన్న కవితలను రాసేది. తర్వాత కథానిక రచనలు చేయడం జరిగింది. ప్రముఖ సాహితీవేత్తలు దాశరథి, శ్రీశ్రీ, కేశవరెడ్డి తదితరుల రచనలు పఠించే అవకాశం లభించింది. ఇప్పటికీ కవితారచన కొనసాగుతోంది.

ఇంకా: ఉపన్యాసం, వ్యాసరచన, శాస్త్రీయ నృత్యం, వ్యాఖ్యానం, క్విజ్ వంటి అంశాలపై ప్రతిభ కనబర్చుతూ ప్రత్యేకతను చాటుకుంటోంది.

ఐఏఎస్ కావాలనుంది



కాసర్ల కృతి

నా తల్లిదండ్రులు ఇస్తున్న ప్రోత్సాహం ఎప్పటికీ మరిచిపోలేను. తెలుగుభాష, సాహిత్యంపై ఇష్టం కలుగడానికి వీరే కారణం. త్వరలో కవితాసంపుటి తీసుకొస్తా. సృజనాత్మక రంగంలో సత్తాచాటుతా.. భాషా, సాహిత్యంతో పాటు సమాజసేవలో మమేకం అయ్యేందుకు కృషి చేస్తా. ఐఏఎస్ కావాలని ఉంది.

బహుమతులు..అభినందనలు

- 2016లో బాలభవన్ వారు నిర్వహించిన జిల్లాస్థాయి సృజనాత్మక కవిత్వ రచన పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచింది. రాష్ట్ర స్థాయి బాలశ్రీ పురస్కార పోటీలకు ఎంపికయింది.
- 2016లో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా సాహితీ బతుకమ్మ కవితాపఠనంలో ఉత్తమంగా నిలిచి సత్కారం అందుకుంది.
- 2017 డిసెంబరు 1నుంచి 7 వరకు జిల్లాస్థాయి ప్రపంచ తెలుగు మహాసభల వారోత్సవాల సందర్భంగా చేపట్టిన కవిత్వరచన పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి బహుమతిని ఇన్‌ఛార్జి పాలనాధికారి రవీందర్‌రెడ్డి చేతులమీదుగా అందుకుంది. రాష్ట్రస్థాయిలో 31 జిల్లాలకు చెందిన 31 మందితో పోటీపడి ఉత్తమంగా నిలిచింది. ఈ నెల 19న హైదరాబాద్ తెలంగాణ సారస్వత పరిషత్ సమావేశ మందిరంలో తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎస్వీ సత్యనారాయణచే ప్రథమ బహుమతి, రూ.5 వేల నగదు బహుమతిని అందుకోవడం విశేషం.
- 2017 నవంబరు 30న జిల్లాస్థాయిలో ఎన్నికల సంఘం వారి క్విజ్ పోటీల్లో తన సోదరి శృతితో పాటు కలిసి విజేతగా నిలిచింది. రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం ప్రత్యేకం.

జట్టు కట్టారు.. సందేశం వినిపించారు

☛ ఇంజినీరింగ్ విద్యార్థులు ☛ సందేశాత్మక చిత్రాలు తీస్తూ

న్యూస్‌టుడే, ఖలీల్‌వాడి(నిజామాబాద్)

కళా రంగంపై ఉన్న మక్కువతో పట్టు వదలకుండా సందేశాత్మక లఘుచిత్రాలు చిత్రీకరిస్తూ సమాజంలో ఉన్నత విలువలను పెంపొందించడానికి కృషి చేస్తున్నారు జిల్లా కేంద్రానికి చెందిన యువకులు. ఇంజినీరింగ్ చదువుతూ లఘు చిత్రాలు తెరకెక్కిస్తు తమ ప్రతిభను చాటుకుంటున్నారు. చిత్రీకరణలో పెద్దగా శిక్షణ తీసుకోకపోయినా తామేమి తక్కువ కాదంటూ ముందుకు సాగుతున్నారు.

జిల్లా కేంద్రంలోని హౌసింగ్‌బోర్డు, సుభాష్‌నగర్ ప్రాంతానికి చెందిన బెజుగం రాకేష్, పృథ్వీరాజ్, చైతన్య, రాకేష్, సతీష్ చిన్ననాటి మిత్రులు. వీరందరు సినిమా రంగంపై ఉన్న మక్కువతో ఒక జట్టుగా ఏర్పడ్డారు. మొదట్లో హైదరాబాద్ ప్రాంతాల్లో చిత్రీకరిస్తున్న లఘు చిత్రాలను పరిశీలించారు. అక్కడ విడుదలైన కొన్ని చిత్రాలను తిలకించారు. ఎక్కడ ఒక్క రోజు శిక్షణ పొందకున్నా తమకున్న సృజనాత్మక ఆలోచనతో ముందడుగు వేశారు. ఎలాగైనా లఘు చిత్రం తీయాలని గట్టి సంకల్పాన్ని ఏర్పర్చుకున్నారు.



లఘుచిత్రం నిర్మాణంలో సూచనలు అందిస్తున్న డైరెక్టర్ రాకేష్

2014లో మొదటిసారి..

2014లో 'నో పైరటేడ్ ఫిల్మ్స్'ను ప్రారంభించి 'అయామిన్ లవ్' అనే మొదటి లఘు చిత్రాన్ని చిత్రీకరించారు. చిత్రీకరణలో పెద్దగా అనుభవం లేకపోయినా మొదటి ప్రయత్నంలో తీసిన చిత్రం అందరి మన్ననలు, ప్రేక్షకాదరణ పొందింది. మొదట వేసిన అడుగును తిరిగి చూడకుండా తీస్తున్న లఘుచిత్రాలను కొత్తగా తీర్చిదిద్దడానికి ప్రయత్నం చేశారు. ఇప్పటికీ తీస్తూనే ఉన్నారు.

సమష్టి కృషితో ముందుకు..

-లఘు చిత్రం యూనిట్ సభ్యులు

మాలో దాగి ఉన్న సృజనాత్మకతను లఘు చిత్రాలు తీయడం ద్వారా బయటపెట్టగలిగాం. సమాజంలోని ప్రజలు, యువతకు మంచి సందేశాన్ని ఇవ్వాలనే మా తపన. మేము తీసిన చిత్రాలు ప్రశంసలు అందుకున్నారు. మున్ముందు ఉత్తమ చిత్రాలు తీయడానికే ప్రయత్నం చేస్తున్నాం.

తీసిన లఘుచిత్రాలు...

- 2014లో 'అయామిన్ లవ్' అనే మొదటి లఘుచిత్రాన్ని చిత్రీకరించారు. ఈ సినిమాలోని రెండు పాటలు జిల్లా వ్యాప్తంగా ఆదరణ పొందాయి.
- 2015లో ప్రేమను వ్యక్తపర్చడానికి కొత్తగా 'నేను నా ప్రేమ' అనే ప్రేమకథ చిత్రాన్ని తీశారు.
- 2015లో సమాజంలో అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఆకతాయిల ఆగడాలపై 'ఆమె' అనే లఘు చిత్రం తెర కెక్కించారు. ఈ చిత్రం లఘు చిత్రాల పోటీల్లో ముందు స్థానంలో చిలిచింది.
- 2016లో 'సర్దార్ సంపు' అనే హాస్య భరిత చిత్రాన్ని చిత్రీకరించారు. దీని తరువాత 'ప్రేమ ప్రయాణం' అనే సందేశాత్మక ప్రేమ కథను తీశారు.
- 2017లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'మేరా భారత్ మహాన్' అనే లఘు చిత్రం చిత్రీకరించారు.



ప్రముఖ నిర్మాత దిల్‌రాజ్‌చే అభినందనలు పొందుతున్న లఘు చిత్రం సభ్యులు



నవతరానికి నాగేటిసాళ్ల పాఠం

☛ వ్యవసాయాను'బంధం' బలోపేతం ☛ ఉపాధిపై పట్టు పెంచుకునేందుకు ఊతం

న్యూస్‌టుడే, ఇందూరు

గ్రామీణ యువ రైతుకు ఉపాధి నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు కేంద్రం ముందుకొచ్చింది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్ (మేనేజ్) అనే సంస్థ ద్వారా యువ రైతులను చైతన్యం చేసేందుకు సన్నద్ధమైంది. రైతు శిక్షణ కేంద్రం, ఆత్మ, కృషి విజ్ఞాన కేంద్రం సంయుక్తంగా వ్యవసాయ యూనివర్సిటీ ద్వారా అవగాహన తరగతులు నిర్వహించతలపెట్టారు. ఇందుకు సంబంధించి విధివిధానాలను విడుదల చేసింది.

శిక్షణ ఇలా..

18 ఏళ్లు నిండి కనీసం 5వ తరగతి చదివిన రైతులు దరఖాస్తు చేసుకోవచ్చు. గతంలో శిక్షణ పొందనివారే ఇందుకు అర్హులు. వారికి వారం రోజుల శిక్షణ ఇస్తారు. ఇలా ఏడాదికి నాలుగు సమావేశాలు నిర్వహిస్తారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా శిక్షణ ఉంటుంది. ఏఏ రంగాల వారికి ఎందులో ఆసక్తి ఉంటుందో గుర్తిస్తారు. తాము పండించే వ్యవసాయోత్పత్తులను అలాగే విక్రయించకుండా ప్రాసెసింగ్ చేసి, లేదంటే చిన్న పరిశ్రమ పెట్టి గిట్టుబాటు ఆదాయం ఆర్జించేలా అధికారులు అవగాహన కల్పిస్తారు. ఆసక్తి గల వారు స్థానిక డివిజనల్ వ్యవసాయాధికారిని లేదంటే 'ఆత్మ' కార్యాలయంలో ప్రాజెక్టు డైరెక్టర్‌ను సంప్రదించాలి.

ఈ రంగాల్లో ఉపాధి నైపుణ్యం..

వ్యవసాయం

- యాంత్రీకరణ ద్వారా ఆధునిక వ్యవసాయ పద్ధతులను తెలుసుకోవడం.
- భూసార సంరక్షణ గురించి అవగహన పెంపొందించుకొని ఏఏ రకాల నేలల్లో ఏఏ పంటలేస్తే ఫలితముంటుందనేది అవగాహన పొందడం.
- సేంద్రియ వ్యవసాయ విధానం వల్ల పెట్టుబడులను తగ్గించుకుంటూ, రసాయనిక ఎరువులకు దూరంగా ఉండడం.
- విత్తనోత్పత్తి ద్వారా తాము పండించిన పంటను తిరిగి అమ్ముకునే విధానం.
- వ్యవసాయ యంత్రాల నిర్వహణ, పరికరాల మరమ్మతులో శిక్షణ
- వ్యవసాయోత్పత్తులను కాలానుగుణంగా అమ్ముకునేందుకు అవసరమైన నిల్వ పద్ధతులు. గోదాముల నిర్వహణ.
- ఆహార ధాన్యాలను శుద్ధి (గ్రేడింగ్) చేసి విక్రయించడం వల్ల కలిగే ప్రయోజనాలు.
- సమీకృత సస్యరక్షణ చర్యలు
- బయో, జీవనియంత్రణ పర్యవేక్షణ
- బయో ఫెస్టిసైడ్స్ తయారీ, విక్రయం.


ఉద్యానవనం

- కాలానికనుగుణంగా పూల సాగు, మార్కెట్ విధానం
- పుట్టగొడుగుల ఉత్పత్తి
- తేనెటీగల పెంపకం
- బిందు, తుంపర్ల సేద్యంతో తక్కువ నీటితో పంటల సాగు
- పండ్లు, కూరగాయల ఉత్పత్తి, శుద్ధితో మార్కెటింగ్‌లో మెలకువలు
- ఆర్గానిక్ పద్ధతుల్లో ఉద్యానపంటల సాగు
- నర్సరీల (పూలు, పండ్ల మొక్కల పెంపకం) నిర్వహణ
- ఎత్తు-పల్లాల భూముల్లో గడ్డి పెంచడం
- శీతల గిడ్డంగుల నిర్మాణం, నిర్వహణ

పాడి, పశుసంవర్ధకశాఖ

- డైయిరీ నిర్వహణ
- పాల పొడి తయారీ, పాలతో తయారయ్యే ఉత్పత్తులు
- సంకరజాతి పశుసంపద వృద్ధి
- గొర్రెలు, బర్రెల సంతతి, ఆదాయ వనరుల అవకాశాలు
- చేపల పెంపకం, విత్తనోత్పత్తి, మార్కెటింగ్ పద్ధతులు


ఆసక్తి ఉన్న వారు అందిపుచ్చుకోవచ్చు



-గోవింద్, జిల్లా 'ఆత్మ' ప్రాజెక్టు డైరెక్టర్

వ్యవసాయంపై ఆసక్తి ఉండి దానిని వ్యాపారంగా మలుచుకునేందుకు ఆసక్తి ఉన్న యువరైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలి. వ్యవసాయానుబంధ రంగాల్లో ప్రావీణ్యం పొందాలనుకునేవారికి ఇది ఎంతో దోహదపడుతుంది. ఒక్కో బ్యాచ్‌లో 15 మంది రైతులకు 7 రోజుల పాటు శిక్షణ ఉంటుంది. వివరాలకు వ్యవసాయశాఖ ఏడీఏలను, లేదంటే 'ఆత్మ' కార్యాలయంలో సంప్రదించాలి.





చదువుతో పాటు జీవితంలో ఆటలు ముఖ్యమే.. శారీరకంగా, ఆరోగ్యపరంగా ఎలాంటి ఇబ్బందులుండవు.. అంతేకాదు క్రీడల్లో రాణిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వస్తుంది. దీనికి ఉదాహరణే నిఖత్ జరీన్. యెండల సౌందర్యలు. బాక్సింగ్‌లో నిఖత్ అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించి జిల్లా ఖ్యాతిని ప్రపంచమంతా చాటారు.. హాకీలో సౌందర్య ఒలింపిక్స్‌లో ప్రాతినిధ్యం వహించి దేశానికే గర్వకారణంగా నిలిచారు. వీరి విజయం వెనుక తల్లిదండ్రుల పాత్ర ఎంతో ఉంది. ఈ మధ్యకాలంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆసక్తి ఉన్న క్రీడల్లో శిక్షణ ఇప్పిస్తూ అనుక్షణం వారిని వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్నారు.



ఆటలాడిస్తున్నారు!

సమయం వెచ్చిస్తున్న తల్లిదండ్రులు

న్యూస్‌టుడే, వినాయక్‌నగర్

జిల్లా కేంద్రంలో అన్ని క్రీడలకు సంబంధించిన శిక్షణ ఇస్తారు. రెండేళ్ల క్రితం 300 మంది వరకు ఉంటే నేడు 600 మంది విద్యార్థులు తమకు నచ్చిన క్రీడల్లో శిక్షణ పొందుతున్నారు. వీరిలో నాలుగేళ్ల వయసు నుంచి పదేళ్లలోపు ఉన్న పిల్లలను మైదానానికి తల్లిదండ్రులు తీసుకొస్తున్నారు. వీరిని వివిధ క్రీడల్లో ప్రోత్సహించడానికే తల్లిదండ్రులు తమ సమయాన్ని వెచ్చిస్తున్నారు. రోజూ ఉదయం, సాయంత్రం శిక్షణకు తీసుకొస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు.

కరాటేతో ఏకాగ్రత



-స్వాతి, నాందేవ్‌వాడ

మా అమ్మాయి పేరు అభినయ. మానసికంగా ఎదుగుదల తక్కువగా ఉండేది. తన వయస్సుకు తగ్గట్టుగా ప్రవర్తించేది కాదు. చాలా ఆసుపత్రుల్లో చూపించాం. తేడా కనిపించలేదు. నేను ఎప్పుడైతే కరాటే తరగతులకు పంపుతున్నానో అప్పుడి నుంచి మా కూతురిలో చాలా మార్పు వచ్చింది. 10 నెలల నుంచి శిక్షణ ఇప్పిస్తున్నాను. కరాటేతో ఏకగ్రాత పెరిగింది. ప్రతి రోజు ఉదయం 6 గంటలకు తప్పనిసరిగా డీఎస్ఏ మైదానానికి తీసుకొస్తాను. శిక్షణ అయ్యే వరకు ఉండి తీసుకెళ్తాను.

ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉంటుంది



-షేక్ మహ్మద్, ఆర్యనగర్

నా కూతురు షరన్ షేక్‌కు ఆరు నెలల నుంచి ఉషూలో శిక్షణ ఇప్పిస్తున్నాను. ప్రతి రోజు ఉదయం 6:30 గంటలకే శిక్షణకు తీసుకొస్తున్నాను. చురుగ్గా పాల్గొంటుంది. శిక్షణ ఇప్పించినప్పటి నుంచి చాలా ఉత్సాహంగా, ఆరోగ్యంగా ఉంటోంది. క్రీడలతో విద్యార్థులు ఆరోగ్యంగా ఉండటమే కాకుండా చురుకుదనం పెరుగుతుంది.

చదువుతో పాటు క్రీడలూ ముఖ్యమే



-సాయిబాబా, రాజరాజేంద్ర చౌరస్తా

మా అబ్బాయి చరణ్‌కు ఆరేళ్లు. చిన్నతనం నుంచే చాలా చురుకు. చదువులో రాణిస్తాడు. తనకున్న ఇష్టాన్ని కాదనలేక కరాటేలో శిక్షణ ఇప్పిస్తున్నాను. ఉదయం 6 గంటలకు శిక్షణకు తీసుకొస్తున్నా. ఉదయాన్నే నిద్ర లేచి మైదానానికి రావడానికి చాలా ఇష్టపడతాడు. క్రీడల్లో రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించి ఉన్నతస్థాయికి చేరుతాడని నా నమ్మకం.

ఈత అంటే ఇష్టం



-సీహెచ్ అనురాధ

మా కూతురు అక్షరకు ఈత అంటే చాలా ఇష్టం. తనను భవిష్యత్తులో క్రీడాకారిణిగా చూడాలనే కోరికతో శిక్షణ ఇప్పిస్తున్నాను. తాను కూడా ఈతలో మంచి ప్రతిభను కనబరుస్తోంది. ఇది వరకే జిల్లా, రాష్ట్ర స్థాయిలోనూ పోటీల్లో పాల్గొని పతకాలు సాధించింది. తనలో ఉన్న శ్రద్ధను గుర్తించి ఈతతో పాటు, స్కేటింగ్, కూచిపుడి నృత్యంలో శిక్షణ ఇప్పిస్తున్నాను.

కోచ్‌గా.. తండ్రిగా..



-రాజేశ్వర్, శివాజీనగర్

నాకు ఇద్దరు కొడుకులు మల్లికార్జున్, రాహుల్. వారిని రోజు ఉదయం 6 గంటలకు డీఎస్‌ఏ మైదానానికి తీసుకొస్తాను. వారికి క్రికెట్ అంటే చాలా ఇష్టం కాబట్టే ఆ క్రీడలో శిక్షణ ఇస్తాను. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌పై శిక్షణ ఇస్తుంటాను. అంతేకాదు మైదానంలో ఇతర క్రీడల్లో శిక్షణ పొందుతున్న వారిని చూపిస్తాను.

స్కేటింగ్‌లో చురుగ్గా



-సృజన, వినాయక్‌నగర్

మా కూతురు చక్రకు నాలుగేళ్లు. స్కేటింగ్ నేర్చుకుంటోంది. 5 నెలల నుంచి శిక్షణ పొందుతోంది. చలిలోను శిక్షణకు వెళ్దామని మారం చేస్తోంది. తన ఉత్సాహాన్ని ఎన్నడు కాదనలేదు. క్రీడల్లో శిక్షణ ఇప్పిస్తే వారి భవిష్యత్తుకు బంగారు బాట వేసినట్లు అవుతుంది. చక్ర శిక్షణ పొందుతుంటే నా దృష్టంతా ఆమెపైనే ఉంటుంది. భవిష్యత్తులో ఉన్నతస్థాయికి చేరుకుంటుందనే నమ్మకం ఉంది.




'సబ్ కలెక్టర్‌గా బోధన్‌లో పనిచేయాల్సి రావడం అదృష్టంగా భావిస్తున్నా. విద్య, వైద్య రంగాలే నా మొదటి ప్రాధాన్యం. ప్రభుత్వ ప్రాధమ్యాలను అమలు చేస్తూనే ఈ రెండింటిపై దృష్టి సారిస్తాను.'

– విధుల్లో చేరిన మొదటి రోజు కొత్త సబ్ కలెక్టర్ అనురాగ్ జయంతి చేసిన వ్యాఖ్య

సమయపాలనే లేదు

బోధన్ ఏరియా ఆస్పత్రిలో కొద్ది నెలల బయోమెట్రిక్ హాజరు తీరును పరిశీలిస్తే సమయపాలన ఎలా పాటిస్తున్నారో తెలుస్తోంది. గతంలో సబ్ కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనిఖీల సందర్భంగా తొమ్మిది గంటలకు రావాల్సిన వైద్యులు 10:30 వరకు రాకపోవడం గుర్తించి మందలించారు. అయినా మార్పు రాలేదు. కింది స్థాయి సిబ్బందిదీ అదే పరిస్థితి. ఇక పీహెచ్‌సీల్లోనూ సమయపాలన పాటించడంలేదు. వైద్యులు అందుబాటులో ఉండటం లేదనే ఫిర్యాదు తరచూ వినిపిస్తోంది. నిర్దేశిత సమయానికి సిబ్బంది వచ్చేలా చేస్తే ప్రజలకు నాణ్యమైన సేవ లందుతాయి. సమయపాలన.. సమన్వయంతో పనిచేసేలా చేయడమే ప్రస్తుతం వైద్య ఆరోగ్యశాఖకు కొత్త సబ్ కలెక్టర్ చేయాల్సిన చికిత్స.



– బోధన్ పట్టణం, న్యూస్‌టుడే

డివిజన్: బోధన్
జనాభా: 4,07,629
పీహెచ్‌సీలు: 6
24 గంటల పీహెచ్‌సీలు: 1 (రెంజల్)
యూపీహెచ్‌సీలు: 2
సీహెచ్‌సీలు: 2
సబ్ సెంటర్లు: 61

సమయపాలన... సమన్వయం

వాస్తవానికి డివిజన్ పరిధిలో విభిన్నమైన జీవనశైలి ఉంటుంది. డివిజన్ ప్రజలకు ప్రభుత్వ వైద్యమే ఆధారం. జిల్లా 700 పడకల బోధనాస్పత్రిలో 1200 ఓపీ ఉంటే.. 100 పడకల సామర్థ్యంతో అరకొర వైద్య నిపుణులుండే ఏరియా ఆస్పత్రిలో 600 వరకు ఓపీ నమోదవుతుందంటే ఇక్కడి పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. పీహెచ్‌సీల్లోనూ 60కి పైగానే ఓపీ నమోదవుతోంది. ఒంటి నొప్పులు మొదలు ప్రాణాంతక వ్యాధులకు సైతం ప్రజలు మొదట సర్కారు ఆస్పత్రుల గడప తొక్కడానికే తొలి ప్రాధాన్యం ఇస్తారు. అక్కడి పరిస్థితి బట్టి సమీప ఆర్‌ఎంపీలపై ఆధారపడుతుంటారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో అటు ఆరోగ్యం, ఇటు ప్రసవ సేవల్లో నాణ్యత పెంచడానికి వివిధ శాఖల మధ్య మరింత సమన్వయం తీసుకురావాల్సిన అవసరముంది. ఈ నేపథ్యంలో డివిజన్‌లోని ఆరోగ్య పరిస్థితిపై కథనం.

70 శాతం సర్కారీ ప్రసవాలు

కోతల ప్రసవాల్లో తెలంగాణ మొదటి స్థానంలో నిలవడంతో ఈ విధానాన్ని మార్చాలని సర్కారు యోచించింది. ప్రైవేటుతోనే ఈ సమస్య ఉత్పన్నమవుతోందని సర్కారు ఆస్పత్రుల్లో ప్రసవాలతో చెక్ పెట్టాలని కేసీఆర్ కిట్ పథకాన్ని ప్రవేశపెట్టింది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాలు జరిగేలా చేపట్టిన పథకం డివిజన్‌లో మెరుగైన ఫలితమే సాధిస్తోంది. ఐసీడీఎస్, వైద్య ఆరోగ్యశాఖ, వైద్య విధాన పరిషత్ ఆస్పత్రి మధ్య సమన్వయం సాధిస్తే మరింత ఫలితం మెరుగుపరచుకోవచ్చు.

▲ అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య ఉపకేంద్రాల్లో గర్భిణుల పేర్లు నమోదు చేస్తున్నారు. వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలిస్తూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందించే ఆరోగ్యలక్ష్మి ఆహారాన్ని తీసుకునేలా చర్యలు తీసుకోవాలి.

▲ గర్భిణుల ఆరోగ్య పరీక్షలకు వైద్య నిపుణుల కొరత ఉంది. ముఖ్యంగా రేడియాలజిస్టు లేక స్కానింగ్ సేవలు అందడంలేదు. ప్రభుత్వం ఎంబీబీఎస్ వైద్యులకు శిక్షణ ఇవ్వాలని యోచన కార్యరూపం దాల్చేవరకు స్థానికంగా ఏరియా ఆస్పత్రిలోని స్కానింగ్ పరికరాన్ని పొరుగు సేవల్లో వినియోగించే ప్రణాళిక చేసుకోవాల్సి ఉంది.

▲ ఏరియా ఆస్పత్రిలో ప్రస్తుతం 150లోపే ప్రసవాలవుతున్నాయి. ఈ సంఖ్య పెంచడానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రయత్నిస్తున్నా ఫలితం రావడంలేదు. అయితే ఇక్కడ ఇప్పటికే రూ.లక్షతో ఒకరు, రూ.80 వేల వేతనంతో ఇద్దరు స్త్రీ వైద్య నిపుణులున్నారు. పని విభజనతో వీరి సేవలను వినియోగించుకుంటే మధ్యాహ్నం తరువాత స్త్రీ వైద్య నిపుణుల సేవలందడంలేదనే ఏరియా ఆస్పత్రిపై ఉన్న అపవాదు దూరమవుతోంది. అందుకు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరముంది.


బోధన్ ఏరియా ఆస్పత్రిలో వైద్యుల కోసం రోగుల నిరీక్షణ (దాచిన చిత్రం)

▲ ప్రసవం చేయడానికి పీహెచ్‌సీల్లో సిబ్బంది ఒకింత భయాందోళనలకు గురవుతున్నారు. కారణం వైద్యులు, వైద్య నిపుణులు సరిపడా లేకపోవడమే. ఈ నేపథ్యంలో పొరుగు సేవల ద్వారా స్త్రీ వైద్య నిపుణులు, మత్తు మందు వైద్యులతో సిజేరియన్ చేయడానికి వర్ని పీహెచ్‌సీలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఇది ఈ నెల చివరి నాటికి అందుబాటులోకి రావచ్చు. ఒక్కసారి పనులు పరిశీలించి వేగం పెంచి నిర్దేశిత కాలవ్యవధిలో పనులు పూర్తయ్యే ఆస్కారముంది.

▲ ఏరియా ఆస్పత్రిలో వైద్య పర్యవేక్షణ లోపంతో పిల్లల వైద్యానికి అవరోధం ఉండేది. తాజాగా అవరోధాలు తొలగిపోయిన నేపథ్యంలో నవజాత శిశువుల సేవలను అందుబాటులోకి తీసుకురావల్సి ఉంది.

▲ మత్తుమందు వైద్యుల సేవలను సమన్వయంతో వినియోగించుకోవల్సిన అవసరముంది.

▲ ముందుగానే గుర్తించే ప్రసవ తేదీల ఆధారంగా కేసులను ఆస్పత్రులకు తరలించడంతో బోధన్ నుంచి జిల్లా ఆస్పత్రికి రెఫర్ అయ్యే కేసులు ఇక్కడే నమోదైతే సంఖ్య పెరిగే ఆస్కారముంటుంది.

ఏప్రిల్ నుంచి నవంబరు వరకు ప్రసూతి గణాంకాలు

● డివిజన్‌లో నమోదైన గర్భిణులు: 5432
● జరిగిన మొత్తం ప్రసవాలు: 4714
● ప్రభుత్వ ఆస్పత్రుల్లో : 3249 (70 శాతం)

సాంకేతిక అభివృద్ధిలో పరిశోధనలు కీలకం

– దక్షిణాఫ్రికా శాస్త్రవేత్త జొన్నలగడ్డం శ్రీకాంత్

తెవివి క్యాంపస్(డిచ్‌పల్లి), న్యూస్‌టుడే: ప్రపంచ శాస్త్రసాంకేతిక రంగ అభివృద్ధిలో రసాయనశాస్త్ర పరిశోధనలు కీలకంగా నిలుస్తాయని దక్షిణాఫ్రికా యూనివర్సిటీ ఆఫ్ క్వాజులూనాటాల్ శాస్త్రవేత్త జొన్నలగడ్డం శ్రీకాంత్ అన్నారు. తెలంగాణ విశ్వవిద్యాలయంలో శనివారం ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ విభాగం రసాయనశాస్త్ర పరిశోధనలపై ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీకాంత్ అవగాహన కల్పించారు. రసాయనశాస్త్రం అభ్యాసం చేసిన విద్యార్థులకు పరిశోధనా, ఉద్యోగ రంగంలో అత్యున్నత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఉత్తమ ప్రమాణాలతో తమ పరిశోధనలను వెలువరించాలని సూచించారు. ముఖ్యంగా రసాయనశాస్త్ర పరిశోధనలకు గ్రామీణ వాతావరణం అనుకూలంగా ఉంటుందని వివరించారు. పరిశోధనలకు అనువైన భౌగోళిక పరిస్థితులు తెవివి పరిసర ప్రదేశాల్లో ఉన్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి వాసం చంద్రశేఖర్, ప్రిన్సిపల్ శిరీష, అధ్యాపకులు సత్యనారాయణ, పరిశోధకులు తదితరులు ఉన్నారు.

జాతీయ యువజనోత్సవానికి తెవివి వలంటీర్లు

తెవివి క్యాంపస్(డిచ్‌పల్లి): ఈ నెల 12 నుంచి 16 వరకు ఢిల్లీ నోయిడా ప్రాంతంలో జరిగే జాతీయ యువజన ఉత్సవానికి తెవివి నుంచి నలుగురు ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు ఎంపికైనట్లు సమన్వయకర్త ప్రవీణాబాయి తెలిపారు. విశ్వవిద్యాలయం పరిధిలోని 103 ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ల నుంచి ప్రతిభకనబర్చిన వలంటీర్లు సాయిలు, అజారుద్దీన్(తెవివి), యోగేష్(గిరిరాజ్ కళాశాల నిజామాబాద్), పవన్(ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆర్మూర్) ఎంపికయ్యారన్నారు. వీరిని రిజిస్ట్రార్ ఆచార్య శివశంకర్ అభినందించారు. వీరు జాతీయ యువజన ఉత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటారని ప్రవీణాబాయి పేర్కొన్నారు.



ఆర్థికశాస్త్రంలో డాక్టరేట్

తెవివి క్యాంపస్(డిచ్‌పల్లి): తెవివిలోని ఆర్థికశాస్త్ర విభాగంలో మరో పీహెచ్‌డీ ప్రదానం చేశారు. డా.రవీందర్‌రెడ్డి మార్గనిర్దేశంలో దేవా శ్రీనివాస్ 'ప్రధానమంత్రి ఉద్యోగ కల్పన పథకం- అమలు'పై పరిశోధన చేసినందుకు శనివారం ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో బహిరంగ మౌఖిక పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు కాకతీయ యూనివర్సిటీ ఆర్థికశాస్త్ర ఆచార్యురాలు మనూజాదేవి ఎక్స్‌టర్నల్‌గా హాజరయ్యారు. ప్రధానమంత్రి ఉద్యోగ కల్పన పథకంలో యూనిట్ల పనితీరు, రుణాల పొందడం, రాయితీపై యంత్రాల కొనుగోలు చేయడం, రుణాల చెల్లింపు, పథకాల అమల్లో కలిగే సమస్యలు-పరిష్కరించే దిశలో తన పరిశోధన సాగిందని శ్రీనివాస్ వివరించారు. డాక్టరేట్ సాధించిన శ్రీనివాస్‌ను ఉపకులపతి సాంబయ్య, రిజిస్ట్రార్ శివశంకర్ అభినందించారు. ఈ మౌఖిక పరీక్షలో పరీక్షల నియంత్రణాధికారి యాదగిరి, ఆర్థికశాస్త్ర విభాగం అధ్యాపకులు జాన్సన్, స్వప్న, వెంకటేశ్వర్లు, సంపత్, శ్రీనివాస్, దత్తహరి తదితరులు ఉన్నారు.

సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీతకు సన్మానం

తెవివి క్యాంపస్(డిచ్‌పల్లి): సావిత్రిబాయి పూలే జాతీయ అవార్డు పొందిన కాకతీయ యూనివర్సిటీ ఆచార్యురాలు మనూజాదేవి శనివారం తెవివికి వచ్చారు. ఆమెను రిజిస్ట్రార్ శివశంకర్ శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ అవార్డుతో తన అధ్యాపక వృత్తిలో, పరిశోధనల్లో మహిళా సంక్షేమం, అభ్యుదయం దిశగా కృషి చేయడానికి ఇంకా ఎక్కువ బాధ్యత పెరిగిందని మనూజాదేవి పేర్కొన్నారు.

20 నుంచి ఇంటిగ్రేటెడ్ పరీక్షలు

తెవివి క్యాంపస్(డిచ్‌పల్లి): తెవివి పరిధిలోని ఇంటిగ్రేటెడ్ ఐఎంబీఏ, అప్లయిడ్ ఎకనామిక్స్, ఫార్మా స్యూటికల్ కెమిస్ట్రీ విభాగాల మొదటి సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 20వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని పరీక్షల నియంత్రణాధికారి యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18 నుంచి జరగాల్సిన ఈ పరీక్షలు 20 తేదీ నుంచి ప్రారంభమవుతాయని, పూర్తి వివరాలకు యూనివర్సిటీ వెబ్‌సైట్‌ను చూడాలని ఆయన సూచించారు.

వర్సిటీ ఏబీవీపీ నూతన కమిటీ ఎన్నిక

తెవివి క్యాంపస్(డిచ్‌పల్లి): ఏబీవీపీ వర్సిటీ నూతన అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకున్నట్లు రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు రమణ తెలిపారు. అధ్యక్షుడిగా సూర్యవంశీ, ప్రధాన కార్యదర్శిగా టి.నరేశ్‌లను ఎన్నుకున్నామన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తామని నూతన అధ్యక్ష, కార్యదర్శులు అన్నారు.


కార్యక్రమంలో ప్రసంగిస్తున్న శాస్త్రవేత్త జొన్నలగడ్డం శ్రీకాంత్


వలంటీర్లను అభినందిస్తున్న రిజిస్ట్రార్ శివశంకర్

8న జాతీయ యువజన దినోత్సవ పోటీలు

నిజామాబాద్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: జాతీయ యువజన దినోత్సవం జనవరి 12వ తేదీని పురస్కరించుకుని రామకృష్ణ సేవాసమితి, వివేకానంద యువవిభాగ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో యువతీ యువకులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహిస్తున్నట్లు యువ విభాగ్ సమన్వయకర్త జాదవ్ వసంత్‌పాటిల్ తెలిపారు. మొదటిరౌండ్‌లో 'యువత లేవడం... మీ శక్తిని తెలుసుకోండి!' అనే అంశంపై పోటీలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో 812 మంది యువతీ యువకులు పాల్గొనడం జరిగిందన్నారు. ఎంపికైన వారికి రెండో రౌండ్‌లో జనవరి 8వ తేదీన జిల్లా కేంద్రంలోని ద్వారకనగర్‌లోని సేవాసమితి భవనంలో వక్తృత్వ పోటీ ఉంటుందన్నారు. ఎంపికైన వారికి ఎస్‌ఎంఎస్ పంపడం జరుగుతుందన్నారు. జిల్లాస్థాయి విజేతలకు రూ.5000, రూ.3000, రూ.2000 వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు చరవాణి సంఖ్య 8688561175, స్థిరచరవాణి సంఖ్య 08462-252259ను సంప్రదించాలన్నారు.

పల్లె వృత్తులకు ప్రాణం పోసి వలసల నివారణే లక్ష్యంగా ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా గొల్ల, కుర్మ కుటుంబాలకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రాయితీ గొర్రెల పంపిణీ చేపట్టింది. ఆరునెలల వ్యవధిలోనే ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పంపిణీ చేసిన వాటికి పిల్లలు జన్మించాయి. దీంతో ఈ పథకం ద్వారా జీవాలు దక్కించుకున్న లబ్ధిదారులు ఆర్థిక ప్రగతిని సాధిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాయితీ గొర్రెల పంపిణీ పథకం కింద లబ్ధిపొందిన వారితో 'న్యూస్‌టుడే' మాట్లాడింది.

పల్లెవృత్తికి జీవం!



గొర్రెల పంపిణీ తీరుతెన్నులు

జిల్లాలోని గొల్ల, కుర్మ సభ్యుల సంఖ్య : 18,026

ఇప్పటి వరకు పంపిణీ చేసిన యూనిట్లు : 6717

పంపిణీ చేసిన గొర్రెలు : 1,61,005

పుట్టిన పిల్లల సంఖ్య : 29,872

◆ ఫలితమిస్తున్న గొర్రెల పంపిణీ పథకం

న్యూస్‌టుడే, సదాశివనగర్

మన రాష్ట్రంలో మాంసం ఉత్పత్తులను పెంచడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ రాయితీ గొర్రెల పంపిణీ పథకానికి రూపకల్పన చేశారు. గొల్ల, కుర్మలకు వీటిని పంపిణీ చేస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా 323 గ్రామాల్లో ప్రత్యేకంగా గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేశారు. వీరికి రెండేళ్లలో జీవాలు పంపిణీ చేయాలని నిర్ణయించారు.

మేలు జాతి కొనుగోలుతోనే

అధికారులు, వైద్యులు ప్రత్యేక శ్రద్ధ వహించి మేలు జాతి రకం గొర్రెలను కొనుగోలు చేశారు. దీంతో పంపిణీ చేసిన జీవాలు ఆరు నెలల కాలంలోనే పునరుత్పత్తిని ప్రారంభించాయి. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 29,872 పిల్లలు పుట్టాయి.

మాంసం ఉత్పత్తుల పెంపుదలే లక్ష్యంగా

రాష్ట్ర ప్రభుత్వం మాంసం ఉత్పత్తులు పెంపొందించడమే లక్ష్యంగా ఈ పథకాన్ని ప్రారంభించింది. దీనికి తోడు గొల్ల, కుర్మలను ఆర్థికంగా బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఏటా దసరా, సంక్రాంతి పండగల సమయంలో ఇతర రాష్ట్రాల నుంచి గొర్రెలు, మేకలను దిగుమతి చేసుకుంటున్నాం. ఇకపై మన ప్రాంతం నుంచే ఇతర రాష్ట్రాలకు గొర్రెలను ఎగుమతి చేయడమే లక్ష్యంగా జిల్లా పశుసంవర్ధక శాఖ గొర్రెల పంపిణీతో పాటు పెంపకానికి ప్రత్యేక కార్యాచరణను రూపొందించింది.

నిఘా కమిటీల ఏర్పాటు

రాయితీ పథకం కింద పంపిణీ చేసిన గొర్రెలను కనీసం ఏడాది పాటు విక్రయించరాదనే నిబంధనతో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా గ్రామస్థాయిలో వీఆర్వో, మండల స్థాయిలో తహసీల్దార్ ఆధ్వర్యంలో నిఘా కమిటీలను ఏర్పాటు చేశారు. నెల నెలా లబ్ధిదారుల వద్దకు వెళ్లి రాయితీ గొర్రెలను పరిశీలించి వాటి స్థితిగతులను తెలుసుకున్నారు. ఇలా పటిష్ఠమైన కార్యాచరణను జిల్లా వ్యాప్తంగా అమలు చేయడంతో గొర్రెల పెంపకం పథకం విజయవంతంగా కొనసాగుతోంది.

పశుగ్రాసం కోసం ఏర్పాట్లు

గొర్రెల పంపిణీతో వదిలి పెట్టకుండా జిల్లా పశువైద్యాధికారులు రాయితీ పథకంలో జిల్లాకు వచ్చిన గొర్రెల సంఖ్యకు అనుగుణంగా పశుగ్రాసాన్ని పెంచారు. అలా దీని కొరత లేకుండా చర్యలు తీసుకున్నారు. దీనికి తోడు ఇక్కడి వాతావరణ పరిస్థితులు అనుకూలించాయి.

లబ్ధిదారుల సంతృప్తి

ఈ పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా భావించిన జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు ఇతర రాష్ట్రాల్లో పర్యటించి వైద్యుల సూచనల మేరకు జీవాలు కొనుగోలు చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేసిన గొర్రెలు మన జిల్లా వాతావరణానికి అలవాటు పడి పెరుగుతాయో లేదోననే సందేహం అందరిలో ఉండేది. అయితే వారి అనుమానాలను పటాపంచలు చేస్తూ ఈ జీవాలు వందలాది పిల్లలకు జన్మనిచ్చాయి. దీంతో గొల్ల, కుర్మలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



20 పిల్లలు జన్మిస్తున్నాయి

- గొల్ల మల్లయ్య, ఇసాయిపేట

రాయితీ పథకంలో 20 గొర్రెలు కొనుగోలు చేశాను. వాటికి మరో 20 పిల్లలు పుట్టాయి. దీంతో నాకు, నా కుటుంబానికి జీవనాధారం లభించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా 75 శాతం రాయితీతో బ్యాంకులతో నిమిత్తం లేకుండా గొర్రెలను పంపిణీ చేశారు. దళారుల బెడద లేకుండా అధికారులే ఇంటికి వచ్చి జీవాలు ఇచ్చారు. చాలా సంతోషంగా ఉంది.

వెలుగులు నింపింది

- భూమయ్య, అధ్యక్షుడు, ఉమ్మడి జిల్లా గొర్రెల పెంపకందారుల సంఘం



రాయితీ గొర్రెల పంపిణీ పథకంతో గొల్ల, కుర్మల కుటుంబాల్లో వెలుగులు నింపారు. ప్రధానంగా అందరికి ఉపాధి లభించింది. గత కొన్నేళ్లుగా పల్లెల్లో ఉపాధి లేక గల్ఫ్ దేశాలకు వలస పోవాల్సి వచ్చేది. ప్రస్తుతం ఈ పథకంతో ఉపాధితో పాటు ఆర్థిక అండ లభిస్తోంది.

ప్రత్యేక కార్యాచరణతో సత్ఫలితాలు

- వై.రమేష్ కుమార్, జిల్లా పశువైద్యాధికారి



ఎటువంటి అవకతవకలు లేకుండా మేలు జాతి జీవాలు పంపిణీ చేసేందుకు పటిష్ఠమైన ప్రణాళికలు రూపొందించారు. పంపిణీతో సరిపెట్టకుండా రోజువారీగా వాటి స్థితిగతులను పరిశీలించి పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి లబ్ధిదారులకు ప్రత్యేకంగా అవగాహన కల్పించాం. జీవాలకు కావల్సిన ఔషధాలు అందుబాటులో ఉంచి పెంపకానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నాం. దీంతో పథకం సత్ఫలితాలనిస్తోంది.

కులవృత్తికి ప్రాణం పోశారు

- లింగం, దేవాయిపల్లి, తాడ్వాయి



ముఖ్యమంత్రి కేసీఆర్ గొర్రెల పంపిణీతో కులవృత్తికి ప్రాణం పోశారు. నాకు రాయితీ కింద 20 గొర్రెలను, ఒక పొట్టేలును పంపిణీ చేశారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించడంతో వాటికి పిల్లలు పుట్టాయి. గొర్రెలతో పాటు పిల్లలు సైతం ఆరోగ్యంగా ఉన్నాయి.

సమాజాన్ని మార్చే శక్తి ఉపాధ్యాయులకే..

కంఠేశ్వర్, న్యూస్‌టుడే: సమాజాన్ని మార్చే శక్తి ఉపాధ్యాయులకు మాత్రమే ఉందని జిల్లా పాలనాధికారి రాంమోహన్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం(జీటీఏ) కాలమానిని, దైనందిని-2018ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాలనాధికారి మాట్లాడుతూ.. విద్యతో ఎదైనా సాధించవచ్చునని, విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జీటీఏ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సాయరెడ్డి, పీ గంగాధర్, ఉపాధ్యాక్షుడు పీ శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి బీ రమేశ్‌రెడ్డి, జే గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

పాలనాధికారిని కలిసిన వ్యవసాయాధికారులు

నిజామాబాద్ వ్యవసాయం : జిల్లా పాలనాధికారిగా శనివారం బాధ్యతలు చేపట్టిన ఎం.రామ్మోహన్‌రావును వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా వ్యవసాయాధికారి వాజిద్‌హుస్సేన్, ఉద్యానశాఖ ఉపసంచాలకులు సునందరాణి, పశుసంవర్ధకశాఖ ఉపసంచాలకులు డా. ఎల్లన్న, సహాయ సంచాలకులు బాలిక్‌అహ్మద్, మార్కెటింగ్, మార్క్‌ఫెడ్ అధికారులు వేర్వేరుగా వెళ్లి పాలనాధికారికి అభినందనలు తెలిపారు.

త్వరలో శాఖల వారీగా సమీక్షలు చేపడతామని చెప్పినట్లు అధికారులు వెల్లడించారు.

దైనందిని ఆవిష్కరణ

ఖలీల్‌వాడి : జూనియర్ అటవీ శాఖాధికారుల సంఘం ఆధ్వర్యంలో తయారు చేసిన దైనందినిని శనివారం డీఎఫ్‌వో ప్రసాద్ ఆవిష్కరించారు. కార్యక్రమం డీఎఫ్‌వో కార్యాలయంలో జరిగింది. తరువాత అటవీ అధికారులు సీసీఎఫ్ వినయ్‌కుమార్‌కు, ఎఫ్‌డీవోకు దైనందిని, కాలమానిని అందజేశారు. కార్యక్రమంలో జూనియర్ అటవీ శాఖాధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాథోడ్, కార్యదర్శి అజీజ్, సంయుక్త కార్యదర్శి సురష్‌కుమార్, కోశాధికారి శేఖర్, సుబ్బారావ్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



జీటీఏ కాలమానిని ఆవిష్కరిస్తున్న నిజామాబాద్ పాలనాధికారి రామోహన్

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

బిచ్కుంద, న్యూస్‌టుడే: ప్రతి నెలా బిచ్కుందలో నిర్వహిస్తున్న ప్రజావాణిలో వచ్చిన సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని జిల్లా పాలనాధికారి సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం బిచ్కుంద మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన ప్రజావాణిలో పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బిచ్కుందలో వచ్చిన ఫిర్యాదులు కూడా జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజావాణిలో సైతం వస్తున్నాయని తెలిపారు. జిల్లా కేంద్రానికి దూరంగా ఉండడంతో ఇక్కడి ప్రజలు జిల్లా కేంద్రానికి రాకుండా ఉండడానికి బిచ్కుందలో ప్రతి నెలా మొదటి శనివారం ఫిర్యాదు స్వీకరిస్తున్నామన్నారు. ఇక్కడ వచ్చిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమస్యలు పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ప్రజావాణిలో 15 ఫిర్యాదులను ప్రజలిచ్చారు. ● గత సంవత్సరం కురిసిన వడగండ్లవాన వల్ల బిచ్కుంద మండలం వాజీద్‌నగర్, బండారెంజల్, గుండెనెమ్లి, పుల్కల్‌లో పంటలు తీవ్రంగా నష్టపోయాయని తెలిపారు. కాని ఇప్పటి వరకు ప్రభుత్వం ఎలాంటి నష్టపరిహారం అందచేయలేదని రైతులు చెప్పారు. దీనికి స్పందించిన ఆయన నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ● పెద్దదేవాడలో శిఖం భూమిలో ఎస్సీ కమ్యూనిటీ భవనం నిర్మాణం చేపడుతున్నారని దానిని నిలిపివేయాలని ఫిర్యాదు చేశారు. ● పుల్కల్ శివారులోని పట్టభూమిని ప్రభుత్వ భూమిగా మార్చారని దానిని పట్టదారుని పేరుపై మార్చాలని వాజీద్‌నగర్‌కు చెందిన రైతు గంగారాం కోరారు. ● పిట్లం మండలం కల్లాపూర్‌లో వ్యక్తిగత మరుగుదొడ్డి, జాబ్ కార్డులు ఇవ్వడం లేదని హన్మాండ్లు ఫిర్యాదు చేశారు. ● గత సంవత్సరం కురిసిన అకాల వర్షంతో శాంతాపూర్‌లో ఇళ్లు కూలిపోయినా ఇంత వరకు అధికారులు నష్టపరిహారం అందచేయలేదని జగన్‌మోహన్ ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో పలుమార్లు కార్యాలయం చుట్టు తిరిగిన అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. . ● బిచ్కుంద మండలం మాన్యపూర్‌లో కౌలాస్ గ్రామంలో ఉన్న మురళీధరస్వామి పేరుపై భూమి ఉందన్నారు. ఆ భూమిని గ్రామంలో ఉన్న హన్మాన్ మందిర్ పేరుపై మార్చాలని గ్రామస్థులు కోరారు. ● పాడిరైతులకు అందజేస్తున్న పథకంలో పాడి పశువులను అందజేయాలని పలుమార్లు ఏడీఏను కోరినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మద్నూర్ మండలం కొడిచర గ్రామానికి చెందిన రైతు నగేశ్ ఫిర్యాదు చేశారు. ● బిచ్కుంద మండలం రాజాపూర్‌లోని చందనం చెట్లను పరిశీలించేందుకు రావాలని రాంచందర్ పట్వారీ కలెక్టర్‌ను కోరారు. దీనికి స్పందించిన ఆయన త్వరలోనే పరిశీలిస్తానని పేర్కొన్నారు.



ఫిర్యాదు స్వీకరిస్తున్న జిల్లా పాలనాధికారి సత్యనారాయణ



భారత విదేశాంగ శాఖ నూతన కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే నియమితులయ్యారు. 2018 జనవరి 28 న పదవీ విరమణ పొందనున్న ఎస్. జై శంకర్ స్థానంలో ఈయన బాధ్యతలు చేపడతారు. 2017 లో భారత్-చైనా నడుమ డోక్లామ్‌లో 73 రోజులపాటు చోటు చేసుకున్న సైనిక ప్రతిష్టంభనను చర్చల ద్వారా పరిష్కరించడంలో కీలకపాత్ర పోషించిన విజయ్ ఈ పదవిలో రెండేళ్ల పాటు ఉంటారు.

ప్రతిభ

పౌరసత్వం పొందిన తొలి రోబో..?

కరెంట్ అఫైర్స్

1. 2018 జనవరి 1 న ఏ రెండు దేశాలు ఆయా దేశాల్లోని అణుకేంద్రాలు, వాటికి సంబంధించిన సమాచారాన్ని పరస్పరం మార్పిడి చేసుకున్నాయి? (ఈ రెండు దేశాల్లోని అణుకేంద్రాలపై పరస్పర దాడుల నిషేధ ఒప్పందం 1988 డిసెంబరు 31 న జరగ్గా, 1991 జనవరి 27 నుంచి అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం ప్రతి ఏడాదీ జనవరి 1 న అణుకేంద్రాలు, సంబంధిత అంశాల సమాచారాన్ని మార్చుకుంటారు.)
   ఎ) ఉత్తర కొరియా - దక్షిణ కొరియా
   బి) ఇజ్రాయెల్ - పాలస్తీనా
   సి) ఇరాన్ - ఇరాక్ డి) భారత్ - పాకిస్థాన్
2. దేశ ప్రజలకు ఇచ్చిన నూతన సంవత్సర సందేశంలో 'అణ్వాయుధాలు ప్రయోగించే మీట ఎల్లప్పుడూ నా టేబుల్‌పైనే ఉంటుంది' అని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన వ్యక్తి ఎవరు?
   ఎ) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
   బి) ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్
   సి) ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహానీ
   డి) దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్‌జేఇన్
3. భారత్, మొజాంబిక్‌లలో లభ్యమయ్యే బొగ్గు నుంచి మిథనాల్ తయారీకి ఉన్న అవకాశాలపై అధ్యయనానికి కేంద్ర ఉక్కుశాఖ ఎవరి నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది? (ఇది 60 రోజుల్లోపు నివేదిక అందించాల్సి ఉంటుంది).
   ఎ) నీతి ఆయోగ్ సభ్యుడు వి.కె. సారస్వత్
   బి) విశాఖ ఉక్కు సీఎండీ పి. మధుసూధన్
   సి) పారిశ్రామికవేత్త సజ్జన్ జిందాల్
   డి) రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ
4. ప్రకృతి సేద్యంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుగా ఇటీవల ఎవరు నియమితులయ్యారు? (2017 డిసెంబరు 31 నుంచి తొమ్మిది రోజులపాటు గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సమీపంలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు.)
   ఎ) రాజేంద్రసింగ్ బి) సుభాష్ పాలేకర్
   సి) బిందేశ్వర్ పాఠక్ డి) ఎం.ఎస్. స్వామినాథన్
5. 29 వ విజయవాడ పుస్తక మహోత్సవాన్ని 2018 జనవరి 1 న విజయవాడ స్వరాజ్య మైదానంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎవరితో కలసి ప్రారంభించారు? (మాతృభాషను కాపాడుకునేందుకు 2018 ని 'తెలుగు భాష పరిరక్షణ' సంవత్సరంగా ఈ సందర్భంగా చంద్రబాబు ప్రకటించారు.)
   ఎ) నరేంద్ర మోదీ బి) ఎం. వెంకయ్యనాయుడు
   సి) రామ్‌నాథ్ కోవింద్ డి) సుష్మా స్వరాజ్
6. ప్రతిష్టాత్మక దేశవాళీ క్రికెట్ ఛాంపియన్‌షిప్ రంజీ ట్రోఫీని 2018 జనవరి 1 న ఏ జట్టు నెగ్గింది? (ఇండోర్‌లో జరిగిన ఫైనల్లో 9 వికెట్ల తేడాతో ఏడుసార్లు రంజీ ఛాంపియన్ ఢిల్లీపై ఘనవిజయం సాధించింది. ఈ జట్టు ఈ ట్రోఫీ గెలవడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ జట్టు కెప్టెన్‌గా ఫైజ్ ఫజల్ వ్యవహరించాడు.)
   ఎ) బరోడా బి) బెంగాల్ సి) ఝార్ఖండ్ డి) విదర్భ



జైరాం ఠాకూర్ హిమాచల్‌ప్రదేశ్ 14 వ ముఖ్యమంత్రిగా 2017 డిసెంబరు 27 న ప్రమాణ స్వీకారం చేశారు. సిమ్లాలోని ప్రసిద్ధ రిడ్జి మైదానంలో ఈ కార్యక్రమం జరిగింది. గవర్నర్ ఆచార్య దేవవ్రత్ తొలుత ముఖ్యమంత్రితో, ఆ తర్వాత 11 మంది మంత్రులతో ప్రమాణం చేయించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

7. 78 వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను (నుమాయిష్ - 2018) 2018 జనవరి 1 న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఎవరు ప్రారంభించారు?
   ఎ) తెలంగాణ ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ
   బి) తెలంగాణ ఆర్థికమంత్రి, ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్
   సి) తెలంగాణ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి
   డి) పై ముగ్గురూ
8. ఏ రాష్ట్రంలోని ఉత్తర కాశీ జిల్లాలోని మట్లి అనే గ్రామంలో ఐటీబీపీ అధికారులు, వారి కుటుంబ సభ్యులతో కలసి హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ 2017 డిసెంబరు 31 న నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు? (చైనాకు సరిహద్దున ఉన్న నెలాంగ్ లోయలో 11,700 అడుగుల ఎత్తున ఉన్న ఈ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు మైనస్ 15 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతుంటాయి. ఇక్కడ పర్యటించిన తొలి హోంమంత్రిగా రాజ్‌నాథ్ వార్తల్లో నిలిచారు)



   ఎ) జమ్మూ కశ్మీర్ బి) హిమాచల్ ప్రదేశ్
   సి) సిక్కిం డి) ఉత్తరాఖండ్
9. ఆంధ్రప్రదేశ్ నూతన డీజీపీగా ఎం. మాలకొండయ్య మంగళగిరిలోని ఏపీ పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏ రోజున బాధ్యతలు తీసుకున్నారు? (ఎన్. సాంబశివ రావు స్థానంలో ఈయన బాధ్యతలు స్వీకరించారు.)
   ఎ) 2017 డిసెంబరు 30 బి) 2017 డిసెంబరు 31
   సి) 2018 జనవరి 1 డి) 2018 జనవరి 2
10. ఆకర్షణీయ నగరాల కార్యక్రమం కింద 60 నగరాలకు విడుదల చేసిన రూ. 9,860 కోట్లలో ఎంత శాతం మేర మాత్రమే ఖర్చయినట్లు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ వెల్లడించింది?
   ఎ) 7% బి) 17% సి) 27% డి) 37%
11. ఇటీవల ఏ ఐఐటీలో నిర్వహించిన టెక్‌ఫెస్ట్ 2017 లో ప్రపంచంలోనే మొదటి పౌరసత్వం పొందిన రోబో 'సోఫియా' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది? (సోఫియా తొలిసారిగా మన దేశానికి వచ్చింది. అత్యాధునిక పరిజ్ఞానం, కృత్రిమ మేధస్సును ఉపయోగించి హాంకాంగ్‌లోని హన్సన్ రోబోటిక్స్ లిమిటెడ్ సంస్థ తయారు చేసిన సోఫియాకు సౌదీ అరేబియా పౌరసత్వం ప్రసాదించింది).
   ఎ) ఐఐటీ మద్రాస్ బి) ఐఐటీ ఖరగ్‌పూర్
   సి) ఐఐటీ బాంబే డి) ఐఐటీ కాన్పూర్
12. తెలంగాణలో 2016 లో పోలిస్తే 2017 లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు డీజీపీ ఎం. మహేందర్ రెడ్డి వెల్లడించారు?
   ఎ) 10.93% బి) 12.93%
   సి) 14.93% డి) 16.93%
13. అధికార పత్రాలను సభలో ప్రవేశపెట్టేటప్పుడు 'అర్థిస్తున్నా' (ఐ బెగ్) అనే పదాన్ని వాడొద్దంటూ ఇటీవల ఎవరు కేంద్ర మంత్రులకు సూచించారు?
   ఎ) రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్
   బి) లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్
   సి) రాజ్యసభ ఛైర్మన్ ఎం. వెంకయ్య నాయుడు
   డి) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

14. దివ్యాంగులను సాధారణ వ్యక్తులు వివాహం చేసుకుంటే ప్రస్తుతం ఇస్తున్న రూ. 50 వేల ప్రోత్సాహాన్ని తెలంగాణ ప్రభుత్వం ఎంతకు పెంచింది?
   ఎ) రూ. 75 వేలు బి) రూ. లక్ష
   సి) రూ. 1.5 లక్షలు డి) రూ. 2 లక్షలు
15. తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం 2018 జనవరి 2 న ఏర్పాటు చేసింది. దీనికి ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు? (ఛైర్మన్‌తో పాటు అయిదుగురు సభ్యులుగా నియమితులయ్యారు)
   ఎ) బోయిళ్ల విద్యాసాగర్ బి) చిలకమర్రి నర్సింహ
   సి) ఎర్రోళ్ల శ్రీనివాస్ డి) సుంకపాక దేవయ్య
16. ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించ తలపెట్టిన 105 వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సమావేశాలను అనివార్య కారణాల వల్ల రద్దు చేసిన ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ (ఇస్కా) తిరిగి వాటిని 2018 మార్చిలో ఏ నగరంలో నిర్వహించాలని నిర్ణయించింది?
   ఎ) ఇంఫాల్ బి) ఇటానగర్
   సి) కోహిమా డి) గువహటి
17. ప్రస్తుతం అమెరికాలో కొనసాగుతున్న గూగుల్ ఎక్స్ తొలిసారిగా అమెరికా వెలుపల భారత్‌లోని ఏ నగరంలో తమ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది? (విప్లవాత్మక పరిజ్ఞానాలను అందుబాటులోకి తేవాలనే ప్రధాన లక్ష్యంతో ఈ సంస్థ పరిశోధనలు చేస్తుంటుంది. ఇప్పటికే ఈ సంస్థ ప్రాజెక్ట్ లూన్, ప్రాజెక్ట్ మకాని, ప్రాజెక్ట్ వింగ్, ప్రాజెక్ట్ ఫాగ్ హోర్న్ పేరిట పలు పరిశోధనలు చేపట్టింది.)
   ఎ) ముంబయి బి) బెంగళూరు
   సి) విశాఖపట్నం డి) హైదరాబాద్
18. 2016 తో పోలిస్తే 2017 లో ఆంధ్రప్రదేశ్‌లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు 2017 వార్షిక నేరగణాంక నివేదిక వెల్లడించింది?
   ఎ) 12.73% బి) 16.73%
   సి) 20.73% డి) 24.73%
19. 2017 డిసెంబరు 25 న దేశంలోనే తొలి ఏసీ సబర్బన్ రైలును ఏ నగరంలోని బొరివిలి - చర్చిగేట్ స్టేషన్ల మధ్య ప్రారంభించారు?
   ఎ) దిల్లీ బి) బెంగళూరు
   సి) చెన్నై డి) ముంబయి
20. 15 ఏళ్ల తర్వాత రాజ్యసభలో ఏ రోజున ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలు అడిగే అవకాశం దక్కింది? (చివరిసారి 2002 లో జరిగిన 197 వ సమావేశంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలను సభలో ప్రస్తావించే అవకాశం దక్కింది. అప్పట్లో ప్రశ్నలు వేసిన 20 మందిలో 10 మంది హాజరుకాకపోవడంతో అది సాధ్యమైంది. కానీ తాజాగా సభలో కొందరు సభ్యులు హాజరు కాకపోయినా వారి స్థానంలో మరికొందరికి అవకాశం కల్పించి మొత్తం 18 మందితో మాట్లాడించారు.)
   ఎ) 2018 జనవరి 1 బి) 2018 జనవరి 2
   సి) 2018 జనవరి 3 డి) 2018 జనవరి 4

జవాబులు

1–డి	6–డి	11–సి	16–ఎ
2–బి	7–డి	12–బి	17–సి
3–ఎ	8–డి	13–సి	18–డి
4–బి	9–బి	14–బి	19–డి
5–బి	10–ఎ	15–సి	20–బి



రచయిత
సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

వ్యవసాయానికి నిరంతర ఉచిత విద్యుత్

- తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 23 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు 24 గంటలపాటు నిరంతరాయంగా నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించే కార్యక్రమాన్ని 2017 డిసెంబరు 31 అర్ధరాత్రి 12 : 01 గంటలకు ప్రారంభించారు.
- 2014 జూన్ 2 న తెలంగాణ అవతరించే నాటికి రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 6,573 మెగావాట్లు. 2018 జనవరి 1 నాటికి అందుబాటులోకి వచ్చిన విద్యుత్ 14,913 యూనిట్లు.
- వ్యవసాయానికి 24 గంటల సరఫరా చేయడంతోపాటు రాష్ట్రంలోని అన్ని రంగాలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి గడిచిన మూడున్నరేళ్ల కాలంలో విద్యుత్ సంస్థలు రూ. 12,316 కోట్ల వ్యయంతో పంపిణీ, సరఫరా వ్యవస్థలను పటిష్ఠం చేశాయి. 514 కొత్త సబ్‌స్టేషన్లు, 1724 కొత్త పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, 19,514 కిలోమీటర్ల కొత్త లైన్లు నిర్మించాయి.
- ఆర్థిక ప్రగతికి సూచికగా పేర్కొనే తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ రాష్ట్రం దేశ సగటును మించింది. తెలంగాణ ఏర్పడే నాటికి తలసరి విద్యుత్ వినియోగం 1200 యూనిట్లు. నేడు 1505 కు పెరిగింది.
- తెలంగాణ విద్యుత్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ మంత్రి జి. జగదీష్ రెడ్డి. తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకరరావు.

అయిదో విడత 'జన్మభూమి - మా ఊరు'

- 5 వ విడత 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకాశం జిల్లా దర్శిలో 2018 జనవరి 2 న ప్రారంభించారు. జనవరి 11 వరకూ ఈ కార్యక్రమం కొనసాగనుంది.
- జన్మభూమి కార్యక్రమాన్ని గతంలో కంటే భిన్నంగా రోజుకో అంశం చొప్పున 9 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.
- మొదటి రోజు సంక్షేమం - సంతృప్తి, రెండో రోజు ఆరోగ్యం - ఆనందం, మూడో రోజు స్వచ్ఛాంధ్ర ప్రదేశ్, నాలుగో రోజు విద్య - వికాసం, అయిదో రోజు మౌలిక సదుపాయాలు, ఆరో రోజు సహజ వనరులు - అభివృద్ధి, ఏడో రోజు వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధి, ఎనిమిదో రోజు సుపరిపాలన - టెక్నాలజీ వినియోగం, తొమ్మిదో రోజు విజన్ స్వర్ణాంధ్రప్రదేశ్ - పేదరికంపై గెలుపు అనే అంశాల పేరిట 'జన్మభూమి - మా ఊరు'ను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కార్యక్రమం చివరి రోజు జనవరి 11 న 'ఆనంద లహరి'ని నిర్వహించాలని నిర్ణయించింది.
- ఈ ఏడాది ఉగాది నుంచి పెళ్లికానుక పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రకటించారు. ఎస్టీలకు రూ. 50 వేలు, ఎస్సీలకు రూ. 40 వేలు, బీసీలకు రూ. 30 వేలు చొప్పున పెళ్లి సమయంలో వారి ఖాతాల్లో జమ చేస్తామని ముఖ్యమంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు. 2018 లో రాష్ట్రంలో లక్ష పెళ్లిళ్లకు సాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.
- పాఠశాల విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా రూ. 1617 కోట్లతో ఉపకార వేతనాలు అందిస్తున్నామని, కొత్తగా 1.50 లక్షల మందికి రేషన్ కార్డులు అందిస్తున్నామని, 19 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందని సీఎం తన ప్రసంగంలో వెల్లడించారు.
- రాష్ట్రవ్యాప్తంగా 5 వేల వర్చువల్ తరగతులు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు తెలిపారు.

Ajay Viswanaduni

Q: Sir, we are chatting in English as per our knowledge. But while talking to others (Directly) in English, the flow is missing. So how to resolve this one?

A: What is important is practice. The more you speak in English wrongly or rightly, without any fear of making mistakes, your English will improve. Don't be afraid of making mistakes; through mistakes we learn. Avoid fear. Whenever you have an opportunity, speak only in English. Language is mostly a matter of practice. Secondly, listen to English news telecasts every day. Read the newspaper every day. This will help you a lot.

Sanyasirao

Q: Sir, I want to know about tenses. How can we find out whether it is a present, past or future?

A: Am, is, are, verbs like go (with I, we, you and they) and goes (with he, she and it), do, does, have, has, verbs beginning with have / has are all present tense forms.

Was / were, verbs like went, sang, liked, did, had, verbs beginning with had are all past tense forms.


All verbs beginning with shall / will are future tense forms.

ప్రతిభ

స్పోకెన్ ఇంగ్లిష్ పాత సంచికల కోసం చూడండి.. www.eenadupratibha.net

SPOKEN ENGLISH ఆంగ్లభాషణ 973

'Leaps and bounds' means...?



P.V. Madhu

Q: Dear Educator, please clarify the following doubts of English grammar.

i) Does communication mean good speaking skills ONLY? or ALSO includes good skills of reading, writing, expressing, listening, smiling, friendly & encouraging nodding?

A: Communication skills mean, not only good speaking skills, but also communicating your ideas in writing too, and sometimes by signs and gestures. It also includes listening skills.

Q: i) Leaps and bounds ii) Far and wide - వీటికి అర్థం ఏమిటి?

A: i) Make progress very quickly

ii) Over a large area. Eg: His name spread far and wide.

K. Eswaraiah, Guntakal

Q: Sir, please translate the following sentences into Telugu.

1. What is the aim of the land for run.
2. Then what should be the choice for India.
3. I am going fight to the last.
4. I will stick that last.
5. Get tuffs get going.
6. Hard to be parted form.
7. The law is what matters.
8. Father figure. 9. Hands in gloves
10. Get yourself tested
11. He can't see wood for the trees.
12. He took me off to the school.

A: 1) దీని సందర్భం తెలిస్తే తప్ప అర్థం తెలియదు.

2) అప్పుడు భారత్ దేన్ని ఎంచుకోవాలి?

3) చివరిదాకా పోరాడతాను.

4) దాన్ని నేను చివర అంటిస్తాను.

5) ఇది 'Get tough, get going' = 'నిక్కచ్చిగా ఉండి పని కానివ్వు', కానీ సందర్భం తెలిస్తే తప్ప దీని అర్థం సరిగా చెప్పలేం.

6) విడిపోవడం కష్టంగా ఉంటుంది.

7) చట్టం ముఖ్యం. 8) తండ్రిలాంటి వాడు

9) ఒకరితో ఒకరు చేతులు కలపడం, మంచి/ చెడు చేసేందుకు

10) పరీక్ష చేయించుకో

11) చిన్నచిన్న విషయాలను మాత్రమే అర్థం చేసుకుని, పెద్ద విషయాలు పట్టించుకోకపోవడం

12) నన్నతడు బడికి తీసుకెళ్లాడు.

Q: Sir, please translate the following into English.

1. ఈ సిమెంటులో జీవం ఉంది.
2. ఆడపిల్ల చదువు అవనికి వెలుగు.
3. ప్రకృతి వ్యవసాయం (సుభాష్ పాలేకర్ అనే శాస్త్రవేత్త దీని గురించి ప్రచారం చేస్తుంటారు)
4. ఒక్కడే, మంజునాథుడొక్కడే.
5. కల్లంలో కన్నీటి వాన. 6. వాస్తవంలోకి వెలుగు కల.
7. కత్తులు దూసిన పుంజులు 8. రాజకీయ క్రినీడలు.
9. నాన్నకు ప్రేమతో 10. చెమటలు పట్టించాడు.
11. నేను వాళ్లతో అగ్రిమెంట్ రాయించుకున్నాను.
12. నౌకను నావికా దళాధికారి జల ప్రవేశం చేయించారు.

A: 1) This cement has life in it.

2) A woman's education lights up the world.

3) Agriculture without the use of fertilizers / Organic agriculture.

4) There is only one god, that is Manjunath.

5) Rain of tears in the agricultural field.

6) I don't understand the meaning of it. Perhaps the translation is, 'The dream of light in reality'.

7) No correct translation for it.

8) Political shadows


9) To dad with love

10) He made me sweat with fear

11) I had them write the agreement.

12) The navy chief launched the ship.

VOCABULARY



1. Passionate = Showing or caused by strong feelings (భావోద్వేగంతో ఉన్న).

Eg: The speaker made a passionate request to the listeners not to yield to corruption.

★ Passionate X Apathetic / indifferent (శ్రద్ధ లేని/ అనాసక్తిగా ఉన్న).

Eg: Some leaders are apathetic/indifferent to people's welfare.

2. Sumptuous = Expensive and of high quality (చాలా ఖరీదైన/ ఉత్తమ శ్రేణికి చెందిన)

Eg: They served us a sumptuous meal.

★ Sumptuous X Economical (పొదుపైన).

Eg: In spite of their wealth, they are very economical.

3. Scandal = An immoral action causing public anger (ప్రజలకు కోపం కలిగించే అవినీతికరమైన పని).

Eg: Most of our ministers are involved in scandals.

★ Scandal X honour (గౌరవం)

4. Degraded = Show disrespect to someone (ఎవరినైనా కించపరిచే).

Eg: Because of his corrupt practices he has been degraded from his respectable position.

★ Degraded X Elevate / promote (ఎత్తయిన స్థానంలో ఉంచు/ ఉన్నతీకరించు).

Eg: Because of his honesty he has been elevated to a higher position.

5. Antidote = A medicine which acts against poison (విషానికి విరుగుడు).

Eg: This will act as an antidote to the poison she has taken.

★ Antidote X venom / poison. (విషం)

Eg: He has taken poison to commit suicide.

G. Nageswara Rao

Q: Most of the times while listening English news/ conversation on radio, I have observed, 'I would say' or 'I would recommend' what is the meaning of 'I would' in the context?

A: 1) Here, 'would' means wish. I would say = I wish to say.

Q: a) Minister said last year he would construct a club in the town, but not yet constructed.

b) Minister said last year he will construct a club in the town, but not yet constructed.

- Which sentence is correct?


A: Yes, if the work is not completed till now, we can use will, but would is always better. 'I will say' refers to the future = I am going to say in future.

Syed Azeez

Q: Sir, please explain correct usage of this words: Could, would, has, had, been, might, should, have.

A: 'Could' expresses ability to do something in the past. Eg: I could understand what he said yesterday = I was able to understand what he said yesterday. However, 'could' means to be able to do something in the past, but did not do it.

'Would' is often used as the past tense of will. Eg: He says he will do it (Present tense). He said he would do it (in the past). Would has other meanings too. 'Would' sometimes means 'wish'. Eg: I would (wish) rather go than stay here. 'Would' also means preference. It has other meanings too.



'Has' means to own / possess something, and 'has' is always used with he, she and it, whereas 'have' is used with I, we, you, and they. Eg: a) He/ she has a lot of property. Eg: b) The car (it) has four wheels. 'Had' is the past form of have/ has. They had a lot of property (in the past). He had a car (in the past).

'Been' is not used independently. It is used as, have been, has been, and had been. I/ we/ you/ they have been, and he/ she/ it has been means that I/ we/ you/ they have been, and he/she/it has been at some place or in some position starting from sometime in the past and are there till now or even now.

'Should' = must. He should do it = He must do it (duty / compulsion / necessity).

Srinu Saibaba

Q: Sir, please let me know the meaning of the following words.

i) Somebody else ii) Someone else

iii) In some way or the other

iv) In spite of (eg: In spite of initiate stringent action on corruption somebody else are catching somewhere else).

A: i) Somebody else = ii) someone else = some other person. Eg: He did not do it, but somebody else/ someone else did it.

iii) In some way or the other = in any way.

iv) In spite of = despite. (though / but).

Eg: In spite of his wealth, he does not spend much = He is rich, but he does not spend much.

★ Though very strict action is taken, some people continue to be corrupt.

Kantipudi Kameswara Rao

Q: Respected sir, please let me know whether the following sentence is correct or not.

He saw a young lady of no more than 17.

A: The sentence is correct, though he saw a young lady of not more than 17 is better. However, till the age of 18, girls are called girls and not ladies.



Writer


- M. Suresan

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to: pratibhadesk@eenadu.net

బింబో & బబ్లూ — అండమాన్‌లో సాహసాలు 4



హాయ్! బుజ్జీ!!

బాబోయ్... బాంబ్ సైక్లోన్!



అమెరికాని బాంబ్ సైక్లోన్ భయపెట్టేస్తోంది. అట్లాంటిక్ సముద్రం నుంచి తీరం వైపు దూసుకొస్తున్న ఈ తుపాను బీభత్సానికి భారీగా మంచుకురుస్తోంది. ఇళ్లు... రోడ్లు... చెట్లు ఇలా ఎక్కడ చూసినా మంచే కనిపిస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న మంచుతో మంచు మేటలు పేరుకుపోయాయి. మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రతలు కొనసాగడంతో చుక్క నీరు కనిపించడం లేదు. ఎక్కడికక్కడ మంచు కొండలే. చలి తీవ్రతకు జనజీవనం పూర్తిగా స్తంభించింది. భారీ హిమపాతం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. అత్యవసర పరిస్థితి ప్రకటించారు.

◆ మంచు తుపాన్ అంటే ఏంటసలు?

తుపాన్ అంటే తెలుసుగా... సముద్రంలో ఉన్నట్టుండి అల్పపీడన ప్రాంతం ఏర్పడుతుంది. అంటే అక్కడ గాలి పీడనం తక్కువగా ఉంటుందన్నమాట. దీంతో చుట్టూ ఉన్న గాలి ఆ ప్రాంతంలోకి వేగంగా చొరబడి సుడులు తిరుగుతుంది. ఆ వేగంగా తిరిగే సుడుల్నే తుపాను అంటారు. ఈ తుపాను నీటి మీద నుంచి నేలమీదకు ఎక్కడాన్నే 'తుపాను తీరం దాటడం' అంటారు. ఆ సమయంలో వేగంగా వీచే చల్లగాలుల వల్ల వర్షం కురుస్తుంది. ఇదంతా మనకు తెలిసిందే. అయితే అమెరికాలో ఇప్పుడు చలికాలం. సాధారణంగానే మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రత ఉంటుంది. అలాంటప్పుడు ఈ తుపాను ప్రభావం వల్ల పై నుంచి వర్షం కురిస్తే చినుకులు గాల్లోనే మంచుగా మారతాయి. ఇదే మంచు తుపాన్.

◆ 'బాంబ్ సైక్లోన్' అంటే?

ఉన్నట్టుండి వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల ఒక్కసారిగా వచ్చే పెను తుపాన్లనే 'బాంబ్ సైక్లోన్లు' అంటారు.

◆ దీని వేగాన్ని ఎలా లెక్కిస్తారు?

గాలిలో ఉండే పీడనాన్ని మిల్లీబార్లలో కొలుస్తారు. ఒక ప్రాంతంలో ఉండే గాలి పీడనం గంటకు ఒక మిల్లీబార్‌కి పడిపోతే తుపాన్ నేత్రం ఏర్పడుతుంది. అలాంటి పరిస్థితుల్లో పుట్టే తుపాన్లను బాంబ్ సైక్లోన్లు అంటుంటారు. దీని ప్రభావం వల్ల ఏర్పడే గాలుల వేగం దాదాపుగా గంటకు 130 కిలోమీటర్లు ఉంటుంది.

◆ బాంబ్ అనే పదం ఎందుకు వచ్చింది?

1980ల నుంచి ఈ పదం ఎక్కువగా వాడుకలో ఉంది. బాంబ్ అంటే పేలుతుందని కాదు. అంతటి శక్తిమంతమైన తుపాన్ అన్న మాట.

◆ ఏ కాలంలో ఎక్కువగా వస్తుంటాయి?

అట్లాంటిక్, పసిఫిక్ సముద్రాల్లో... శీతకాలం సమయంలో ఈ తుపాన్లు ఎక్కువగా పుడుతుంటాయి. చాలా అరుదుగా వేసవి కాలంలోనూ వస్తాయి.

ఆణిముత్యం

ఉన్నత లక్ష్యాల్ని సాధించే క్రమంలో తాత్కాలిక ఆనందాల్ని దూరం చేసుకోవాల్సిందే

– సిసిరో

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Wednesday - వెన్స్‌డే
Campaign - కేంపైన్

సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డ, నిలువు వరుసల్లోనూ, 3x3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

3	6		7		1		5	
	7	4						9
		8						
	5		4	3		1		
			2	7	8			
		9		6	5		4	
						5		
8						9	3	
	1		9		3		6	4

ట్రాక్టరు ముందు చక్రాలు చిన్నగా ఉంటాయేం?

ఎందుకు ఏమిటి ఎలా



ప్రశ్న: ట్రాక్టరు ముందు చక్రాలు చిన్నగా, వెనుక చక్రాలు పెద్దగా ఎందుకుంటాయి?

- పి.గోవిందరెడ్డి, ఇంటర్, బద్వేల్, కడపజిల్లా

జవాబు: పొలాల్లో ఉండే నేల అంతా సమానంగా, ధృఢంగా ఉండదు. కాబట్టి ఏ వాహనాన్ని నడిపే డ్రైవర్ అయినా అక్కడ ఎక్కువ చోదక శక్తిని(స్టీరింగ్ ఎఫర్ట్)ని పెట్టాల్సి ఉంటుంది.

ట్రాక్టర్ల ముందుండే చక్రాలు వాహనం స్థిరంగా ఉండడానికి, సులభంగా నడపడానికి మాత్రమే అలా అమర్చి ఉంటాయి. అంతే కాకుండా వాటి అమరిక డ్రైవర్ పొలాన్నంతా క్షుణ్ణంగా చూడటానికి వీలుగా ఉంటుంది. కానీ వెనుక ఉండే చక్రాలు పొలం యొక్క నేలను గట్టిగా పట్టి ఉంచేటట్లుగా ఉండాలి. అందుకే దాని వెనక చక్రాల ఉపరితల వైశాల్యం ఎక్కువగా ఉండి వాటి కదలికల వల్ల ఏర్పడే గాలి ఒత్తిడి తక్కువగా ఉంటుంది. దీంతో టైర్లకు, నేలకు మధ్య కావలసినంత స్పర్శావైశాల్యం(కాంటాక్ట్ ఏరియా), ఘర్షణ ఏర్పడతాయి. బురద పొలాల్లో చోదకశక్తిని ఎక్కువ చేయడానికి ఇవి ఎంతో అవసరం.

ట్రాక్టరు వెనుక చక్రాలు కూడా తక్కువ వ్యాసం, తక్కువ ఉపరితల వైశాల్యం (వెడల్పు)తో ఉంటే దాని బరువు వల్ల అది బురద పొలాల్లో దిగబడి, ఇరుక్కుపోతుంది. అందుకే ఈ ఏర్పాటు.

- ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

జవాబు: సుడోకు

3	6	2	7	9	1	4	5	8
5	7	4	6	8	2	3	1	9
1	9	8	3	5	4	2	7	6
6	5	7	4	3	9	1	8	2
4	3	1	2	7	8	6	9	5
2	8	9	1	6	5	7	4	3
9	4	3	8	1	6	5	2	7
8	2	6	5	4	7	9	3	1
7	1	5	9	2	3	8	6	4

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501 512
email:
hb.eenadu@gmail.com

చూడండి చెయ్యండి

పక్షుల్ని చూడడం అంటే మనకు బోలెడు ఇష్టం... వాటికి గింజలేస్తూ ఆడుకోవడమంటే ఇంకానూ... అవి మన పెరట్లోకే వచ్చి సందడి చేయాలంటే? మనం బర్డ్ ఫీడర్ చేసి పెట్టేస్తే సరి... ఎలాగో చూసేసి చటుక్కున చేసేద్దాం!



చేసేద్దాం.. బర్డ్ ఫీడర్!



కావాల్సిన వస్తువులు: 1.ఖాళీ ప్లాస్టిక్ బాటిల్ 2.కత్తెర 3.దారం 4.రంగులు 5. జిగురు 6.గింజలు



1. ముందుగా ఖాళీ బాటిల్‌ని చిత్రంలో చూపించినట్లుగా కత్తిరించుకోవాలి. తర్వాత వాటికి కావల్సిన రంగులు అద్దుకుని సిద్ధం చేసుకోవాలి.



2. బాటిల్ పైభాగాన్ని పై కప్పుగా, కింద భాగాన్ని మట్టుగా పెట్టుకునేలా తయారు చేసుకోవాలి. బాటిల్ మూత భాగానికి రంధ్రం చేసి దారాన్నో, తీగనో బయటకి వేలాడదీసేందుకు వీలుగా ఏర్పాటు చేసుకోవాలి.



3. చివరిగా ఆ రెండు భాగాల్ని అతికించి జిగురు ఆరిపోయాక అందులో గింజలు వేసి బాల్కనీలోనో, చెట్టు కొమ్మకో వేలాడదీసి కాసిన్ని గింజలేస్తే సరి. ఇలాంటిదే ఇంకోదాంట్లో నీళ్లు పోసి పక్కనే ఉంచితే చిన్న చిన్న పక్షులు మన ఇంటి దగ్గర సందడి చేయాల్సిందే మరి.

అక్రమాలను అరికట్టడానికి ఈ పాసు యంత్రాలు

లింగంపేట, న్యూస్‌టుడే: చౌకధరల దుకాణాల్లో అక్రమాలను అరికట్టడానికి ఈ పాసు యంత్రాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రమేష్ అన్నారు. శనివారం లింగంపేట మండల కేంద్రంలోని భారత్‌గ్యాస్ ఏజేన్సీ, పెట్రోల్ బంక్, చౌకధరల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లాలో 577 చౌకధరల దుకాణల్లో ఈ పాసు యంత్రాలను అమర్చినట్లు పేర్కొన్నారు. వీటి ద్వారా 2లక్షల46వేల కార్డులకు రేషన్ సరకులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ యంత్రాలు బిగించడంతో డిసెంబరు నెలలో జిల్లాలో 8 శాతం సరకులు మిగిలాయన్నారు. జనవరిలో లక్షా 24 వేల కార్డులకు సరకులు మంజూరు కాగా వారు 15లోపు సరకులను తీసుకోవాలని సూచించారు. వరుసగా మూడు నెలలు రేషన్ సరకులు తీసుకోకపోతే కార్డులు రద్దవుతుందన్నారు. బయోమెట్రిక్‌లో సిగ్నల్ సమస్య ఉందని స్థానికులు తెలిపారు. బయోమెట్రిక్‌లో వేలిముద్రలు పనిచేయని వారికి స్థానిక వీఆర్‌వో ద్వారా సరకులను అందించాలని, ప్రతీ దుకాణంలో ధర పట్టికను అందుబాటులో ఉంచాలన్నారు. ఉదయం, సాయంత్రం రేషన్ దుకాణాలను తెరచి ఉంచాలన్నారు. ఆయన వెంట డీటీ రవీందర్, డీలర్లు రమేష్, నయీం, ప్రభాకర్, కృష్ణమూర్తి ఉన్నారు.



లింగంపేటలో చౌకధరల దుకాణంలో యంత్రాన్ని తనిఖీ చేస్తున్న డీఎస్‌ఓ రమేష్

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం.. వృత్తి విద్యలో రాణించడానికి శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతం ఎలా ఆచరించాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: కత్తిపట్టి శక్తిచాటిన కాకతీయ ధీరవనిత వీరగాథ రుద్రమదేవి (అనుష్క, అల్లు అర్జున్, రానా)

సాయంత్రం

04-30: పుష్పకవిమానం ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం... నటుడు రంగనాథ్, శారద నటించిన జమీందారు గారి అమ్మాయి చిత్ర విశేషాలు. 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

రాత్రి

07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో... 09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతాతీయగా యువగళాల స్వరసమరం. 10-30: స్పెషల్ సీరియల్: పిల్ల 11-00: స్పెషల్ మూవీ: మాధురి (అబ్బాస్, మాధురి)

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 కిర్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'నువ్విలా'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ సద్గురు సన్నిధిలో (ఉ. 6:00)
- ★ మానస (ఉ. 6:30, 7:00, 10:00, 10:30, 11:00)
- ★ సైజ్ జీరో (ఉ. 7:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:00, 1:00, సా. 6:00, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 12:30, 01:30, సా. 06:30, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 2:00, రా. 7:00, 9:00, 10:00)
- ★ డా.ఈటీవి (ఉ. 09:30, మ. 2:30, 3:30, రా. 7:30, 9:30, 10:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ. 3:00)
- ★ అమృతం చిరుధాన్యాల స్పెషల్ (రా. 11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: నోట్‌బుక్ (రాజీవ్, గాయత్రి) 10-00: మార్నింగ్ షో: పేదరాశి పెద్దమ్మకథ (కాంతారావు) మధ్యాహ్నం: 1-00: మాటీ్న: మంగమ్మగారి మనవడు (బాలకృష్ణ, సుహాసిని) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: నిన్ను కలిశాక (సంతోష్‌సామ్రాట్, ప్రీతిబాజ్‌పాయ్), రాత్రి: 7-00: ఫస్ట్ షో: అంతులేనికథ (జయప్రద, రజనీకాంత్, కమల్‌హాసన్) 10-00: అపురూపచిత్రాలు : హరనాథ్, జయలలిత నటించిన భక్తిరసచిత్రం 'శ్రీరామకథ' విశేషాలు

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8:30 వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లవర్, ఉ.9.30: గోరు ముద్దలు - మిక్స్డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.9.45: మమ్మీస్ కిచెన్ - చిల్లీ చీజ్ ఫ్రైస్, ఉ.11.00: బాబాయ్ హోటల్ - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, ఉ.11.30, సా.4.30: షాహీ దక్కని - పత్రానీ మచ్చి & దివానీ షోర్బా, మ.12.00, రా.8.30: సూపర్ భీమ్ - గేమ్ షో, మ.1.00, సా.5.30: అతిథి - మీ ఇంటింటి నేస్తం, మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా షెఫ్ - టమాటో అటుకులు, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - శెనగపప్పు పాయసం & శెనగపిండి పూరీలు, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, మ.3.30: కారాలు, పొడులు - ఉసిరి కారం & రాగి తీపి అట్టు పొడి, రా.7.30: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - వంకాయ బజ్జీ, రా.7.45: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - బ్రొకోలి సూప్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం,** 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ మరియమ్మ పేజియమ్మన్ కాళి అమ్మన్ దేవస్థానం, పాలక్కాడ్, కేరళ, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం,** 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, శ్రీ ముక్కైశివాలయం, పాలక్కాడ్, కేరళ, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఏ ఛానల్లో ఏముంది.. 07-01-2018

SVBC: **ఉదయం:** 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 భాస్కరం భువనేశ్వరం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 కోణార్క్ స్పెషల్, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - కుక్కి సుబ్రహ్మణ్యస్వామి, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీ రామ రసవాహిని శ్రీ సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 8-30 వారఫలం, 9-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 వేదం..జీవననాదం, 8-00 స్వరార్చన, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 గోదామృతం.

ZEE తెలుగు: **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 జీటీయమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: కందిరీగ, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: లౌక్యం, 03-30 సినిమా: ఆనందోబ్రహ్మ, **సాయంత్రం:** 06-00 సినిమా: దువ్వాడ జగన్నాథం, **రాత్రి:** 09-00 సూపర్ సీరియల్ ఛాంపియన్‌షిప్ సీజన్-2 (రిపీట్), 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

మా: **ఉదయం:** 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: మిర్చి, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: ఎటో వెళ్లిపోయింది మనసు, 03-00 సినిమా: S/o సత్యమూర్తి, **సాయంత్రం:** 06-00 సినిమా: నిన్నుకోరి, 09-00 సినిమా: జులాయి.

జెమిని: **ఉదయం:** 06-00 జెమిని కొత్త పాటలు, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 సెల్ఫీ రాజా స్వీటీ రాణి, 08-30 సినిమా: బ్లేడ్ బాబ్జి, 11-30 సినిమా: రాధా, **మధ్యాహ్నం:** 02-30 సినిమా: లెజెండ్, **సాయంత్రం:** 05-30 సినిమా: కాటమరాయుడు, **రాత్రి:** 08-30 ఫిదా మీ ఫేవరేట్ స్టార్‌తో, 09-30 బ్లాక్‌బస్టర్, 10-30 సినిమా: మురారి.

HBO: **ఉదయం:** 06-00 లైసెన్స్ టు వెడ్, 07-27 గ్రీన్ లాంథర్న్, 09-30 స్టోర్క్స్, 11-00 టవర్ ఆఫ్ డెత్, **మధ్యాహ్నం:** 12-42 300: రైజ్ ఆఫ్ యాన్ ఎంపైర్, 02-24 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, **సాయంత్రం:** 05-06 సల్లీ, 06-56 వార్ డాగ్స్, **రాత్రి:** 08-59 ట్రిబుల్ ఎక్స్: రిటర్న్ ఆఫ్ జాండర్ కేజ్, 10-51 స్నాక్స్: ది గ్రేటర్ గుడ్.

STAR MOVIES: **ఉదయం:** 06-16 పిక్సెల్స్, 08-04 ది ఇన్‌క్రెడిబుల్స్, 10-23 కార్స్, **మధ్యాహ్నం:** 12-43 టర్బో, 02-36 జతుర : ఎ స్పేస్ అడ్వెంచర్, **సాయంత్రం:** 04-42 ఫ్రోజెన్, **రాత్రి:** 06-48 రైజ్ ఆఫ్ ది ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్, 09-00 కుంగ్ ఫూ హజల్, 11-08 ప్రెడేటర్.

SONY PIX: **ఉదయం:** 06-00 ది క్రానికల్ ఆఫ్ నార్నియా: ది లయన్, ది విచ్ అండ్ ది వార్డ్‌రోబ్, 08-50 మాన్‌స్టర్ హౌజ్, 10-49 ది ఇన్‌క్రెడిబుల్ హల్క్, **మధ్యాహ్నం:** 01-16 కెప్టెన్ అమెరికా: ది వింటర్ సోల్జర్, **సాయంత్రం:** 04-17 రాంబో: ఫస్ట్ బ్లడ్ పార్ట్-2, 06-21 అపోకలిప్టో, **రాత్రి:** 09-00 మిస్టర్ బీన్స్ హాలిడే, 10-55 2 ఫాస్ట్ 2 ఫ్యూరియస్.

అన్నదాతలో...

రేపు ఉదయం 6.30 గం.లకు

1. పూత, పిందె దశల్లో కందిలో చేపట్టాల్సిన సస్యరక్షణ
2. నువ్వులో ఎరువులు, నీటి యాజమాన్యం
3. జీరోటిల్లేజ్ విధానంలో మొక్కజొన్న సాగు

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు.



నీలి ఆకుపచ్చ నాచు వాడటం వల్ల లాభాలు: 30 శాతం వరకు నత్రజని రసాయన ఎరువును ఆదా చేసుకోవచ్చు. నత్రజనిని పొలం లోనే సులభంగా ఉత్పత్తి చేసుకోవచ్చు. నేల స్వభావాన్ని అభివృద్ధి పరుస్తుంది. ఎండలో ఆరబెట్టి చాలా కాలం వరకు నిల్వ ఉంచుకోవచ్చు. తక్కువ ఖర్చుతో వాడదగిన ఎరువు.

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

టమాటాలో సస్యరక్షణ

ఇటీవల టమాటా తోటలను పలు తెగుళ్లు ఆశించి నష్టపరుస్తున్నాయని కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.రంగారెడ్డి తెలిపారు.

నారుకుళ్లు: ఇది ఆశిస్తే నారు మొక్క మొదలు మెత్తబడి గుంపులుగా కుళ్లి చనిపోతాయి. మురుగునీటి వసతి సరిగా లేనపుడు నారు ఒత్తుగా ఉన్నపుడు ఈ తెగులు కన్పిస్తుంది. దీని నివారణకు నారుమడుల తయారీ లోనే జాగ్రత్తలు పాటించాలి. ఇసుక నేలలు, తేలిక నేలల్లోనే నారు పెంచాలి. భూమి నుంచి 6 అంగుళాల ఎత్తయిన మళ్లను తయారుచేసుకుని వరుసకు వరుసకు 10 సెం.మీ. ఎడంతో 1.5 సెం.మీ. లోతులో విత్తనాలను విత్తుకోవాలి. నారుమడిని విత్తనం వేయక ముందు వరిగడ్డితో చెత్తాచెదారంతో కాల్చివేయాలి. ఇలా చేయడం వలన తెగులు కలిగించే శిలీంధ్ర బీజాలు నశిస్తాయి. నారు పోసిన వారం తర్వాత లీటరు నీటికి బ్లైటాక్స్ 3 గ్రాములు కలిపి 10 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చెయ్యాలి.



ఆకుమచ్చ తెగులు సోకిన ఆకు

బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు: ఈ తెగులు తాకిడికి ముందుగా ఆకుల మీద చిన్న మచ్చలు ఏర్పడి క్రమంగా గోధుమరంగుకు మారతాయి. ఈ మచ్చలు పెద్దవై నల్లబడతాయి. తెగులు సోకిన ఆకులు ఎండి రాలిపోతాయి. కాడలపై, కొమ్మలపై, కాయలపై మచ్చలు కనిపిస్తాయి. ఈ తెగులు విత్తనం ద్వారా వ్యాపిస్తుంది. కనుక విత్తనాలను లీటరు నీటికి స్ట్రెప్టోసైక్లిన్ 200 మి.గ్రా. కలిపిన ద్రావణంలో అరగంట పాటు నానబెట్టి విత్తుకోవాలి. పైరుపై తెగులు కనిపించిన వెంటనే 10 లీటర్ల నీటికి 30 గ్రాముల కాపర్‌ఆక్సీక్లోరైడ్ + ఒక గ్రాము స్ట్రెప్టోసైక్లిన్ కలిపి తెగులు ఉధృతిని బట్టి పిచికారి చేసుకోవాలి.

ఆకుమాడు తెగులు: నాటిన చేలలో ఆకులపై కాండంపై నల్లటి మచ్చలు ఏర్పడతాయి. తెగులు సోకిన కాండం విరిగిపోతుంది. ఆకులు ఎండిపోతాయి. కాయల మీద మచ్చలు ఏర్పడి కుళ్లిపోతాయి. నివారణకు లీటరు నీటికి కార్బండిజమ్ + మాంకోజెబ్ 2 గ్రాముల చొప్పున కలిపి పైరుపై పిచికారి చెయ్యాలి.

కాయకుళ్లు తెగులు: ఈ తెగులు భూమిలోని శిలీంధ్రం వలన ఆశిస్తుంది. మొదట కాయలపై నీటి మచ్చలు ఏర్పడి ఆ తర్వాత గోధుమ రంగు లోకి మారి కాయలు మెత్తబడతాయి. నివారణకు కాయలు నేలకు తాకకుండా ఊతం ఏర్పరచాలి. తెగులు సోకిన పైరుపై ఒక శాతం బోర్డో మిశ్రమం లేదా లీటరు నీటికి కాపర్‌ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేయాలి.

–న్యూస్‌టుడే, గరిడేపల్లి.

వ్యవసాయ పరిజ్ఞానం-క్విజ్

1. భారతదేశంలో పత్తి పండించే నల్లరేగడి నేలలు ఏ సమూహం క్రిందకు వస్తాయి?
ఎ) అల్లూవియల్ సమూహం బి) లాటరైట్ సమూహం సి) చెర్నోజెమ్ సమూహం డి) ఏ సమూహం క్రిందకు రావు - ప్రత్యేకమైనవి

2. క్రింద తెల్పిన మొక్కల్లో కొమ్మ కత్తిరింపుల వల్ల వ్యాప్తి లోకి వచ్చేవి ఏవి?
ఎ) అరటి బి) కనకాంబరం సి) ద్రాక్ష - కార్నేషన్ డి) మామిడి, పనస, సపోట

3. తెలంగాణ ప్రాంతంలో అడ్సాలి చెరకు నాటుకు అనువైన సమయం ఏది?
ఎ) ఆగష్టు నుండి సెప్టెంబరు వరకు బి) జనవరి నుండి మార్చి వరకు సి) డిసెంబరు నుండి జనవరి వరకు డి) జూన్ మొదటి వారం నుండి జులై ఆఖరు వరకు

4. ప్రతి సంవత్సరం ఆపిల్‌బేర్ చెట్లకు కొమ్మ కత్తిరింపులు ఎప్పుడు చేయాలి?
ఎ) జనవరి మాసంలో బి) తొలకరి వర్షాలకు ముందు జూన్ లో సి) కొమ్మ కత్తిరింపులు చేయరాదు డి) ఏప్రిల్ మాసం

5. రబీ లేదా వేసవి పంటగా కృష్ణా - గోదావరి డెల్టా మరియు ఉత్తర కోస్తా ప్రాంతంలో నువ్వులు విత్తుటకు అనువైన సమయం ఏది?
ఎ) డిసెంబరు రెండవ పక్షం నుండి జనవరి పదిహేను వరకు బి) జనవరి రెండు, మూడు వారాలు సి) జనవరి రెండవ పక్షం నుండి ఫిబ్రవరి మొదటిపక్షం వరకు డి) జనవరి - ఫిబ్రవరి

6. కందలో పక్వదశను గుర్తించడం ఎలా?
ఎ) ఆకులు పసుపుపచ్చ రంగులోకి మారి నేలపై పడిపోతాయి బి) వేర్లు దుంప నుండి పైకి వస్తాయి సి) ప్రక్క కొమ్మలు వస్తాయి డి) ఆకులు తెల్లగా మారిపోతాయి

7. ఖరీఫ్ సీజన్‌లో బూడిద గుమ్మడి విత్తుటకు అనువైన సమయం ఏది?
ఎ) మే-జూన్ మొదటి వారము బి) ఆగష్టు ఆఖరు వారం నుండి సెప్టెంబరు మొదటి వారం వరకు సి) జూన్ నుండి ఆగష్టు రెండో వారము వరకు డి) వర్షారంభం నుండి చలి మొదలయ్యే వరకు, జూన్ నుండి అక్టోబరు

8. కార్కొరస్ కాప్సులారిస్ (జెఆర్‌సి-4444, జెఆర్‌సి-321) కార్కొరస్ ఒలిటోరియస్ (జెఆర్‌ఓ-632) అనునవి ఏ పంట రకాలు?
ఎ) సంకర వరి బి) సంకర పత్తి సి) గోగు డి) జనుము

సమాధానాలు

1) సి 2) సి 3) ఎ 4) డి
5) ఎ 6) ఎ 7) సి 8) డి



సభా వేదికపై కాంగ్రెస్ నాయకులు

మద్దతు ధర ఎంత ఉంటే గిట్టుబాటవుతుంది

మహిళా రైతులతో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాటామంతీ

ఆర్మూర్, న్యూస్‌టుడే: పసుపు, ఎర్రజొన్న పంటలకు ఎంత మద్దతు ధర ఉంటే గిట్టుబాటవుతుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మహిళా రైతులను ప్రశ్నించారు. ఆర్మూర్ మండలం ఆలూరులో శనివారం నిర్వహించిన సదస్సులో పాల్గొనడానికి వెళుతూ ఆయన ఆలూరు గ్రామంలో పసుపు, ఎర్రజొన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడున్న మహిళా రైతులు బార్ల రజిత, పొన్నాజి స్రవంతి, మాదవి, చంద్రకళ, కల్లెం భోజవ్వ తదితరులు మాట్లాడారు. పసుపు పంటకు ఎకరానికి రూ.లక్షకు పైగా పెట్టుబడి అవుతుందని, తెగుళ్ల వల్ల దిగుబడి తగ్గిపోతోందని, పచ్చి పసుపును ఉడికించిన తర్వాత ఆరబెట్టడానికి ప్లాట్‌ఫారాలు (కల్లాలు) లేక నేలపై ఆరబెట్టడం వల్ల నాణ్యత తగ్గుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. క్వింటాకు రూ.12వేల నుంచి రూ.15వేల దాకా ధర ఉంటే బాగుంటుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తప్పకుండా మద్దతు ధర ఇప్పిస్తామని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.

అధికారంలోకి వస్తాం...అన్నదాతలను ఆదుకుంటాం

2019లో అధికారంలోకి వస్తామని, అన్నదాతలను ఆదుకుంటామని శనివారం ఆలూరులో జరిగిన పసుపు, ఎర్రజొన్న రైతుల సదస్సులో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యనేతలు పేర్కొన్నారు. శాసనమండలిలో విపక్ష నేత షబ్బీర్‌అలీ మాట్లాడుతూ పసుపు పంటకు గిట్టుబాటు ధర కల్పించమంటే ఎంపీ కవిత రాందేవ్‌బాబాను కలిసి వచ్చి ఏదో చేస్తున్నట్లు భ్రమ కల్పించారని, సంవత్సరానికొక సినిమా చూపిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు.

24గంటల కరెంట్.. సోయి ఉన్నోడు చేసే పనేనా?

భూగర్భజలాల గురించి తెలుసుకోకుండానే వ్యవసాయానికి 24గంటల విద్యుత్తు ఇస్తున్నారని, అసలు సోయి ఉన్నోడు చేసే పనేనా? అని శాసనసభలో విపక్ష ఉపనాయకుడు, జగిత్యాల ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వివిధ పంటలకు మద్దతు ధరలు కల్పిస్తూ చేసిన ఆర్మూర్ డిక్లరేషన్‌ను ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీకి అందజేస్తామని ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్ చెప్పారు.

అగ్రి ఎక్స్‌పోర్టు జోన్‌తో ప్రయోజనం

రైతులు పెట్టే పెట్టుబడి కంటే 50శాతం అదనపు ఆదాయం వస్తేనే గిట్టుబాటు అవుతుందని, ఆ దిశగా కాంగ్రెస్ పార్టీ బాధ్యత తీసుకుంటుందని మాజీ సభాపతి సురేష్‌రెడ్డి తెలిపారు. ఆలూరులో రైతులతో చర్చించి ఆర్మూర్ డిక్లరేషన్ పేరిట విధాన నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర కిసాన్‌ఖేత్ మజ్దూర్ అధ్యక్షుడు కోదండరెడ్డి మాట్లాడుతూ ఎర్రజొన్న మద్దతు ధర కల్పించి విత్తన వ్యాపారుల మోసాలకు తెరదించాలని అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్సీ ఆకుల లలిత మాట్లాడుతూ ఎకరానికి రూ.నాలుగువేలు ఇస్తామన్న ప్రభుత్వం మద్దతు ధర ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ఆలూరు మండలం ఏర్పాటు చేయలేని వారు ఇంకేం చేయగలరని ఆయన ఎద్దేవా చేశారు. మాజీ విప్ ఈరవత్రి అనిల్ మాట్లాడుతూ మార్కెట్ ఇంటర్వెన్షన్ కింద రూ.1300 కోట్లు కేటాయించలేదా? అని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి మాట్లాడుతూ ఎర్రజొన్న బకాయిలు ఇప్పించామని గొప్పగా చెప్పుకుంటున్న ప్రజాప్రతినిధులు ఎర్రజొన్న, పసుపు పంటకు మద్దతు ధరలు ఎందుకు ఇప్పించలేకపోతున్నారని ప్రశ్నించారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ కేసీఆర్ కుటుంబం, బంధువర్గం అవినీతి, అక్రమాలకు పాల్పడుతోందని, ఇసుక, మద్యం వ్యాపారాలు చేస్తోందని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యేలు గంగారాం, అరుణతార, కొమ్‌రెడ్డి రాములు, డీసీసీ అధ్యక్షుడు తాహెర్‌బిన్ హందాన్, రాజారాంయాదవ్, గడుగు గంగాధర్, నగేష్‌రెడ్డి, రత్నాకర్, మార చంద్రమోహన్, ఎస్.అన్వేష్‌రెడ్డి, కంచెట్టి గంగాధర్, కాసుల బాలరాజ్, వెంకట్రాంరెడ్డి, సుజాత, డా.వెంకట్, మానాల మోహన్‌రెడ్డి, శ్రావణ్‌రెడ్డి, యాల్ల సాయిరెడ్డి, దేవమల్లయ్య, పీపీ.భోజన్న, విట్టెం జీవన్, ఇ.గంగాధర్, లోక ముత్యంరెడ్డి, మహమూద్‌అలీ, గంగామోహన్ చక్రు, నర్మె నవీన్, భోజారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆర్మూర్ వ్యవసాయ డిక్లరేషన్ చేయగానే, కాంగ్రెస్ కార్యకర్తలు, బాణాసంచా కాల్చగా, రైతులు చప్పట్లతో ఆమోదం తెలియజేశారు.



సదస్సుకు హాజరైన కాంగ్రెస్ నాయకులు, రైతులు



రైతులకు పింఛను, ఉచిత వైద్య సేవలు అందించాలని కోరుతున్న రైతు గణపతి

ఉద్యోగులకు అండగా ఉంటాం : ఎంపీ కవిత

నిజామాబాద్ సిటీ, న్యూస్‌టుడే: ప్రభుత్వం పథకాలు ప్రజలకు చేరడంలో కీలకపాత్ర పోషిస్తున్న ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎంపీ కవిత అన్నారు. నిజామాబాద్‌లోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ అధ్యక్షతన యూనియన్ జిల్లా స్టాండింగ్ కమిటీ సమావేశం, దైనందిని, కాలమాని ఆవిష్కరణ కార్యక్రమం శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన కవిత మాట్లాడుతూ..70 యేళ్ల చరిత్ర కల్గిన టీఎన్జీవోస్ సంఘం ఉద్యోగుల కోసం పోరాటం చేస్తూనే తెలంగాణ సమాజం కోసం పని చేస్తున్న సంస్థ అని కొనియాడారు. తనతో పాటు జిల్లాలోని ఎమ్మెల్యేలతో మాట్లాడి నిజామాబాద్‌లో రూ.కోటితో సంఘం భవనం నిర్మించేందుకు కృషి చేస్తానని చెప్పారు. కలెక్టర్ రాంమోహన్‌రావు మాట్లాడుతూ..ఉద్యోగులు, ప్రజల సహకారంతో ప్రభుత్వ పథకాలను పక్కాగా అమలు చేస్తున్నాం. బేవరేజెస్ కార్పొరేషన్ ఛైర్మన్ దేవీప్రసాద్ మాట్లాడుతూ..ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారని అన్నారు. టీఎన్జీవోస్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ..పాత పెన్షన్ విధానం అమలు కోసం ఉద్యోగులందరం పోరాటం చేస్తామన్నారు. సమావేశంలో ఎమ్మెల్యేలు గణేష్‌గుప్తా, జీవన్‌రెడ్డి, జేసీ రవీందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ వీజీ.గౌడ్, జడ్పీ ఛైర్మన్ దఫేదార్ రాజు, మేయర్ సుజాత, రెడ్కో ఛైర్మన్ అలీం, టీఎన్జీవోస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్, సంఘం మహిళ విభాగం కన్వీనర్ రేచల్, జిల్లా కార్యదర్శి సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.



కోరట్‌పల్లిలో జయశంకర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ కవిత, పక్కన ఎమ్మెల్యే బాజిరెడ్డి, ఎమ్మెల్సీ వీజీ గౌడ్

అన్ని వర్గాల సంక్షేమమే సీఎం ధ్యేయం

కోరట్‌పల్లి(డిచ్‌పల్లి), డిచ్‌పల్లి మండలం కోరట్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఆచార్య జయశంకర్ విగ్రహావిష్కరణకు శనివారం ఎంపీ కవిత వచ్చారు. ముందుగా గ్రామంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన ఆమె అనంతరం అమర వీరుల స్తూపం వద్ద తెరాస జెండాను ఆవిష్కరించి ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్సీ వీజీ గౌడ్‌తో కలిసి జయశంకర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంపీ మాట్లాడుతూ.. 2004లో కేసీఆర్‌తో అమరవీరుల స్తూపాన్ని ఆవిష్కరింపజేసుకుని ఉద్యమంలో వెన్నంటి ఉన్న కోరట్‌పల్లి గ్రామానికి అభివృద్ధిలో తొలి ప్రాధాన్యం ఇస్తామన్నారు. కల్యాణ మండపం ఎదుట షెడ్డు నిర్మాణానికి రూ.25 లక్షలు, ఎస్సీ కాలనీలో కిచెన్ షెడ్డుకు రూ.5 లక్షలు, సీఎస్ఐ చర్చికి రూ.10 లక్షలు, మల్లన్న గుడికి రూ.5 లక్షలు, పలు సామాజిక సంఘాలకు రూ.5 లక్షల చొప్పున మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. తెరాస ప్రభుత్వ పథకాలను వివరించారు. ఎమ్మెల్యే బాజిరెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో తొలిసారిగా జయశంకర్ సార్ విగ్రహం ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. గ్రామంలో బైపాస్ రోడ్డు, రెండు వరుసల రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచి బాగిర్త, ఎంపీపీలు ఇందిర, రాజన్న, ఐడీసీఎంఎస్ ఛైర్మన్ ముజీబుద్దీన్, జడ్పీటీసీ సభ్యురాలు సుజ, తెరాస జిల్లా అధ్యక్షుడు ఈగ గంగారెడ్డి, రాష్ట్ర నాయకులు గోపాలం విద్యాసాగర్, దాదన్నగారి విఠల్‌రావు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు దినేష్‌కుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

కలెక్టరేట్‌కు వచ్చిన ఎంపీ కవిత

ప్రగతిభవన్: కలెక్టరేట్‌కు శనివారం సాయంత్రం ఎంపీ కవిత వచ్చారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ ఎంఆర్ఎం రావు ఛాంబర్‌లో కొద్దిసేపు కూర్చున్నారు. కలెక్టర్ రావు ఎంపీకి స్వాగతం పలికారు. ఎమ్మెల్యేలు గణేష్ గుప్తా, జీవన్‌రెడ్డి, జడ్పీ ఛైర్మన్ దఫేదార్ రాజు, జేసీ రవీందర్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. ప్రభుత్వ పథకాలపై చర్చించినట్లు తెలిసింది.



ఎల్లారెడ్డి

ఘనంగా సిందూర పూజలు

ఉప్పల్‌వాయి (రామారెడ్డి), న్యూస్‌టుడే: ఉప్పల్‌వాయి గ్రామంలో కొలువైన ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం సిందూర పూజలు నిర్వహించారు. భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో రావడం వల్ల ఆలయ పరిసరాలన్ని కిటకిటలాడాయి. పండితుడు అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు.

పీర్ల మసీదుకు రూ. 5లక్షల కేటాయింపు

గాంధారి, న్యూస్‌టుడే: మండలంలోని ముదొళ్లి గ్రామానికి చెందిన పలువురు మైనార్టీ నాయకులు శనివారం ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డిని కలిశారు. గ్రామంలో పీర్ల మసీదు నిర్మాణానికి రూ.5లక్షలు కేటాయించడంతో ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో తెరాస నాయకుడు మోహన్ యాదవ్ మహబూబ్ గులాం తదితరులున్నారు.

వారం రోజుల్లో కందుల కొనుగోలు

దళారి వ్యవస్థను నిర్మూలించేందుకు కృషి • మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ చంద్రశేఖర్‌గౌడ్‌తో ముఖాముఖి

న్యూస్‌టుడే, తాడ్వాయి

దళారి వ్యవస్థను నిర్మూలించి, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, రైతులు పండించిన పంటలను మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని జిల్లా మేనేజర్ చంద్రశేఖర్‌గౌడ్ అన్నారు. రైతుల అవసరాలను గుర్తించి జిల్లాలో ఇప్పటి వరకు మొక్కజొన్న, మినుము కేంద్రాలను నిర్వహించడం జరిగిందని, వారం పది రోజుల్లో కంది కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు చెప్పారు. కొనుగోలు కేంద్రాలు జిల్లాలో పరిస్థితిపై న్యూస్‌టుడే ముఖాముఖి నిర్వహించింది.



న్యూ: కంది కొనుగోలు కేంద్రాలు ఎన్ని ఏర్పాటు చేస్తున్నారు. మద్దతు ధర ఎంత అందజేస్తున్నారు. ఎక్కడెక్కడ ఏర్పాటు చేస్తున్నారు.

డీఎం: మరో వారం, పది రోజుల్లో జిల్లాలో తొమ్మిది కంది కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం.

న్యూస్‌టుడే: జిల్లాలో ఇప్పటి వరకు ఏఏ పంటలకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు.

డీఎం: మార్క్‌ఫెడ్ ద్వారా ఇప్పటి వరకు మొక్కజొన్న, మినుము కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. మరో వారం రోజుల్లో కంది కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేస్తున్నాం

క్వింటాలు కందికి మద్దతు ధర రూ.5,450 చొప్పున నిర్ణయించడం జరిగింది. జిల్లాలో కామారెడ్డి, సదాశివనగర్, తాడ్వాయి, గాంధారి, మద్నూర్, బిచ్‌కుంద, జుక్కల్, పిట్లం, హన్మాజీపేటలో ఏర్పాటు చేయడం జరుగుతుంది.

న్యూ: కంది కొనుగోలు కేంద్రాల నిర్వహణకు గడువు ఎంత.. ఏ, బీ గ్రేడ్‌లు ఉన్నాయా ?


డీఎం: కేంద్ర ప్రభుత్వం నిబంధనల మేరకు జనవరి 30 వరకు మాత్రమే కంది కొనుగోలుకు గడువుంది. రాష్ట్ర మంత్రులు హరీష్‌రావు, పోచారం శ్రీనివాస్‌రెడ్డిల చొరవతో మార్చి 31 వరకు గడువు పెంచడం జరిగింది. అప్పటి వరకు కంది కొనుగోలు కేంద్రాలను కొనసాగిస్తాం. ఏ గ్రేడ్ మాత్రమే కొనుగోలు చేస్తాం.

న్యూ: మొక్కజొన్న కొనుగోలు విషయంలో ఏ గ్రేడ్ తప్ప, బీ గ్రేడ్ రకం లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడ్డారు. మరికొందరు ఇబ్బందులు పడుతున్నారు వారి పరిస్థితి ఏమిటి ?

డీఎం: ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏగ్రేడ్ మాత్రమే కొనుగోలు చేస్తున్నాం. క్వింటాలు మొక్కజొన్నకు రూ. 1425 చొప్పున మద్దతు ధర

న్యూ: మొక్కజోన్న కేంద్రాలు ఎన్ని ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు ఎంత కొనుగోలు చేశారు.?

డీఎం: జిల్లాలో 29 కేంద్రాల ద్వారా మొక్కజొన్నలను కొనుగోలు చేయడం జరిగింది. ఇప్పటి వరకు 60 వేల క్వింటాళ్లను కొనుగోలు చేశాం. అయితే డిసెంబర్ 31వ తేదీతో గడువు ముగిసింది. తాడ్వాయి మండలం మినహాయించి జిల్లా అంతటా మొక్కజొన్న కేంద్రాలను నిలిపేశాం. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాడ్వాయి మండలంలో మరో 20 రోజుల పాటు కేంద్రాలను కొనసాగిస్తున్నాం.



చెల్లించడం జరుగుతుంది. బీగ్రేడ్ రకం కోసం గాకుండా రైతులు నమూనా పరీక్షలు చేయించుకోవడం ద్వారా నాణ్యత తెలిసింది. తాడ్వాయిలోను అదే విధంగా ముందు పరిశీలన చేయిస్తున్నాం. బీ గ్రేడ్ రకం కోసం రైతులు ఎలాంటి ఇబ్బందులు పడొద్దు.

ప్ర: కొనుగోలు కేంద్రాల ద్వారా మినుములను ఎంత కొనుగోలు చేశారు.

డీఎం: జిల్లాలో జుక్కల్, బిచ్‌కుంద, మద్నూర్‌లలో మూడు చోట్ల మినుము కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. 32 వేల క్వింటాళ్ల మినుములను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడం జరిగింది. నాణ్యమైన మినుములకు క్వింటాలుకు రూ. 5,400 చొప్పున మద్దతు ధర చెల్లించడం జరిగింది.



అధికారులు జప్తు చేసిన ట్రాక్టర్

కేజీవీల్స్‌తో రోడ్లు ధ్వంసం

ఎల్లారెడ్డి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని రోడ్లపై యథేచ్ఛగా కేజీవీల్ ట్రాక్టర్లు తిప్పడంతో తారు రోడ్లు ధ్వంసమవుతున్నాయని ఆర్అండ్‌బీ ఏఈ శ్రీకాంత్ అన్నారు. శనివారం ఎల్లారెడ్డి మండలంలో తారురోడ్డుపై కేజీవీల్స్‌తో తిరిగుతున్న ట్రాక్టర్లును అధికారులు సీజ్ చేశారు. పట్టుకున్న ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులకు అప్పగించారు. పదికాలాలపాటు మన్నికగా ఉండాల్సిన తారురోడ్లు కేజీవీల్ ట్రాక్టర్లతో పాడవుతాయన్నారు. రోడ్లను కాపాడుకోవాలని సూచించారు. రోడ్లపై కేజీవీల్ ట్రాక్టర్లు కనపడితే కేసులు నమోదు చేయడంతోపాటు వాటిని జప్తు చేస్తామని హెచ్చరించారు.

ఏఎస్సైలుగా బాధ్యతల స్వీకరణ

రామారెడ్డి, న్యూస్‌టుడే: మండల ఠాణాలో ఏఎస్సైలుగా గణపతి, అశోక్‌లు శనివారం బాధ్యతలను స్వీకరించారు. గణపతి బిక్కనూర్‌లో, అశోక్ కామారెడ్డిలోని ఎన్ఐబీలో విధులు నిర్వహించి బదిలీ పై రామారెడ్డి వచ్చారు. నూతనంగా వచ్చిన అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.

వసతుల కల్పనకు కృషి చేయాలి

తాడ్వాయి, న్యూస్‌టుడే: గ్రామ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం ఆయా పాఠశాలల కమిటీ సభ్యులు కృషి చేయాలని ఎంఈవో రామస్వామి తెలిపారు. శనివారం తాడ్వాయి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలతోపాటు కస్తూర్బా పాఠశాలల కమిటీ సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యాకమిటీ నిర్వాహకుల తీరుపై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి బడికి వచ్చే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు.

సేంద్రియ ఎరువులను వినియోగించాలి

రామారెడ్డి, న్యూస్‌టుడే: రైతులు సేంద్రియ ఎరువులను వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని ఏడీఏ రత్నాకుమారి తెలిపారు. శనివారం రామారెడ్డిలో గ్రామీణ విత్తనోత్పత్తి పథకం, ప్రధానమంత్రి కృషి యోజన, జాతీయ ఆహార భద్రత పథకంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం పంటల మార్పిడి తప్పనిసరిగా చేయాలని సూచించారు. వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడి, మత్స్య, పట్టు పరిశ్రమలకు రైతులకు 50 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. డ్రిప్, స్ప్రింక్లర్స్ పరికరాలను రాయితీపై అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టుకుని అధిక దిగుబడులు సాధించాలన్నారు. కార్యక్రమంలో మండల రైతు సమన్వయ కన్వీనర్ నారాయణరెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు రాజేశ్వర్‌రావు, సొసైటీ ఛైర్మన్ దశరథ్‌రెడ్డి, ఏవో హరీశ్ కుమార్, ఏఈవోలు పాషా, ప్రణీత పాల్గొన్నారు.



రామారెడ్డిలో మాట్లాడుతున్న ఏడీఏ రత్నాకుమారి

ప్రతి మహిళా ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

నాగిరెడ్డిపేట, న్యూస్‌టుడే: మండలంలోని మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా ఐబీ డీపీఎం సుధాకర్ అన్నారు. శనివారం మండల ఐకేపీ కార్యాలయంలో వీఏవోలతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి సంఘం నెలలో రెండు పర్యాయాలు సమావేశాలు ఏర్పాటు చేసుకునేలా చూడాలన్నారు. అర్హులైన మహిళా సభ్యులకు బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి రుణాలను అందేట్లు చూడాలి. తీసుకున్న రుణాలు వందశాతం రికవరీ అయ్యేట్లు వీవోఏలు బాధ్యత వహించాలన్నారు. గ్రామాల్లో నిలిచిపోయిన సంఘాలను తిరిగి పునరుద్ధరించాలని తెలిపారు. సంఘాలలో లేని నిరుపేద మహిళలతో కొత్త సంఘాలను ఏర్పాటు చేసి రుణాలను అందజేయాలన్నారు. ప్రతి సంఘం ఏ-గ్రేడ్, బీ-గ్రేడ్‌లో ఉండేలా చూడాలన్నారు. సమావేశంలో స్త్రీనిధి ఏజీఎం శ్రీనివాస్, ఏపీఎం జగదీష్, మండల సమాఖ్య అధ్యక్షురాలు బాలమణి, స్త్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ సాధన, సీసీలు దత్తు, రమేష్, నారాయణ, శ్రీనివాస్ రెడ్డి, రషీద్, బాలపోచయ్య, సుజాత, రాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ఐబీ డీపీఎం సుధాకర్

బస్సు పాసుల అందజేత

ఎల్లారెడ్డి, న్యూస్‌టుడే: దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు బస్సు పాసులను అందజేస్తున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. శనివారం ఎలారెడ్డి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో దివ్యాంగులకు బస్సుపాసులను అందజేశారు. జిల్లా కేంద్రంకు వచ్చి పాసులు తీసుకునేందుకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని గుర్తించి నేరుగా వారి వద్దకు వచ్చి పాసులు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. సదరం ధ్రువీకరణ పత్రాలు ఉన్న వారు బస్సు పాసులు తీసుకోవాలన్నారు. స్థానికంగా కేంద్రం ఏర్పాటు చేయడంపై దివ్యాంగులు హర్షం వ్యక్తం చేశారు.



బస్సు పాసులను అంజేస్తున్న అధికారులు



మహిళ కడుపులో నుంచి తొలగించిన కణితి

శస్త్ర చికిత్స చేస్తున్న వైద్యులు

మహిళ కడుపులో 5.5 కిలోల కణితి

ఎల్లారెడ్డి, న్యూస్‌టుడే: మండలం కొట్టాల్ గ్రామానికి చెందిన లింగవ్వ కడుపులో నుంచి 5.5 కిలోల కణితిని ఎల్లారెడ్డి ఆసుపత్రి వైద్యులు రవీంద్రమోహన్ శనివారం శస్త్ర చికిత్స ద్వారా తొలగించారు. లింగవ్వ గత నాలుగేళ్లుగా కడుపు నొప్పితో బాధపడుతున్నట్లు తెలిపారు. ఆమెకు స్కానింగ్ తీయగా కడుపులో కణితి ఉన్నట్లు గుర్తించిన వైద్యులు శస్త్ర చికిత్స చేసినట్లు పేర్కొన్నారు.

ఇంకుడు గుంతల చెక్కుల పంపిణీ

శెట్‌పల్లిసంగారెడ్డి(లింగంపేట), న్యూస్‌టుడే: మండలంలోని శెట్‌పల్లి సంగారెడ్డి గ్రామంలో శనివారం ఇంకుడుగుంతల చెక్కులను సర్పంచి బన్నిసక్రు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత ఏడాదిలో ఇళ్లలో తవ్వుకున్న ఇంకుడుగుంతలకు ప్రభుత్వం అందించిన ప్రోత్సాకాల చెక్కులను అందజేసినట్లు పేర్కొన్నారు. 54 మంది లబ్ధిదారులకు రూ. 1.52లక్షల చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచి బిట్లసా

ఎల్లారెడ్డి

నేడు ఎమ్మెల్యే పర్యటన

లింగంపేట, న్యూస్‌టుడే: మండలంలోని బాణాపూర్ గ్రామంలో ఆదివారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి పర్యటించనున్నట్లు తెరాస మండలాధ్యక్షుడు ఎల్లమయ్య శనివారం ప్రకటనలో తెలిపారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనం, వ్యవసాయ గిడ్డంగి తదితర అభివృద్ధి పనులును ప్రారంభిస్తారని పేర్కొన్నారు. మండల తెరాస నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

పల్స్‌పోలియో పై అవగాహన

సదాశివనగర్, న్యూస్‌టుడే: పల్స్‌పోలియో కార్యక్రమంపై వైద్యుడు చంద్రశేఖర్ శనివారం అవగాహన కల్పించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ, ఆరోగ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో 0- 5 ఏళ్ల లోపు పిల్లలందరికి చుక్కల మందును వేయాలని సూచించారు. ఈ నెల 28, 29, 30 తేదీల్లో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. మండలంలో 25 పల్స్‌పోలియో కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. మండలంలో 3174 మంది పిల్లలకు చుక్కల మందు వేయడానికి అర్హత గల వారిని గుర్తించామన్నారు. సమావేశంలో పర్యవేక్షకులు శ్రీనివాస్‌రెడ్డి, రాజశ్రీ, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

నగర పంచాయతీగా ఏర్పాటు చేయాలని తీర్మానం


గ్రామసభలో మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు


ఇస్సన్నపల్లిలో గ్రామసభకు హాజరైన ప్రజలు

ఎల్లారెడ్డి, న్యూస్‌టుడే: ఎల్లారెడ్డి మేజర్ పంచాయతీని నగర పంచాయతీగా మార్చాలని గ్రామసభలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. శనివారం ఎల్లారెడ్డి గ్రామపంచాయతీలో సర్పంచి దేవేందర్ అధ్యక్షతన సభ నిర్వహించారు. ఎల్లారెడ్డి పట్టణంలో 2011 జనాభా ప్రకారం 15 వేలు ఉండగా ఇప్పుడు ఇంకా పెరిగిందన్నారు. నగర పంచాయతీ ఏర్పాటుతో మరింతగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకంలో డంపింగ్ యార్డులు నిర్మించాలన్నారు. చెత్త సేకరణకు 40 బుట్టలు ఏర్పాటు చేయాలన్నారు. స్వచ్ఛగ్రామంగా మార్చేందుకు వంద శాతం మరుగుదొడ్లు నిర్మించుకోవాలని కోరారు. పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు ఇంటి పన్నులను చెల్లించి గ్రామాభివృద్ధికి పాటు పడాలని కోరారు. సమావేశంలో ఎంపీపీ నక్కగంగాధర్, జడ్పీటీసీ సభ్యుడు సామేల్, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారించాలి

ఇస్సన్నపల్లి(రామారెడ్డి): రామారెడ్డి మండలం ఇస్సన్నపల్లి గ్రామంలో శనివారం సర్పంచి మణెమ్మ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. ప్రధానంగా నీటి ఎద్దడిని నివారించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ.. మరుగుదొడ్లను ప్రతి ఒక్కరూ నిర్మించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బాలయ్య, పంచాయతీ కార్యదర్శి సవిత, గంగాధర్, భూమయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి


బాధితులను పరామర్శిస్తున్న సుభాష్‌రెడ్డి

గాంధారి, న్యూస్‌టుడే: ఎలుగుబంటి దాడిలో గాయపడిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ నాయకుడు సుభాష్ రెడ్డి అన్నారు. శనివారం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఆయన పరామర్శించారు. బాధితుల ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారికి మందుల ఖర్చు నిమిత్తం రూ. వెయ్యి చొప్పున అయిదుగురికి ఆర్థిక సాయం చేశారు. ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలన్నారు. అటవీ శాఖ తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ఆయన వెంట తెరాస మండలాధ్యక్షుడు బాలయ్య, తూర్పు రాజు, శంకర్, రాజు, సాయికుమార్, రమేష్, భాగ్య హరిలాల్, మదర్ తదితరులున్నారు.

వంద శాతానికి కృషి చేయాలి

నాగ్లూర్(గాంధారి), న్యూస్‌టుడే: గ్రామాల్లో వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణానికి సిబ్బంది కృషి చేయాలని ఎంపీడీవో సాయాగౌడ్ అన్నారు. శనివారం మండలంలోని నాగ్లూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న మరగుదొడ్లను పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలని వంద శాతం నిర్మాణాలు పూర్తి చేసి గ్రామాన్ని ఆదర్శంగా మార్చాలని సూచించారు.

ఆర్గొండ(తాడ్వాయి): ప్రతి ఒక్కరు మరగుదొడ్డి నిర్మాణాలు పూర్తి చేయాలని సర్పంచి రవి అన్నారు. శనివారం నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. గ్రామంలో ప్రతి ఒక్కరి సహకారంతోనే గ్రామాన్ని ఓడీఎఫ్ గ్రామంగా ప్రకటించుకుందామన్నారు. రూ. 25లక్షతో సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణం కోసం ప్రతిపాదనలు చేశామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగాధర్, గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదవాలి

లింగంపేట, న్యూస్‌టుడే: విద్యార్థులు కష్టపడికాకుండా ఇష్టపడి చదవాలని ఎంఈవో రామస్వామి అన్నారు. శనివారం లింగంపేట మండలం నల్లమడుగు ఉన్నత పాఠశాలలో పదో విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులు ఇష్టంతో ప్రణాళికబద్ధంగా చదివినట్లయితే ఉన్నత స్థానాలకు వెళ్తారన్నారు. విద్యార్థుల ప్రగతికి తల్లిదండ్రులు సహకారం అందిచాలన్నారు. ఉన్నత మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి నారాయణ, ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాలస్వామి తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న ఎంఈవో రామస్వామి

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం


సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

సదాశివనగర్, న్యూస్‌టుడే: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. సదాశివనగర్ మండలం పద్మాజీవాడి వద్ద కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెరాస ప్రభుత్వం ప్రజావ్యతిరేఖ విధానాలను అవలంభిస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు తెరాస ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. కాంగ్రెస్‌ను గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలని తెలిపారు. గ్రామ, మండల స్థాయి కమిటీలను కొత్తగా వేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఇందులో శాసనమండలి విపక్ష నేత షబ్బీర్ అలీ, మాజీ ఎంపీ మధుయాష్కీ, నాయకులు నల్లమడుగు సురేందర్, వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి, సదాశివనగర్, గాంధారి మండలాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, బాలయ్య, గంగారెడ్డి, నాగాగౌడ్, సాయిలు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం


సదాశివనగర్‌లో కేసీఆర్ కిట్ పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

సదాశివనగర్, న్యూస్‌టుడే: నిరుపేదలకు కేసీఆర్ కిట్ వరంగా మారిందని జడ్పీటీసీ సభ్యుడు రాజేశ్వర్‌రావు అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేసీఆర్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ ఆస్పత్రుల్లో కేసీఆర్ కిట్ ఇవ్వడం వల్ల ప్రసవాల సంఖ్య పెరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల మహిళలకు ప్రయోజనం చేకూరుతోందన్నారు. ఇందులో ఎంపీపీ విజయ, ఎంపీటీసీ సభ్యురాలు గౌడవేణి లక్ష్మి, సర్పంచి గంగమణి, వైద్యుడు చంద్రశేఖర్, ఆరోగ్య పర్యవేక్షకులు శ్రీనివాస్ రెడ్డి, రాజశ్రీ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి

ఎల్లారెడ్డి, న్యూస్‌టుడే: ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని తెరాస మండల నాయకుడు విద్యాసాగర్ అన్నారు. శనివారం ఎల్లారెడ్డిలో తెరాస మండల సమావేశం నిర్వహించారు. రైతులకు 24 గంటల పాటు విద్యుత్తు సరఫరా చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్తును అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులకు అన్ని పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ నక్కగంగాధర్, జడ్పీటీసీ సామేల్, శ్రీనివాస్, సాయగౌడ్, వెంకటేశం, రఫీక్, షెకావత్ తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డి: ప్రభుత్వం అందిస్తున్న 24 గంటల ఉచిత విద్యుత్తు రైతులకు మేలు చేకూరుతుందని తెరాస మండలాధ్యక్షుడు రాజిరెడ్డి అన్నారు. సోమవారం గొల్లపల్లిలో తెరాస మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం పథకాలను ప్రవేశపెడుతుందని పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధి పనులపై కార్యకర్తల ద్వారా అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో నాయకులు నారాయణరెడ్డి, కృష్ణయాదవ్, యాదగిరి, రవి, శ్రీశైలం, సిద్ధిరాములు, చందర్ తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి: తెరాస ప్రభుత్వం రైతులకు 24 గంటల కరెంట్ ఇస్తుందని మార్కెట్ కమిటీ ఛైర్మన్ అంబీరు శ్యాంరావు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం తాడ్వాయి మండల కేంద్రంలోని తెరాస కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. వ్యవసాయ పెట్టుబడుల కోసం ప్రభుత్వం ఎకరానికి రూ. 4వేల చొప్పున రెండు విడుతలుగా రూ. 8వేలను అందజేయనుందన్నారు. ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి సహకారంతో ప్రతి గ్రామంలో సీసీ రహదారులు, మురుగు కాల్వలు నిర్మాణం కోసం ప్రభుత్వ నిధులు మంజూరుకానున్నాయన్నారు. మండల కేంద్రంలోని శబరిమతాజీ ఆశ్రమం సమీపంలో ఉన్న చెరువు అభివృద్ధి కోసం 35 మంది రైతులు 16.5 ఎకరాల భూములను నష్టపోవాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వంతో చర్చించి ఒక్కో ఎకరానికి రూ. 6.5 లక్షల చొప్పున నష్టపరిహారం అందించే విధంగా ఎమ్మెల్యే జిల్లా అధికారులతో చర్చిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో జిల్లా నాయకులు నర్సరెడ్డి, కిష్టాగౌడ్, కిష్టారెడ్డి, గోపాల్‌రావు, నర్సింలు, బాల్‌రాజగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


ఎల్లారెడ్డిలో తెరాస మండల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

పశువులకు వ్యాధినిరోధక టీకాలు

లింగంపేట, న్యూస్‌టుడే: పశువులకు వ్యాధినిరోధక శక్తి పెండానికి టీకాలను వేస్తున్నట్లు పశుసంవర్ధకశాఖ జేడీ అంజయ్య అన్నారు. శనివారం లింగంపేట మండలం మెంగారం గ్రామంలో పశువులకు గాలికుంటు టీకాలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..మెంగారంలో 96 బర్రెలకు, 36 ఆవులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలను వేసినట్లు పేర్కొన్నారు. గొర్రెలకు, మేకలకు రోగం వస్తే సంచార పశువైద్యశాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఆయన వెంట సిబ్బంది పర్వయ్య, ఎజాజ్, రమేష్ తదితరులు ఉన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

లింగంపేట, న్యూస్‌టుడే: మండల కేంద్రలంలోని శ్రీసాయి ఎరువుల దుకాణంలో తనిఖీలు చేపట్టినట్లు ఏవో సాయిరమేష్ తెలిపారు. ఈ సందర్భంగా దుకాణంలో రికార్డులను, ఎరువుల వివరాలను నమూనాలను సేకరించినట్లు పేర్కొన్నారు. ఆయన వెంట ఏఈవో సాయికిరణ్, దుకాణం యజమాని యాదగిరి ఉన్నారు.

బాన్సువాడ

కార్యదర్శుల కార్యవర్గం ఎన్నిక

కోటగిరి, న్యూస్‌టుడే: కోటగిరి మండలంలోని పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. సంఘం మండల అధ్యక్షుడిగా రవి కుమార్, ఉపాధ్యక్షుడిగా రాజేందర్ రావు, కార్యదర్శిగా సాయిలు, సహాయ కార్యదర్శిగా బాల్‌రాజ్, కోశాధికారిగా రాజేందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నస్రుల్లాబాద్‌కు ఇద్దరు వీఆర్‌వోలు

నస్రుల్లాబాద్, న్యూస్‌టుడే: నస్రుల్లాబాద్ మండలానికి పదోన్నతిపై ఇద్దరు వీఆర్‌వోలు వచ్చారని శనివారం తహసీల్దార్ సంజయ్ రావ్ తెలిపారు. నిజామాబాద్‌లో వీఆర్‌ఏలుగా పని చేస్తున్న సందీప్, శ్రీనివాస్‌లు పదోన్నతిపై మండలానికి వచ్చారన్నారు. సందీప్‌కు మైలారం, శ్రీనివాస్‌కు బొమ్మన్‌దేవ్‌పల్లి వీఆర్‌వోలుగా కేటాయించామన్నారు.

ట్యాంకుల నిర్మాణంలో నిర్లక్ష్యం

కొరవడిన పర్యవేక్షణ • నీళ్లు పట్టించకుండానే వేగంగా పనులు • వేధిస్తున్న మేస్త్రీల కొరత

న్యూస్‌టుడే, బీర్కూర్


ఇంటింటికి శుద్ధజలం అందించే లక్ష్యంతో అమలు చేసిన మిషన్ భగీరథ పథకంలో భాగంగా గ్రామాలకు నీటిని సరఫరా చేసేందుకు నిర్మిస్తున్న ట్యాంకు నిర్మాణ పనులు నిర్లక్ష్యంగా సాగుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ కొరవడంతో ట్యాంకు నిర్మాణంలో జాప్యం జరుగుతోంది. గతేడాది డిసెంబర్‌లో ఇంటింటికి నల్లా కనెక్షన్లు ఇచ్చి నీరందిస్తామన్న హామీ అమలుకు నోచుకోలేదు. ట్యాంకు నిర్మాణ పనులతో పాటు అంతర్గత పైపులైన్ల నిర్మాణం ఆగి సాగుతోంది.

● బాన్సువాడ నియోజకవర్గంలోని పాత మండలాల ప్రకారం బీర్కూర్, బాన్సువాడ, వర్ని, కోటగిరి మండలాలకు 43 ట్యాంకులు మంజూరయ్యాయి. ఇప్పటి వరకు కేవలం 26 ట్యాంకులు పూర్తయ్యాయి. మిగతా 17 ట్యాంకు నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీనికి తోడు 10 సంపులు మంజూరయితే ఇప్పటికి 7 పూర్తి చేశారు.

● కొన్ని గ్రామాల్లో ట్యాంకు నిర్మాణ పనులు ప్రారంభించి నెలలు గడస్తోన్న ఇంకా పూర్తి కాలేదు. పది కాలాల పాటు నిలిచేలా ట్యాంకులను బలంగా నిర్మించాల్సి ఉండగా నిర్మిస్తే చాలు అన్న చందంగా తమ పని పూర్తయినట్టేనన్నట్లుగా చకచకా పనులు సాగిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

● పలు గ్రామాల్లో నీటి ట్యాంకుల నిర్మాణ పనులను ఆలస్యంగా చేపట్టిన గుత్తేదారులు సమయం లేదని వేగంగా పనులు కానిస్తున్నారు. ఆ క్రమంలో నిర్మిస్తున్న సిమెంటు పనులకు నీళ్లు పెట్టకుండా (క్యూరింగ్ చేయకుండా) నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ట్యాంకు నిర్మించేటప్పుడు భూమి లోపల నిర్మించిన సిమెంటు దిమ్మెలను కనీసం వారం రోజుల పాటు తడపాల్సి ఉంది. మూడు నాలుగు రోజుల్లోనే మట్టి పూడ్చి హడావుడిగా పనులు చేసుకుంటు వెళుతున్నారు.

● ఈ నిర్మాణాలను త్వరితగతిన నిర్మించాలని ప్రభుత్వం అధికారులపై ఒత్తిడి పెంచినా ప్రయోజనం శూన్యమే అనిపిస్తుంది. ట్యాంకుల నిర్మాణానికి గుత్తేదార్లు ముందుకు రాక వీటి నిర్మాణానికి అవసరమైన నైపుణ్యం కలిగిన తాపీ మేస్త్రీలు లభించక ఎక్కడి పనులు అక్కడే అన్నట్లుగా కనిపిస్తున్నాయి.


చించోల్లిలో నత్తనడకన సాగుతున్న ట్యాంకు పనులు


అన్నారంలోనూ జాప్యమే


మిర్జాపూర్‌కు వెళ్లే దారిలో..

ట్యాంకు పనులు వేగంతం చేసేలా చర్యలు

చౌదరిబాబు- మిషన్ భగీరథ, ఈఈ, బాన్సువాడ

గ్రామాల్లో నిర్మిస్తున్న ట్యాంకు నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకుంటాం. ట్యాంకు పనుల్లో నాణ్యత లోపించకుండా ఎప్పటికప్పుడు నీటిని పట్టిస్తాం. పనులు పర్యవేక్షిస్తూ నాణ్యతగా జరిగేలా చూస్తాం.

ఎల్‌ఈడీ దీపాలు ఏర్పాటు చేయాలి


హన్మాజీపేట్ గ్రామసభలో మాట్లాడుతున్న కార్యదర్శి రాము

హన్మాజీపేట్(బాన్సువాడ గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని హన్మాజీపేట్ గ్రామంలో శనివారం సర్పంచి సంగ్రాంనాయక్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి రాము మూడు నెలలకు సంబంధించిన ఆదాయ వ్యయాలను చదివి వినిపించారు. గ్రామంలో ఎల్‌ఈడీ దీపాలు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు సభ దృష్టికి తీసుకొచ్చారు. 14వ ఆర్థిక సంఘం నిధులతో గ్రామంలో అవసరమైన చోట మురుగు కాలువల నిర్మాణాన్ని చేపట్టాలని తీర్మానించారు. సభలో ఉపసర్పంచి సాయిరాం, ఎంపీటీసీ సభ్యుడు గంగారాం, సుధాకర్‌రెడ్డి, సుభాష్, బోనాల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ ప్రభుత్వ ఉద్యోగుల హక్కు


మాట్లాడుతున్న సత్యనారాయణ

తాడ్కోల్(బాన్సువాడ గ్రామీణం), న్యూస్‌టుడే: పదవీ విరమణ పొందిన తర్వాత లభించే పింఛన్ ప్రభుత్వ ఉద్యోగుల హక్కు అని టీటీఎఫ్ పట్టణ అధ్యక్షుడు సత్యనారాయణ అన్నారు. శనివారం మండలంలోని తాడ్కోల్ ఉన్నత పాఠశాలలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు. సీపీఎస్‌తో ప్రభుత్వ ఉద్యోగుల భద్రత కరవైందన్నారు. పీఆర్సీని వెంటనే ప్రకటించాలని, ఏకీకృత సర్వీసు రూల్స్‌ను త్వరగా ఆమోదించి ఖాళీలను భర్తీ చేయాలన్నారు. ఆదివారం గజ్వేల్‌లో నిర్వహించే ఆయుత ధర్మదీక్షకు సీపీఎస్ ఉద్యోగులందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో టీటీఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి అనిల్‌కుమార్, సాయిలు, నర్సింలు, శ్రీనివాస్, మచ్చేందర్ పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు టీకాలు

పోచారం(బాన్సువాడ గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని పోచారం, పోచారం తండాలో శనివారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. 584 పశువులకు టీకాలు వేసినట్లు సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి అంజవ్వ, ఎంపీటీసీ సభ్యుడు విజయ్‌గౌడ్, వీఎల్‌వో నారాయణ, గంగారాం, పాండురంగ, గోపాలమిత్ర ప్రవీణ్ పాల్గొన్నారు.

8న బాన్సువాడ గ్రామసభ

బాన్సువాడ పట్టణం, న్యూస్‌టుడే: బాన్సువాడ గ్రామ సభ ఈ నెల 8న నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. సర్పంచి దొనకంటి వాణి అధ్యక్షతన జరిగే ఈ గ్రామసభకు అధికారులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఉపకార వేతనాలను విడుదల చేయాలి

బాన్సువాడ గ్రామీణం, న్యూస్‌టుడే: పెండింగ్‌లో ఉన్న బోధనా రుసుమును వెంటనే విడుదల చేయాలని భారతీయ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు బాలునాయక్ డిమాండ్ చేశారు. శనివారం బాన్సువాడ ఎస్ఆర్ఎన్‌కేలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉపకార వేతనాలు, బోధనా రుసుము విడుదల కాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సమావేశంలో నాయకులు కిరణ్, శ్రీను, రమేశ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల పింఛన్ పెంచాలి

బాన్సువాడ పట్టణం, న్యూస్‌టుడే: వికలాంగుల పింఛన్ రూ.5 వేలకు పెంచాలని జాతీయ వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి అడివయ్య డిమాండ్ చేశారు. శనివారం బాన్సువాడలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల పింఛన్ రూ.1500 నుంచి రూ.5 వేలకు పెంచాలని ఈ నెల 22న అన్ని కలెక్టరేట్‌ల ముట్టడి కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణంలో వికలాంగులకు 5 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. కార్యక్రమంలో జాతీయ వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు పొట్టి గంగాధర్, మారుతి, సాయిరాం, గంగాధర్‌చారి, హన్మాండ్లు, మేఘమాల, రాజేశ్వరి తదితరులున్నారు.


మాట్లాడుతున్న అడివయ్య

అభివృద్ధి పనులకు తీర్మానం

బీర్కూర్, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం సర్పంచి దూలిగ నర్సయ్య అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. పగలు వెలుగుతున్న వీధి దీపాల కట్టడికి బోర్డులు ఏర్పాటు చేయాలని, 11వ వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, 9వ వార్డులో కల్వర్టుల నిర్మాణం చేపట్టేందుకు పాలకవర్గం తీర్మానం చేసింది. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాదగిరి, బిల్ కలెక్టర్ సాయి, తెరాస మండలాధ్యక్షుడు రఘు, తెరాస నాయకులు నాందేవు, నర్ర సాయిలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

నాచుపల్లి(నస్రుల్లాబాద్): నస్రుల్లాబాద్ మండలం నాచుపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన గ్రామసభకు ప్రజలు గైర్హాజరు కావడంతో వెలవెలబోయింది. దీంతో అధికారులు సైతం గ్రామ సభకు వచ్చామా.. వెళ్లామా.. అన్నట్లుగా అరగంటలో ముగించారు. ఈ గ్రామ సభకు ప్రత్యేక అధికారి శ్రీలత సైతం హాజరు కాకపోవడం గమనార్హం. ఈ నెల 4వ తేదీన నిర్వహించిన సభకు ప్రజలు రాకపోవడంతో 12 గంటల వరకు చూసి వాయిదా వేశారు. శనివారం మళ్లీ గ్రామ సభ నిర్వహించినప్పటికీ గ్రామ ప్రజలు ముగ్గురు మాత్రమే హాజరయ్యారు. దీంతో గ్రామ సభలో ప్రజలు లేక వెలవెలపోయింది.


బీర్కూల్‌లో తీర్మానం చేస్తున్న గ్రామసభ సభ్యులు

శ్రీవారికి వెండి అభయహస్తాలు

బీర్కూర్, న్యూస్‌టుడే: బీర్కూర్ శివారులోని తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానంలోని శ్రీవారికి వెండి అభయహస్తాలను అందజేశారు. తిమ్మాపూర్ గ్రామానికి చెందిన అచ్చయమ్మ రూ.45 వేల అభయహస్తాలను ఆలయ కమిటీ మేనేజర్ కృష్ణరెడ్డికి శనివారం అందజేశారు. కార్యక్రమంలో అచ్చయమ్మ కుటుంబ సభ్యులు, పురోహితులు పాల్గొన్నారు.

బీర్కూర్: బీర్కూర్ శివారులోని వెంకన్న కొండపై శనివారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. శ్రీవారిని దర్శించుకునేందుకు భక్తులు ఉదయాన్నే బారులు తీరారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం సుప్రభాతం, ఆరాధన, అష్టోత్తర శతనామ పూజలు చేశారు. పలువురు భక్తులు శ్రీవారికి తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో పూజారులు రామకృష్ణశాస్త్రి, నంద కిషోర్ పాల్గొన్నారు.


మేనేజర్ కృష్ణారెడ్డికి వెండి అభయహస్తాలు అందజేస్తున్న అచ్చయమ్మ

బాన్సువాడ

9న ఎస్టీ అభ్యర్థులకు ముఖాముఖి

బాన్సువాడ గ్రామీణం, న్యూస్‌టుడే: ఎస్టీ కార్పొరేషన్‌లో రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 9వ తేదీన మండల పరిషత్ కార్యాలయంలో ముఖాముఖి నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు సంబంధిత ధ్రువపత్రాలతో హాజరుకావాలని కోరారు.

ఎందుకింత నిర్లక్ష్యం..



వర్ని నుంచి నిజామాబాద్ వెళ్లే దారిలో ప్రమాదకర మూలమలుపు



బాన్సువాడకు వెళ్లే దారిలో

వర్ని, (రుద్రూర్), న్యూస్‌టుడే: మూలమలుపుల్లో ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనబడకపోవడంతో రోడ్డు ప్రమాదాలు జరిగి ఎందరో మృత్యువాత పడుతున్నారు. బాన్సువాడ పట్టణం నుంచి వర్ని, నిజామాబాద్, బోధన్ పట్టణానికి వెళ్లే ప్రధాన రహదారుల్లో మూలమలుపులతో ఇబ్బందులు తప్పడం లేదు. ఈ ప్రాంతాల్లో ప్రతి వారం ఏదో ఒక ప్రమాదం జరుగుతూనే ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మలుపుల ప్రాంతాల్లో వేగ నిరోధకాలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులను కోరినా పట్టించుకోవడంలేదంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.



బోధన్‌కు వెళ్లే దారిలో మూలమలుపు



బోర్లం క్యాంప్ గురుకుల పాఠశాలలో జ్ఞాపిక అందజేస్తున్న ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి

అంబేడ్కర్ ఫెలోషిప్ గ్రహీతకు సన్మానం

బోర్లం క్యాంప్(బాన్సువాడ గ్రామీణం), న్యూస్‌టుడే: ఆశయ సాధన సేవా సమితి వ్యవస్థాపకులు, అంబేడ్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత సందుల గంగారాంకు శనివారం మండలంలోని బోర్లం క్యాంప్ బాలికల గురుకుల పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచి నర్సింలు మాట్లాడుతూ.. పదేళ్లుగా చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాలను గుర్తించిన భారతీయ దళిత సాహిత్య సంస్థ దిల్లీలో అంబేడ్కర్ ఫెలోషిప్ అవార్డు అందజేశారన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజాభివృద్ధిలో తనవంతు పాత్ర పోషించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి, దేవేందర్ రెడ్డి, బంగారు మైశయ్య, కాశీరాం, వాసంతి, పద్మావతి, నవీన్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

నగదు రహిత లావాదేవీలు శ్రేయస్కరం

బీర్కూర్, న్యూస్‌టుడే: నగదు రహిత లావాదేవీలు జరపడం శ్రేయస్కరమని బీర్కూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ సతీష్ అన్నారు. శనివారం బీర్కూర్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో మహిళా సంఘాలకు నగదు రహిత లావాదేవీలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగదు రహిత లావాదేవీలు జరపడంతో నల్లధనం, అవినీతి నిర్మూలించిన వారవుతారన్నారు. దీంతో పాటు దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కృషి చేయడంలో భాగస్వాములుగా నిలుస్తారని చెప్పారు. బ్యాంకుకు వెళ్లి సమయాన్ని వృథా చేసుకోకుండా నగదు రహిత లావాదేవీలు చేయాలన్నారు. అనంతరం ఏటీఎం కార్డు, మొబైల్ నెట్ బ్యాంకింగ్, నగదు రహిత యంత్రాలను ఏవిధంగా వినియోగించాలో ప్రయోగాత్మకంగా చేసి చూయించారు. ప్రధాన మంత్రి జీవన్‌జ్యోతి బీమా, సురక్ష బీమాలను ప్రతి ఖాతాదారుడు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచి నాగమణి, సీసీ భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ సతీష్

ముదిరాజ్ యువతకు ఉపాధావకాశాలు కల్పించాలి

సంగోజీపేట్(బాన్సువాడ గ్రామీణం), న్యూస్‌టుడే: ముదిరాజ్ యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లభించక అన్యాయం జరుగుతోందని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు విఠల్ పేర్కొన్నారు. శనివారం మొండిసడక్ నుంచి సంగోజీపేట్ గ్రామం వరకు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముదిరాజ్‌లకు ప్రభుత్వం నయాపైసా ఖర్చు చేయలేదని, ఆర్థికంగా ఎంతో వెనుకబడి ఉన్నారన్నారు. బీసీ 'ఏ'లోకి మార్చకపోవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని, రాజకీయ పార్టీలు స్పందించి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించకపోతే రాబోయే రోజుల్లో మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. ప్రతి ఒక్కరు ఐకమత్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచి సాయిలు, రాసాలం సాయిలు, మండల ఉపాధ్యక్షులు జిన్న రఘు, దుబాస్ రాములు, సాయిలు, సుధాకర్, రాజులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



సంగోజీపేట్‌లో మహసభలో ముదిరాజ్ సంఘ ప్రతినిధులు

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది

వర్ని, (రుద్రూర్), న్యూస్‌టుడే: ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని మండల అభివృద్ధి అధికారి వేణుగోపాల్ పేర్కొన్నారు. వర్ని మండల పరిషత్ కార్యాలయంలో తపస్ కాలమానిని శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. భావి భారత పౌరులను సమాజానికి అందించే అవకాశం ఉపాధ్యాయులకే ఉంటుందన్నారు. పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో తపస్ వరప్రసాద్, శంకర్, వేణుమాధవ్, హేమ, మహేందర్, రమేష్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నిఘంటువుల పంపిణీ

కోటగిరి, న్యూస్‌టుడే: కోటగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం నింఘంటువును అందజేశారు. మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన గొర్రెపాటి యోగానంద్ 128 మంది విద్యార్థులకు అందించారు. విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించాలన్న ఉద్దేశంతో పంపిణీ నచేశానన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రావు, విశ్రాంత ఉద్యోగి ప్రభాకర్ రావు, విద్యా కమిటీ ఛైర్మన్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నిఘంటువులను పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

వరుససాళ్ల సాగు పద్ధతితో రైతులకు మేలు

బాన్సువాడ పట్టణం, న్యూస్‌టుడే: వరుససాళ్లలో సాగు చేసే పద్ధతితో నాటు వేస్తే రైతులకు మేలు జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి నాగేంద్రయ్య పేర్కొన్నారు. శనివారం బాన్సువాడ మండలం జక్కల్‌దాని తండాలో వరుససాళ్ల పద్ధతిలో నాటు వేయడానికి ముందుకొచ్చిన రైతుకు ఆ విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పద్ధతిలో అధిక దిగుబడి రావడంతో పాటు చీడ పురుగులు రాకుండా ఉంటాయన్నారు. వరుసలో నారుమళ్లు ఉండటంతో ఎక్కువ రసాయనాలు వాడే అవసరం ఉండదన్నారు. ఖర్చు తగ్గడంతోపాటు దిగుబడి ఎక్కువ వస్తుందన్నారు. జిల్లాలో బాన్సువాడ, నస్రుల్లాబాద్, మాచారెడ్డి, బీర్కూరు మండలాల్లో ఈ పద్ధతిలో రైతులు ముందుకువస్తున్నారన్నారు. అనంతరం బోర్లం, దేశాయిపేట్ ఏఈవోలు రాజేష్, గోపాల్‌లు యంత్రంను పట్టుకొని పొలంను చనువు చేయగా బాన్సువాడ, కోనాపూర్ ఏఈవోలు రాణి, మీనాలు నారువేసి రైతులకు వరుససాళ్లలో సాగుచేయు పద్ధతిని రైతులకు చూయించారు. కార్యక్రమంలో జిల్లా అధికారితో పాటు బాన్సువాడ ఏడీఏ చంద్రశేఖర్, మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్‌రెడ్డి, మండల ఏఈవోలు రాజేష్, గోపాల్, రాణి, మీనా తదితరులున్నారు.



వరుససాళ్లలో సాగు చేసే పద్ధతిని వివరిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి నాగేంద్రయ్య

ఆరోగ్య లక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

బీర్కూర్, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలు పరుస్తున్న ఆరోగ్యలక్ష్మి పథకాన్ని గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని పీహెచ్‌సీ పర్యవేక్షకురాలు నీలవేణి అన్నారు. శనివారం బీర్కూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో గల అంగన్‌వాడీ కేంద్రంలో పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పథకాల ద్వారా ప్రతి రోజు గుడ్డు, పాలు సంపూర్ణ భోజనం అందజేయడం జరుగుతుందన్నారు. గర్భిణులు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించిన మహిళలకు కేసీఆర్ కిట్ ద్వారా రూ. 12 వేలు నగదు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ, ఆరోగ్యకార్యకర్తలు వనిత, రేఖ పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

జల్లాపల్లి(కోటగిరి), న్యూస్‌టుడే: కోటగిరి మండలం జల్లాపల్లి గ్రామంలో పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు ఎస్సై రాజ్ భరత్‌రెడ్డి తెలిపారు. వారి వద్ద నుంచి రూ. 4,080లను స్వాధీనం చేసుకున్నామన్నారు. పేకాట ఆడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

సిద్ధాపూర్, వర్ని, (రుద్రూర్), న్యూస్‌టుడే: మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని అర్ధాంతరంగా నిలిపివేశారని మండలంలోని సిద్ధాపూర్ రైతులు వాపోయారు. మొక్కజొన్న విక్రయించడానికి ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలో ఉన్న మొక్కజొన్నలకు గిట్టుబాటు ధర చెల్లించాలని కోరుతున్నారు.

విద్యుత్తు నియంత్రిక నూనె చోరీ

బాన్సువాడ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని బోర్లం పంచాయతీ పరిధిలోని జక్కల్‌దాని తండా శివారులో విద్యుత్తు నియంత్రిక నుంచి గుర్తు తెలియని వ్యక్తులు నూనె చోరీ చేశారు. దీంతో నియంత్రిక పనిచేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నియంత్రిక బాగు చేసి సమస్య పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.